శ్రీ కాంచీకామకోటి సర్వజ్ఞ పీఠ ఆస్థాన సిద్ధాన్తి వారి

శ్రీ శోభన సంవత్సర

గంటల పంచాంగము

2023 2024

శ్రీ కాంచీకామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠ ఆస్థాన సిద్ధాన్తి, "పంచాంగ గణితరత్నమ్"

"జ్యోతిషకేసరి" "జ్యోతిష చతురానన" "దైవజ్ఞ శిరోరత్న" "జ్యోతిషశాస్త్ర విద్వన్మణి" "సిద్ధాన్తశిరోమణి"

లక్కావఝ్ఝల విజయ సుబ్రహ్మణ్య సిద్ధాన్తి

గారిచే గుణింపబడినది

మోహన్ పబ్లికేషన్స్ రాజమహేంద్రవరం

మూల్యమ్ ₹ 99/-

INDIAN VEDIC ASTRONOMICAL RESEARCH CENTER (రి.)

భారతీయ వైదిక ఖగోళ పరిశోధన కేంద్రమ్

గణితశ్రమ నిరపేక్షం వియచ్చరాణాం స్ఫుటీకృతిర్యంత్రే
ఏభిర్గణికవరేణ్యైః ప్రదర్శ్యతే నిమిషతః స్పష్టమ్ ॥

గణిత శ్రమ లేకుండా సులభముగా గ్రహసాధన చేయుటకు ఖగోళ యంత్రములు ఉపయోగపడుతాయి, అట్టి ఖగోళ యంత్రములు ఖగోళ వేధశాలలు సుమారు 17వ శతాబ్ధం వరకూ భారతదేశములో వర్ధిల్లినవి, మంచిపోషణకూడా అప్పటి రాజులు చేసినారు, తరువాత అట్టి ఖగోళ విద్యకు సంబంధించిన అంశములు లుప్తమయ్యాయి, పోషణ లేక, పరాయి దేశస్థుల దాడుల వలన పూర్వంలో నిర్మించిన వేధశాలలు నాశనమయ్యాయి, ప్రస్తుతము వేధచేయుటకు వైదిక ఖగోళ వేధశాలలు ఒక్కటి కూడా భారతదేశములో లేవు.

భారతీయ వైదిక ఖగోళ పరిశోధన కేంద్రమ్ అను పేరిట భారతీయ మహర్షులు తెలిపిన అనేక ఖగోళ రహస్యములను ఖగోళ యంత్ర నిర్మాణ, యంత్రప్రయోగ విషయములను బోధించుటకు, ప్రయోగములు చేయుటకు, అద్భుతముగా అశీతిసంఖ్యాధికమైన (80 పైచిలుకు) ఖగోళ యంత్రములను నిర్మించి 8 సంవత్సరముల వైదిక ఖగోళ విద్యావిధానంలో 630 పాఠ్యాంశాలను, 162 ప్రత్యక్ష యంత్ర పరిశీలనా అంశాలను విద్యార్థులకు బోధించుటకు వేదపాఠశాల మరియూ ఖగోళపాఠశాలను, ఖగోళ పరిశోధనా యంత్రశాల (అబ్జర్వేటరీ) నిర్మించుటకు ప్రయత్నము చేయుచున్నాము. దీనికిగాను సుమారు **5 ఎకరముల స్థలము అవసరము**. కావున వదాన్యులైన దాతలు తగిన **ధనము రీత్యా, స్థలమురీత్యా, నిర్మాణరీత్యా** సహకారములను అందిచినయెడల భారతదేశములో లుప్తమైన వైదిక ఖగోళయంత్రములను, అద్భుతమైన ఖగోళ పరిశోధన కేంద్రమును నిర్మాణము చేసినవారము అవుతాము. భారతీయ ఖగోళ సంస్కృతికి కొన్నివేల సంవత్సరాలు జీవము పోసినవారము అవుతాము.

ఇతర వివరములకు సంప్రదించగలరు.

భారతీయ వైదిక ఖగోళ పరిశోధన కేంద్రమ్ అధ్యక్షులు.
లక్కావఝ్ఝల విజయ సుబ్రహ్మణ్య సిద్ధాన్తి. (కంచిపీఠ ఆస్థాన సిద్ధాన్తి)
సెల్. **99637 32303, 95500 17546.**
Google pay, Phone pay, Paytm no. - 9963732303

పంచాంగ గణిత విధానం - వివరణ

జ్యోతిశ్శాస్త్రాన్తర్గత గణన విషయే తిథ్యాదీనాం భూమధ్య దృక్సిద్ధం ।

ఉపరాగాదీనాం భూపృష్ఠ దృక్సిద్ధంచ గ్రాహ్యం ॥

140 సంవత్సరములకు పూర్వం శ్రీకాంచికామకోటి సర్వజ్ఞపీఠ పరాపర జగద్గురువులు శ్రీ సుదర్శన మహాదేవేన్ద్రసరస్వతీ మహాస్వామి వారు భారతదేశములోని పండితులందరినీ ఏకీకృతం చేసి నిర్ణయించిన విధంగా ఈ కంచికామకోటిసర్వజ్ఞపీఠ కాలనిర్ణయ పంచాంగమును ప్రత్యక్ష ప్రమాణమునకు సరిపోవు విధంగా దృశ్యగణనా అనుసారము (చైత్రపక్ష) విధానంలో గుణించడమైనది.

1. ఈ పంచాంగములోని తిథి నక్షత్ర యోగ కరణముల అంత్యసమయములు, వర్జ్య, అమృత కాలములు (IST) లో ఇవ్వబడినవి కనుక భారత దేశములో అన్ని ప్రాంతములకూ సరిపోవును.

లంకాపుర్యాస్తు ప్రాగ్దేశే యత్రాగర్తు వినాడికా ః । తద్భారతస్య కేంద్రస్య పంచాంగం రవి సమ్మతం ॥

2. దృక్సిద్ధ గ్రహగతితో ఉదయకాలమునకు నిత్య గ్రహచక్రములను ఇవ్వడం జరిగినది.
3. బింబమధ్య సూర్యోదయం, సూర్యాస్తమయం, అహస్సు, లగ్నాంతకాలములు, దుర్ముహూర్త, శ్రాద్ధతిథి వివరములు స్థానిక ప్రాంతముగా విజయవాడ ని తీసుకుని ఇవ్వడం జరిగినది. హైద్రాబాద్, తిరుపతి, కంచి, విజయనగరం, ఇత్యాది ముఖ్య ప్రాంతములకు దేశాంతర సంస్కార చక్రము ఇవ్వడం జరిగినది.
4. ఇందలి పర్వాదుల నిర్ణయములు శ్రీకాంచి కామకోటి సర్వజ్ఞపీఠ పండిత మహాసభలో నిర్ణయించిన విధంగా నిర్ణయసింధు, ధర్మసింధు, కాలమాధవీయాది స్మృతి గ్రంధముల ప్రమాణములను అనుసరించి జగద్గురువుల ఆమోదముచే నిర్ణయించడం జరిగినది.

తత్తత్కాలేషు తత్తత్కాల దృక్సిద్ధయే బీజం ప్రాసార్య । తదేవ వ్యాసాదిభి రష్టాథభిః లోకే విస్తారితమ్ అతోష్టాథ సిద్ధాన్తా ఇతి లోకే ప్రసిద్ధిః భచక్ర నాభి దృక్సిద్ధే కుర్యాత్ శ్రాద్ధ వ్రతాదికం భచక్ర నాభి దృశ్యస్య కర్మాంగత్వే చ హేతవః ॥ (వాసిష్ఠ వాక్యం). (సౌర భాష్యం).

దృక్తుల్యతాంతు యాతాః కథమిహ ఖచరా భవంతి సంస్పృష్టాః ॥(వృద్ధ వసిష్ఠ సిద్ధాంతం,)

తస్మాత్ దృక్తుల్యకరం వక్ష్యే మధ్య స్ఫుటీకరణం ॥ (బ్రహ్మ సిద్ధాంతం,)

స్వస్థానే దృక్తుల్యా అనేన ఖేటాః స్ఫుటాః కార్యాః ॥ (మహా సిద్ధాంతం,)

మధ్యస్య దృక్తుల్యకరం స్ఫుటత్వం ॥ (సిద్ధాంత శేఖరం)

॥ దృక్తుల్యతాం సిద్ధే స్తైరిహ పర్వ ధర్మ నయ సత్కార్యాదికం త్వాదిశేత్ ॥

దృక్సిద్ధమ్మైన తిథులద్వారానే పర్వాదులను, ధర్మకార్యములను,
సమస్తమ్మైన కర్మలను ఆచరించవలయును.

॥ కాలాధీనం జగత్సర్వమ్ ॥

విద్వత్కృపాభిలాషి యల్. విజయ సుబ్రహ్మణ్య సిద్ధాన్తి.

అఖిల భారతవర్షోపయోగి సూక్ష్మ దృశ్య గణితయుతమ్ విజయసుబ్రహ్మణ్య సిద్ధాన్తి విరచితమ్ శ్రీ కాంచీకామకోటి సర్వజ్ఞ పీఠ తెలుగు పంచాంగమ్

శ్రీరస్తు   శుభమస్తు   అవిఘ్నమస్తు

జయ జయ శంకర హర హర శంకర కాంచీ శంకర కామకోటి శంకర

శ్రీ కాంచికామకోటి సర్వజ్ఞపీఠ ఆస్థాన సిద్ధాన్తి వారి

శ్రీ శోభన నామ సంవత్సర
గంటల పంచాంగం

2023-2024

పంచాంగకర్త

బ్రహ్మశ్రీ లక్కావఝ్ఝుల పాండురంగ శాస్త్రి గారి పుత్రుడు, శ్రీనివాస సిద్ధాంతి గారి ప్రియ శిష్యుడు, భారతీయ వైదిక ఖగోళ పరిశోధన కేంద్రమ్ వ్యవస్థాపకులు, శ్రీకాంచికామకోటి సర్వజ్ఞపీఠ ఆస్థాన సిద్ధాన్తి, "జ్యోతిష కేసరి" "యువరత్న" "సిద్ధాన్త శిరోమణి" "జ్యోతిష చతురానన" "దైవజ్ఞశిరోరత్న" "జ్యోతిషశాస్త్రవిద్వన్మణి" "పంచాంగ గణితరత్నమ్"

లక్కావఝ్ఝుల విజయ సుబ్రహ్మణ్య సిద్ధాన్తి

Address - I Plot No.103, B block, S.L.V. ANJANI HEIGHTS
Gannavaram, Vijayawada, A.P.

Address - II H.no. 1-251, Aleru, Yadadri dist, Telangana. (T.S.)

E-mail: lssiddhanthy@gmail.com, lssiddhanthy.blogspot.com

9963732303, 9550017546, 9866839560.

© All Copyrights to L.S.SIDDHANTHY

ప్రకాశకులు

మోహన్ పబ్లికేషన్స్

MOHAN PUBLICATIONS

అజంతా హోటల్ ఎదురుగా,
కోటగుమ్మం, రాజమహేంద్రవరము - 533101
భక్తి, జ్యోతిష, వాస్తు, వైదిక, స్మార్త, మంత్ర, తంత్ర, యంత్ర,
ఆయుర్వేద, ధర్మశాస్త్రాది గ్రంథములకు...

Online Printbook Stores **DEVULLU.COM**

Website : www.kamakoti.org.
email : kanchimutt@gmail.com

☎ : 044-27222115
Acts : 044-27224236
Fax : 044-27224305

ఉ

II Sri Chandramouleeswaraya Nama: ||
Sri Sankara Bhaghavadpadacharya Paramparagatha Moolamnaya Sarvajnapeeta

His Holiness Sri Kanchi Kamakoti Peetadhipathi

JAGADGURU SRI SANKARACHARYA SWAMIGAL

Srimatam Samsthanam

No. 1, Salai Street, KANCHEEPURAM - 631 502.

తిథి – శుభకృత్ ఆషాఢ కృష్ణ చతుర్దశీ

శ్రీముఖమ్

వేదమున విధించబడిన నిత్యశ్రౌతస్మార్తాది సకల సత్కర్మానుష్ఠానమునకు తగిన కాలము నిర్ణయించుట వేదాఙ్గమైన జ్యోతిశ్శాస్త్రపు ముఖ్యప్రయోజనము. జటిల గణిత సాధ్యమైన తిథివార నక్షత్ర యోగకరణాదుల నిర్ణయము బహుప్రాచీన కాలము నుండి అట్టి గణనమునందు నిష్ణాతులైన మనపంచాంగకర్తలు చేయుచూ వచ్చుచున్నారు. కాగా కొన్ని పంచాంగములందు గ్రహణాది ప్రత్యక్ష గోచరములు కూడా తప్పిపోయెడి పొరపాట్లు దొర్లుచున్నవి. ఇట్టి ప్రమాదములను పరిహరించుటకు, తగునిర్ణయములు తీసుకొనుటకు దోహదముగా శ్రీమఠం పరాపర గురువుల కాలము నుండి పంచాంగ పండిత సదస్సులు నిర్వహించుచున్నది. 2022 జులై 25 వ తారీఖు నుండి మూడుదినములు కాకినాడ లో శ్రీచరణుల చాతుర్మాస్యములో ఈ సదస్సు జరిగినది.

పఞ్చాఙ్గకర్త అయిన శ్రీ విజయ సుబ్రహ్మణ్యసిద్ధాన్తిగారు మాపూర్వాచార్యులైన శ్రీసుదర్శన మహాదేవేన్ద్రసరస్వతీ మహాస్వామి వారికాలములో శ్రీమఠ ఆస్థాన విద్వాంసులుగా ఉన్న శ్రీవేఙ్కటేశ్వరదీక్షితులు గారి శిష్యపరంపరలో నాల్గవ తరమువారని తెలుసుకుని ఎంతయో సంతసించినాము.

గత పది సంవత్సరములుగా ఈసదస్సులో ప్రధాన భూమికను నిర్వహిస్తున్న శ్రీ లక్కావఝ్ఝుల విజయ సుబ్రహ్మణ్య సిద్ధాన్తి గారు 2008 నుండి శ్రీకంచికామకోటి మూలామ్నాయ సర్వజ్ఞపీఠ ఆస్థాన తెలుగు పంచాంగమును వెలువరించుచున్నారు.

ఇందలి నిర్ణయములన్నియూ శ్రీమఠ పంచాంగ పండిత సదస్సు నందు ఆమోదింపబడినవిగా ఉండును. **శ్రీ శోభన నామ సంవత్సరమునకు కూడా ఇదేవిధముగా పంచాంగము వెలువరించబోవుచున్నారని తెలుసుకొని ఎంతయో సంతసించినాము.**

ఆస్తికులందరూ ఈ పంచాంగమును తమ అనుష్ఠానములలో ఉపయోగించుకుని ఫలితములను పరిపూర్ణముగా పొందగలరుగాక యనియు, పంచాంగకర్తకు మరియూ పంచాంగముద్రాపకులుగు **మోహన్‌పబ్లికేషన్స్** వారికీ సకలశ్రేయోభివృద్ధి కలుగగలదనియు నారాయణస్మృతి పూర్వకముగా ఆశీర్వదించుచున్నాము.

నారాయణస్మృతిః

శ్రీరస్తు ㅤㅤㅤ శుభమస్తు ㅤㅤㅤ అవిఘ్నమస్తు

జయ జయ శంకర హర హర శంకర కాంచీ శంకర కామకోటి శంకర

శ్రీ మహాత్రిపురసుందరీ సమేత చంద్రమౌళీశ్వరాయ నమః

श्रीमद्-आद्यशङ्करभगवत्पाद-परम्परागत-मूलाम्नाय-सर्वज्ञ-पीठम्

श्री-काञ्ची-कामकोटि-पीठम्

जगद्गुरु-शङ्कराचार्य-श्रीमठ-संस्थानम्

వార్షిక పంచాంగ సదస్సు

वेदा हि यज्ञार्थमभिप्रवृत्ताः कालानुपूर्वा विहिताश्च यज्ञाः

तस्मादिदं कालविधानशास्त्रं यो ज्येतिषं वेद स वेद वेदम्

వేదమున విధించబడిన నిత్యశ్రౌతస్మార్తాది సకల సత్కర్మానుష్ఠానమునకు తగిన కాలము నిర్ణయించుట వేదాఙ్గమైన జ్యోతిశ్శాస్త్రపు ముఖ్యప్రయోజనము. జటిల గణిత సాధ్యమైన తిథివార నక్షత్ర యోగకరణాదుల నిర్ణయము బహుప్రాచీన కాలము నుండి అట్టి గణనమునందు నిష్ణాతులైన మనపంచాంగకర్తలు చేయుచూ వచ్చుచున్నారు. కాగా కొన్ని పంచాంగములందు గ్రహణాది ప్రత్యక్ష గోచరములు కూడా తప్పిపోయెడి పొరపాట్లు దొర్లుచున్నవి. ఇట్టి ప్రమాదములను పరిహరించుటకు, తగునిర్ణయములు తీసుకొనుటకు దోహదముగా శ్రీకాంచీకామకోటి మూలామ్నాయ సర్వజ్ఞపీఠం పరాపర గురువులు శ్రీ సుదర్శన మహాదేవేంద్రసరస్వతీ మహాస్వామివారి కాలము నుండి సుమారు 160 సంవత్సరములనుండీ అవిచ్ఛిన్నముగా పంచాంగ పండిత సదస్సులు నిర్వహించుచున్నది.

అదేవిధముగా ఈ సంవత్సరము కూడా శ్రీచరణులు శ్రీశ్రీశ్రీకాంచికామకోటి మూలామ్నాయ సర్వజ్ఞపీఠ 70 వ జగద్గురువులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామివారు చాతుర్మాస్య దీక్ష చేయుచున్న చాగంటివారి లక్ష్మీ గోశాల కాకినాడలో శ్రీచరణుల సమక్షంలో 2022 జులై 25,26,27, మూడురోజులపాటు భారతదేశములో అనేక ప్రాంతములలోని పంచాంగకర్తలు, అలాగే శ్రీలంక, మలేశియా ఇతరదేశాలకు పంచాంగం చేయు పంచాంగకర్తలు, ప్రముఖ తర్క, మీమాంస, వ్యాకరణ,న్యాయ, ధర్మశాస్త్రపండితులందరూ కలిసి సునిశితమైన చర్చలు జరిపి రాబోయే **శ్రీ శోభన సంవత్సరము లోని వ్రతోపవాసములు, పండుగలను శాస్త్రసమ్మతముగా నిర్ణయించినారు.**

ఆస్తికులందరూ ఈ నిర్ణయించిన వ్రతోపవాస పండుగలను తమ నిత్య అనుష్ఠానములలో ఉపయోగించుకుని ఫలితములను పరిపూర్ణముగా పొందగలరు.

సదస్సు నిర్వహణ కమిటీ

శ్రీ శుభకృత్ ఆషాఢ కృష్ణ చతుర్దశీ

Website : www.kamakoti.org.
email : kanchimutt@gmail.com

☎ : 044-27222115
Acts : 044-27224236
Fax : 044-27224305

ఉ

II Sri Chandramouleeswaraya Nama: ||
Sri Sankara Bhaghavadpadacharya Paramparagatha Moolamnaya Sarvajnapeeta

His Holiness Sri Kanchi Kamakoti Peetadhipathi

JAGADGURU SRI SANKARACHARYA SWAMIGAL

Srimatam Samsthanam

No. 1, Salai Street, KANCHEEPURAM - 631 502.

యాత్రాస్థానం – కాఞ్చీపురమ్
తిథి – ప్లవ ఆశ్వయుజ కృష్ణ పంచమీ

వైదిక కర్మాచరణమునకు నిర్దిష్టములైన నియమములు, సరి అయిన సమయము అత్యన్త ఆవశ్యకము, సరి అయిన కాలము అనునది సూర్యచంద్రుల మరియూ గ్రహముల స్థితినిబట్టి నిర్ణయించబడుచున్నది. మనకన్ను వస్తువులను గుర్తించునట్లు జ్యోతిశ్శాస్త్రము గ్రహముల స్థితిగతులను నిర్ణయించుటకు ఉపయోగపడును, అందువలననే జ్యోతిశ్శాస్త్రము వేదపురుషుని నేత్రస్థానముగా కొనియాడబడినది. ఇది వేదాంగములలో ఒకటి, సూర్యభగవానుడు ఈ శాస్త్రమును మొదట మయునకు బోధించినారు, వారి బోధనకు సూర్యసిద్ధాన్తమని పేరు, అనేకమంది ఋషులు, దేవతలతోపాటు వరాహమిహిరులు, ఆర్యభటుడు, భాస్కరాచార్యులు, గణేషదైవజ్ఞులు, సమీపకాలమున చంద్రశేఖర, వేంకటేశ్వర, సున్దరేశ్వరశ్రౌతి ఈ శాస్త్రముపై అనేక సిద్ధాన్తములు చేసిరి.

జ్యోతిశ్శాస్త్రానుసారము గ్రహగతులు గణించుటకు, ప్రత్యక్షతకై దృక్తుల్యతను సాధించుటకు ఉపయుక్తముగా వేధయన్త్రములు చెప్పబడినవి, సూర్యసిద్ధాన్తాదిగా కల గ్రంథములు ఇట్టి అనేక యంత్రములను సూచించినవి, ఆవిధముగా ఋషితుల్యమైన మహాత్ములు ఆయాకాలములలో ఆయా యంత్రములను నిర్మించి వేధచేసి గ్రహముల స్థితులను దృక్తులతతో సాధించి సిద్ధాన్తీకరించినారు, తరువాతి కాలములో జయసింహుని వంటి మహారాజులు ఇట్టి వేధయంత్రములను అనేక పట్టణములలో అందరికీ ఉపయుక్తము అగునట్లు ఏర్పరిచినారు.

కాలక్రమములో ఇట్టి యంత్రములు లుప్తమగు తరుణములో మా 65 వ ఆచార్యులైన శ్రీసుదర్శనమహాదేవేంద్ర సరస్వతీ మహాస్వామివారు భారతదేశమున దిగ్దంతులైన జ్యోతిశ్శాస్త్ర పండితులను పిలిపించి దృక్తుల్య సాధనవిషయమై సభను జరిపించినారు, అప్పటి జ్యోతిశ్శాస్త్ర మహాపండితులు శ్రీవేంకటేశ్వర దీక్షితుల ద్వారా నళికాబన్ధాది అనేక యంత్రములను నిర్మాణము మరియూ యంత్రవేధ చేయించి దృక్సిద్ధ అయనాంశను నిర్ధారింపచేసినారు. అటులనే జ్యోతిశ్శాస్త్రాన్తర్గత గణన విషయంలో భూమధ్య దృక్సిద్ధమును, గ్రహణాది విషయములలో భూపృష్ఠ దృక్సిద్ధమును గ్రహించవలెనని సభలో యంత్ర సహాయములతో నిర్ణయమైనందువలన స్వామివారు శ్రీముఖమును అనుగ్రహించినారు.

ప్రకృతమున అట్టి యంత్రములు, వాటి నిర్మాణములు, తద్వారా వేధచేసి ఫలితములు సాధించు రహస్యములు, గ్రంథములు అలభ్యమగుచున్నవి.

ఇట్టితరుణములో విజయవాడ వాస్తవ్యులైన **శ్రీ లక్కావఝ్ఝల సుబ్రహ్మణ్య సిద్ధాన్తిగారు "గ్రహవేధపరిశీలనా వివరణమ్"** అను పేరిట వివిధ వేధశాలలో ఉన్న యంత్రముల విషయములు, యంత్రనిర్మాణ ప్రమాణవచనములు, వేధద్వారా దృక్సిద్ధిసాధించు విధానము సులభముగా అర్ధమగునట్లు క్రోడీకరించి వ్రాసినారు గ్రంథమును వ్రాసినారు,

పై గ్రంథమునకు అనుబంధ భాగములుగా **"గ్రహగణిత ప్రకరణమ్", "గ్రహగతి ప్రకరణమ్", "పంచాంగగణితవివరణమ్", "జ్యోతిష శిరోమణి"** అను మరో నాలుగు గ్రంథరాజముల ద్వారా సుమారు 80 పైగా గ్రహవేధయంత్ర నిర్మాణ ప్రయోగ వివరణలు, పంచాంగణితములో అనాదికాలముగా కల అనేక సిద్ధాన్తముల రీత్యా గణితముల వాటి మధ్య వ్యత్యాసములు ఎక్కడ సవరణ చేయవలయును అను అంశములు, సచిత్ర రూపకముగా గ్రహణ గణిత వివరణములు, మౌఢ్య విషయములో సిద్ధాన్త గ్రంథములలో వ్యత్యాస విమర్శ చక్కగా వ్రాసినారు.

ఇట్టి ఐదు మహత్తరమైన గ్రహవేధ యంత్ర సంబధమైన గ్రంథములు వ్రాసిన **శ్రీ సుబ్రహ్మణ్య సిద్ధాన్తిగారు మాపూర్వాచార్యులైన శ్రీసుదర్శన మహాదేవేన్ద్రసరస్వతీస్వామి వారి కాలములో శ్రీమఠ ఆస్థాన విద్వాంసులుగా ఉన్న శ్రీవేఙ్కటేశ్వరదీక్షితులు గారి శిష్యపరంపరలో నాల్గవ తరము వారని తెలుసుకుని ఎంతయో సంతసించినాము.**

వీరు భారతీయ వైదిక ఖగోళ విద్యను 800 పాఠ్యాంశాలతో వైదిక ఖగోళ పాఠశాల ప్రారంభము చేయుటకు కృషిచేస్తున్నారని తెలిసుకుని సంతోషించినాము.

పంచాంగ గణిత, ఖగోళ విషయాదులలో సద్విమర్శతో వీరు చేయుచున్న పరిశ్రమకు, సంతసించి వీరిని పంచాంగ గణిత రత్నమ్ అను బిరుదుతో అనుగ్రహిస్తున్నాము.

ప్రకృతమున వీరు వ్రాసిన ఐదు గ్రంథములు జ్యోతిశ్శాస్త్రవేత్తలకు, వైదిక ఖగోళ పరిశీలకులకు అత్యన్త ఉపయుక్తము కాగలవు.

అస్మదారాధ్యదైవతములైన శ్రీమహాత్రిపురసున్దరీ చన్ద్రమౌళీశ్వరుల అనుకంపా విశేషమున ఈ గ్రంథకర్త మరిన్ని ప్రామాణిక గ్రంథములు వెలువరించుట ద్వారా, మరింతగా వైదిక ఖగోళ పరిశీలనలు చేయుట ద్వారా జ్యోతిశ్శాస్త్రాభివృద్ధికై కృషి సలుపుదురుగాకయని నారయణస్మృతి పూర్వకముగా ఆశీర్వదించుచున్నాము.

నారాయణస్మృతిః

కాంచీపురమ్

ప్లవ సం. తులాశ్వయుజకృష్ణపంచమీ, ఇందువాసరః

స్వస్తివాచనం - గురువందనం

శ్రీ గురుభ్యో నమః..

శ్రీ మహాత్రిపురసుందరీ సమేత శ్రీ చంద్రమౌళీశ్వరాయ నమః .

శ్రీకాంచీకామకోటిపీఠాధిపతిజగద్గురు శ్రీశంకరాచార్య శ్రీచరణయోః ప్రణామాః.

స్వస్తి శ్రీమదఖిల భూమండలాలంకార త్రయస్త్రింశత్కోటి దేవతా సేవిత.. శ్రీ కామాక్షీదేవీసనాథ-శ్రీమదేకామ్రనాథ-శ్రీ మహాదేవీసనాథ-శ్రీహస్తిగిరినాథ సాక్షాత్కార పరమాధిష్ఠాన సత్యవ్రత నామాంకిత కాంచీ దివ్యక్షేత్రే... శారదామఠసుస్థితానామ్... అతులిత సుధారస మాధుర్య కమలాసన కామినీ ధమ్మిల్ల సంఫుల్ల మల్లికా మాలికా-నిష్యందమకరందఝురీ... సౌవస్తిక వాగ్నిగుంభ విజృంభణానంద తుందిలిత మనీషిమండలానామ్..... అనవరత అద్వైత విద్యావినోదరసికానాం..... నిరంతరాలంకృతీకృత శాంతి దాంతిభూమ్నామ్.... సకల భువనచక్రప్రతిష్ఠాపక-శ్రీచక్రప్రతిష్ఠా విఖ్యాత యశోలంకృతానాం... నిఖిల పాషండ షండ కంటకోద్ఘాటనేన- విశదీకృత వేదవేదాంతమార్గ- షణ్మతప్రతిష్ఠాపకాచార్యాణాం శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యవర్య శ్రీజగద్గురు శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్యాణాం అధిష్ఠానే సింహాసనాభిషిక్త శ్రీమత్ చంద్రశేఖరేంద్రసరస్వతీ సంయమీంద్రాణాం అంతేవాసివర్య శ్రీమత్ జయేంద్ర సరస్వతీ శ్రీపాదానాం తదంతేవాసివర్య శ్రీమత్ శంకరవిజయేంద్ర సరస్వతీ శ్రీ పాదానాం చ చరణనలినయోః సప్రశ్రయం సాంజలిబంధం చ నమస్కుర్మః ..

గురుపరంపర

బ్రహ్మశ్రీ॥ వే॥ వెఙ్కటేశ్వర దీక్షితులు గారు

(మా పరాత్పర గురువులు శ్రీ కాంచికామకోటి సర్వజ్ఞపీఠ జగద్గురువులు శ్రీశ్రీశ్రీ సుదర్శనమహాదేవేన్ద్ర సరస్వతీ మహాస్వామివారి కాలములో శ్రీమఠ ఆస్థాన విద్వాంసులు, కౌతుక చిన్తామణికి, ప్రతోదయన్త్ర కు వ్యాఖ్యానము వ్రాసినారు)

బ్రహ్మశ్రీ॥ వే॥ సుబ్బన్న దీక్షితులు గారు

(మా పరమేష్టి గురువులు బెంగుళూరు సిద్ధాన్తిగా ప్రసిద్ధులు, దృగ్గణిత తంత్ర, వర్షఫలవివరణ, అర్ఘమయూఖమను గ్రంథములు వ్రాసినవారు, కాలమాధవీయం, శ్రీసూక్తభాష్యం, సూర్యసిద్ధాన్త, ఆర్యభటీయమ్, నళికాబన్ధ గ్రంథములు తెలుగులో వ్రాసినారు)

(మా పరమ గురువులు)**బ్రహ్మశ్రీ॥ వే॥ సున్దరేశ్వర సిద్ధాన్తి గారు**

(మా గురువరేణ్యులు)**బ్రహ్మశ్రీ॥ వే॥ శ్రీనివాస సిద్ధాన్తి గారు**

విద్వత్కృపాభిలాషి - లక్కావఝ్ఝుల. విజయ సుబ్రహ్మణ్య సిద్ధాన్తి.

పంచాంగకర్త (లక్కావఝ్ఝుల వారి) వంశావళి

నమో బ్రహ్మాదిభ్యో బ్రహ్మవిద్యా సంప్రదాయ కర్తృభ్యో వంశ ఋషిభ్యో నమో గురుభ్యః

బ్రహ్మశ్రీ రాజేశ్వర శాస్త్రి గారు

- దేవయ్య గారు.
- వెంకయ్య గారు.
- **అచ్చమ్మ-సీతారామశాస్త్రి గారు.**
    - **శేషమ్మ-గురవయ్య శాస్త్రి గారు.**
        - మంగమ్మ, నాగేశ్వరశాస్త్రి గారు.
        - సుబ్బమ్మ, పాపయ్యశాస్త్రిగారు.
        - **వెంకమ్మ సూర్యనారాయణ శాస్త్రి గారు.**
            - సూరమ్మ, పాపయ్యశాస్త్రి గారు.
            - సత్తెమ్మ, సూర్యనారాయణ శాస్త్రిగారు.
            - **నాగమ్మ, మల్లయ్యశాస్త్రి గారు**
                - **సీతామహాలక్ష్మి, కృష్ణమూర్తి శాస్త్రి గారు**
                    - నాగపద్మావతి సుబ్రహ్మణ్యవెంకటేశ్వరశాస్త్రిగారు.
                    - **రమాదేవి పాండురంగ శాస్త్రి గారు**
                        - **దేవీ విజయ - సుబ్రహ్మణ్య సిద్ధాన్తి (పంచాంగకర్త)**
                            - శ్రీవేఙ్కట నృశింహరామ అనన్త శివదత్త శర్మ
                            - శ్రీ యజ్ఞదత్త సున్దర శ్యామ శర్మ
                    - రమణశ్రీ ఆంజనేయశాస్త్రి గారు.
                - మహాలక్ష్మి పాపయ్యశాస్త్రి గారు.
                - వెంకట అలివేలు మంగతాయారు వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి గారు.
            - సీతామహాలక్ష్మి, గురవయ్యశాస్త్రిగారు.
    - వీరమ్మ,రాజేశ్వరశాస్త్రి గారు.

మాతాపితృసమం దైవం నదైవం భువనత్రయే । సర్వతీర్థ ఫలం జ్ఞేయం మాతృవందనతాం సదా ॥
కృష్ణాజిన ధరందేవం సదండ పరిధానకమ్ । దర్భపాణిం జటాజూటం విశ్వామిత్రం సనాతనమ్ ॥

అఖిల భారతవర్షేస్వయోగి సూక్ష్మ దృక్తుల్య గణితయుతము విజయసుబ్రహ్మణ్య సిద్ధాంతి రచితము శ్రీ కాంచీకామకోటి సర్వజ్ఞ పీఠ తెలుగు పంచాంగము

పంచాంగ శ్రవణ ఫలమ్

వేదాంగం అగ్ర్యం అఖిలం జ్యోతిషాం గతికారణం। ఆరాధయన్నివస్వంతం తపస్తేపే సుదుశ్చరం ॥
వికలానాం కలా షష్ట్యా తత్ షష్ట్యా భాగ ఉచ్యతే। తత్త్రింశతా భవేద్రాశిర్భగణో ద్వాదశైవ తే ॥

తిథివారకరణయోగనక్షత్రాణి పంచాంగాని భవంతి । అస్మిన్ భారతదేశే హైందవాః వేశేషతయా శుభాశుభకార్యేషు పంచాంగానాం ఉపయోగం కుర్వంతి ।
తిథేశ్చ శ్రియమాప్నోతి వారాదాయుష్యవర్ధనం। నక్షత్రాత్ హరతే పాపం యోగాత్ రోగనివారణం ॥
కరణాత్ కార్యసిద్ధిః స్యాత్ పంచాంగఫలముత్తమం। ఏతేషాం శ్రవణాన్నిత్యం గంగాస్నానఫలం భవేత్ ॥

ప్రతినిత్యం ఏతేషాం శ్రవణేన గంగాస్నానఫలం లభ్యతే ఇతి పూర్వికాణాం విద్వత్తల్లజానాం ఆశయః । ప్రత్యేకస్య అంగస్య శ్రవణేన కాని కాని ఫలాని లభ్యంతే ఇత్యపి అస్మిన్ శ్లోకే వర్ణితం దృశ్యతే । **తిథేః** శ్రవణేన శ్రియమాప్నోతి । **వారాత్** ఆయుష్యవర్ధనం భవతి । **నక్షత్రాత్** పాపం హరతి । **యోగాత్** రోగనివారణం భవతి । **కరణాత్** కార్యసిద్ధిః భవతి। ఏవం పంచాంగానాం శ్రవణేన ఉత్తమోత్తమఫలాని లభ్యంతే

1.ప్రతిపత్ 2. ద్వితీయా,3. తృతీయా, 4. చతుర్థీ, 5.పంచమీ, 6.షష్ఠీ, 7.సప్తమీ, 8.అష్టమీ, 9.నవమీ, 10.దశమీ, 11.ఏకాదశీ, 12.ద్వాదశీ, 13.త్రయోదశీ, 14.చతుర్దశీ, 15.పూర్ణిమా, 16.అమావాస్యా ఇతి షోడశస్మృతాః తిథయః ॥ 30 తిథయః ఇత్యపి కథయంతి ఊః శుక్లపక్షస్య (15) పంచదశ తిథయః. కృష్ణపక్షస్య (15) పంచదశ తిథయః
భానుశ్చ సోమవారశ్చ మంగళో బుధసంజ్ఞకః। బృహస్పతిశ్శుక్రశనీ సప్తవారాః ప్రకీర్తితాః

1.భానువాసరః, 2.సోమవాసరః, 3.మంగళవాసరః, 4.బుధవాసరః, 5.గురువాసరః, 6.శుక్రవాసరః, 7.శనివాసరః ఇతి సప్తవాసరాః సంతి ॥

1.అశ్వినీ, 2.అపభరణీ, 3.కృత్తికా, 4.రోహిణీ 5.మృగశీర్షా, 6.ఆర్ద్రా, 7.పునర్వసూ, 8. పుష్యః, 9.ఆశ్రేషా, 10. మఘా, 11.పూర్వఫల్గునీ, 12.ఉత్తరఫల్గునీ, 13.హస్తా, 14.చిత్రా, 15.స్వాతీ, 16.విశాఖా, 17.అనురాధా, 18.జ్యేష్ఠా 19.మూలా, 20.పూర్వాషాఢా, 21.ఉత్తరాషాఢా, 22.శ్రవణా, 23.శ్రవిష్ఠా, 24.శతతారా, 25.పూర్వప్రోష్ఠపదా, 26.ఉత్తరప్రోష్ఠపదా, 27.రేవతీ ఇతి 27 నక్షత్రాణి భవంతి ॥

1.విష్కంభః, 2.ప్రీతిః, 3.ఆయుష్మాన్, 4.సౌభాగ్యః, 5.శోభనః, 6.అతిగండః, 7.సుకర్మా, 8.ధృతిః, 9.శూలః, 10.గండః, 11.వృద్ధిః, 12.ధృవః, 13.వ్యాఘాతః, 14.హర్షణః, 15.వజ్రః, 16.సిద్ధిః, 17.వ్యతీపాతః, 18.వరీయాన్, 19.పరిఘః, 20.శివః, 21.సిద్ధః 22.సాధ్యః 23.శుభః, 24.శుక్లః, 25.బ్రహ్మా, 26.ఐంద్రః, 27.వైధృతిః ఇత్యేతే సప్తవింశతియోగాః విజ్ఞేయాః భవంతి ॥

బవశ్చ బాలవశ్చైవ కౌలవస్తైతిలస్తథా। గరశ్చ వణిజశ్చాపి విష్టిశ్చ శకునిస్తథా। చతుష్పాచ్చాపి నాగశ్చ కింస్తుఘ్న ఇతి కీర్తితం ॥ 1.బవః, 2.బాలవః, 3.కౌలవః, 4.తైతిలః, 5.గరజః, 6.వణిక్, 7.భద్రః, 8.శకునిః 9.చతుష్పాత్, 10.నాగవాన్, 11.కింస్తుఘ్నం ఇతి ఏకాదశ కరణాః సంతి ॥

INDIAN VEDIC ASTRONOMICAL RESEARCH CENTER

భారతీయ వైదిక ఖగోళ పరిశోధనా కేంద్రమ్

శ్రీ లలితాంబికా జ్యోతిషామృత నిలయమ్ వారి ఉగాది శుభాభినందనములతో...

శ్రీ శోభన సంవత్సర

శ్రీకాంచి కామకోటి సర్వజ్ఞపీఠ ఆస్థాన తెలుగు పంచాంగమ్ - ౧౬



లక్కావఝ్ఝల పాండురంగ శాస్త్రి గారి పుత్రుడు, శ్రీనివాస సిద్ధాంతి గారి ప్రియ శిష్యుడు
శ్రీకాంచికామకోటి మూలామ్నాయ సర్వజ్ఞపీఠ ఆస్థాన సిద్ధాన్తి, ఖగోళ పరిశీలకులు,
భారతీయ వైదిక ఖగోళ పరిశోధన కేంద్రమ్ వ్యవస్థాపకులు, "జ్యోతిష కేసరి" "యువరత్న" "జ్యోతిష చతురానన" "దైవజ్ఞశిరోరత్న" "జ్యోతిషశాస్త్రవిద్వన్మణి" "సిద్ధాన్త శిరోమణి" "పంచాంగ గణితరత్నమ్"

లక్కావఝ్ఝల విజయ సుబ్రహ్మణ్య సిద్ధాన్తి

గారిచే గుణింపబడినది.

జాతక, వాస్తు, ముహూర్త, ప్రశ్న, వివాహ, దేవాలయ వాస్తు, దేవాలయ ప్రతిష్ఠాది వైదిక కార్యక్రమాదుల నిర్వాహణ.

చిరునామా 1. **ఫ్లాట్ నెం.103, B block, S.L.V. ANJANI HEIGHTS, Gannavaram, Vijayawada, A.P.**

చిరునామా 2. **H.no. 1-251, Aleru, Yadadri dist, Telangana. (T.S.)**

సెల్ నెం : **9963732303, 9550017546, 9866839560.**

e-mail : lssiddhanthy@gmail.com www.lssiddhanthy.blogspot.com

పంచాంగకర్త పరిచయం

పేరు : **లక్కావఝ్ఝుల విజయ సుబ్రహ్మణ్య సిద్ధాన్తి** (యల్.యస్.సిద్ధాన్తి)

జననం : **01-01-1988**. (ప్రభవ పౌష్య శు॥౧౩, రోహిణి ౪).

తల్లిదండ్రులు : **యల్. పాండురంగశాస్త్రి, రమాదేవి గార్లు**

సెల్ నెం. : **9963732303, 9550017546.**

విద్యార్హత, గురువులు : **మార్తి వెఙ్కట్రామ శర్మ** గారి వద్ద వైదిక స్మార్తం,
శ్రీనివాస సిద్ధాన్తి గారి వద్ద స్కందత్రయం (సిద్ధాన్తం, జ్యోతిషం, సంహిత) పూర్వసిద్ధాన్తం, వాక్యగణితం, కేత్కరీయ జ్యోతిర్గణిత దృక్ సిద్ధాన్తం, దేవాలయ వాస్తు, ఖగోళగణితం,
మణికంఠన్ గారి వద్ద కేరలీయ ప్రశ్నా శాస్త్రం, ధర్మశాస్త్రం.

వృత్తి : 2008 వ సం॥ నుండి సశాస్త్రీయమైన దృగ్గణిత రీత్యా **శ్రీకంచిపీఠ ఆస్థాన తెలుగు పంచాంగమును గణించుట**, పంచదశకర్మలు, దేవాలయ ప్రతిష్ఠాదులు, ఉగ్రరథ, భీమరథ, రుద్ర, సుదర్శన, చండీయాగాదులు చేయించుట, భారతీయ వైదిక ఖగోళ పరిశోధన కేంద్రము ద్వారా ఖగోళ యంత్రవేధశాల నిర్మాణమునకై కృషిచేయుట.

ప్రవృత్తి : దృగ్గణిత వ్యాప్తికై కృషిచేయుట, యంత్రవేధలు చేసి ఫలితములను ప్రత్యక్షతకు సరిచూపుట, విదేశములకు తిథి నక్షత్ర వర్జ్యాది గ్రహణ వివరములను అందించుట, పురాతన గ్రంధములను, తాళపత్రాలను పరిశోధన చేయుట, జ్యోతిష విద్యాబోధన చేయుట, మాసపత్రికలకు వ్యాసములు అందించుట.

సన్మానములు : మాజీ సిక్కిం గవర్నర్ వి.రామారావు గారితో **"జ్యోతిషకేసరి"**
తేజ ఆర్ట్స్ వారి తరుపున సి.నా.రే. గారితో **పండితసత్కారం**
నల్లగొండ రంగారెడ్డి వైదిక బ్రాహ్మణ సంఘం వార్ల తరుపున **"పండిత సత్కారం"**
వైష్ణవీ ఆర్ట్స్ వారి తరుపున **"జ్యోతిషచతురానన"**
శ్రీకంచిపీఠం జగద్గురువుల పండిత సదస్సులో**"దైవజ్ఞ సత్కారం"**
విఖనస ఆర్ట్ తెనాలి వారి తరుపున **"దైవజ్ఞ శిరోరత్న"**
భక్తీ టీ.వి. వారి తరుపున కోటిదీపోత్సవంలో **"దైవజ్ఞ సత్కారం"**
శ్రీశృంగేరీ పీఠ జగద్గురువుల చే **"పండిత సత్కారం"**
శ్రీకంచిపీఠం జగద్గురువులచే **"స్వర్ణకఙ్కణ సన్మానము"**
వైదిక వేదాన్తపరిషత్ తరుపున **"జ్యోతిషశాస్త్ర విద్వన్మణి"**
శ్రీకంచిపీఠం జగద్గురువులచే పండిత సదస్సులో**"పంచాంగ గణితరత్నమ్"**
ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ వారిచే **"యువరత్న"**
కాకినాడ జ్యౌతిష భాస్కర దర్శిని వారిచే **"సిద్ధాన్త శిరోమణి"**
భారత ప్రభుత్వ క్యాలెండర్ రిఫార్మ్ కమిటీ వారిచే **"పండిత సత్కారం"**

నవగ్రహ స్తోత్రము

(గ్రహ దోషముల నివృత్తికై చదువ వలసిన నవగ్రహ స్తోత్రం)

శ్లో॥ ఏకదంతం మహాకాయం లంబోదరగజాననం ।
విఘ్ననాశకరం దేవం హేరంబం ప్రణమామ్యహం ॥
అనంతవిభవాయైవ పరేశాం పరరూపిణే ।
శివపుత్రాయ దేవాయ గుహాగ్రజాయ తే నమః ॥

శ్లో॥ జపాకుసుమసంకాశం కాశ్యపేయం మహాద్యుతిం ।
తమోఽరిం సర్వపాపఘ్నం ప్రణతోఽస్మి దివాకరం ॥ 1 ॥

శ్లో॥ దధిశంఖతుషారాభం క్షీరోదార్ణవసంభవం ।
నమామి శశినం సోమం శంభోర్మకుటభూషణం ॥ 2 ॥

శ్లో॥ ధరణీగర్భసంభూతం విద్యుత్కాంతిసమప్రభం ।
కుమారం శక్తిహస్తం తం మంగలం ప్రణమామ్యహం ॥ 3 ॥

శ్లో॥ ప్రియంగుకలికాశ్యామం రూపేణాప్రతిమం బుధం ।
సౌమ్యం సౌమ్యగుణోపేతం తం బుధం ప్రణమామ్యహం ॥ 4 ॥

శ్లో॥ దేవానాం చ ఋషీణాం చ గురుం కాంచనసన్నిభం ।
బుద్ధిమంతం త్రిలోకేశం తం నమామి బృహస్పతిం ॥ 5 ॥

శ్లో॥ హిమకుందమృణాలాభం దైత్యానాం పరమం గురుం ।
సర్వశాస్త్రప్రవక్తారం భార్గవం ప్రణమామ్యహం ॥ 6 ॥

శ్లో॥ నీలాంజనసమాభాసం రవిపుత్రం యమాగ్రజం ।
ఛాయామార్తండసంభూతం తం నమామి శనైశ్చరం ॥ 7 ॥

శ్లో॥ అర్ధకాయం మహావీర్యం చంద్రాదిత్యవిమర్దనం ।
సింహికాగర్భసంభూతం తం రాహుం ప్రణమామ్యహం ॥ 8 ॥

శ్లో॥ పలాశపుష్పసంకాశం తారకాగ్రహమస్తకం ।
రౌద్రం రౌద్రాత్మకం ఘోరం తం కేతుం ప్రణమామ్యహం ॥ 9 ॥

శ్లో॥ ఇతి వ్యాసముఖోద్గీతం యః పఠేత్సుసమాహితః ।
దివా వా యది వా రాత్రౌ విఘ్నశాంతిర్భవిష్యతి ॥

శ్లో॥ నరనారీనృపాణాం చ భవేద్దుఃస్వప్ననాశనం ।
ఐశ్వర్యమతులం తేషామారోగ్యం పుష్టివర్ధనం ॥

శ్లో॥ గ్రహనక్షత్రజాః పీడాస్తస్కరాగ్నిసముద్భవాః ।
తాః సర్వాః ప్రశమం యాంతి వ్యాసో బ్రూతే న సంశయః ॥

॥ ఇతి శ్రీవ్యాసవిరచితం నవగ్రహస్తోత్రం సంపూర్ణం ॥

పై స్తోత్రములను, శ్లోకములను నిత్యం పఠించుట వలన సర్వగ్రహ దోషములు తొలగుట, కార్యములలో ఆటంకములు తొలగి, ఆయురారోగ్య భాగ్యములతో విద్యా, ఉద్యోగ వ్యాపారాదులలో లాభములు చేకూరును.

శ్రీ గణేశ పంచరత్నమ్



శ్లో॥ ముదా కరాత్తమోదకం సదా విముక్తిసాధకం ।
కళాధరావతంసకం విలాసిలోకరక్షకమ్ ।
అనాయకైకనాయకం వినాశితేభదైత్యకం ।
నతాశుభాశునాశకం నమామి తం వినాయకమ్ ॥ 1

శ్లో॥ నతేతరాతిభీకరం నవోదితార్క-భాస్వరం ।
నమత్సురారి నిర్జరం నతాధికాపదుర్ధరమ్ ।
సురేశ్వరం నిధీశ్వరం గజేశ్వరం గణేశ్వరం ।
మహేశ్వరం తమాశ్రయే పరాత్పరం నిరంతరమ్ ॥ 2

శ్లో॥ సమస్తలోకశఙ్కరం నిరస్తదైత్యకుఞ్జరం ।
దరేతరోదరం వరం వరేభవక్త్రమక్షరమ్ ।
కృపాకరం క్షమాకరం ముదాకరం యశస్కరం ।
మనస్కరం నమస్కృతాం నమస్కరోమి భాస్వరమ్ ॥ 3

శ్లో॥ అకిఞ్చనార్తిమార్జనం చిరన్తనోక్తి-భాజనం ।
పురారిపూర్వనందనం సురారిగర్వచర్వణమ్ ।
ప్రపఞ్చనాశ-భీషణం ధనంజయాది-భూషణం ।
కపోలదానవారణం భజే పురాణవారణమ్ ॥ 4

శ్లో॥ నితాన్తకాన్తదన్తకాన్తిమన్తకాన్తకాత్మజమ్ ।
అచిన్త్యరూపమన్తహీనమన్తరాయకృన్తనమ్ ।
హృదన్తరే నిరన్తరం వసన్తమేవ యోగినాం ।
తమేకదన్తమేవ తం విచిన్తయామి సంతతమ్ ॥ 5

శ్లో॥ మహాగణేశపఞ్చరత్నమాదరేణయోఽన్వహం ।
ప్రజల్పతి ప్రభాతకే హృది స్మరన్గణేశ్వరమ్ ।
ఆరోగతామదోషతాం సుసాహితీం సుపుత్రతాం ।
సమాహితాయురష్టభూతిమభ్యుపైతి సోచిరాత్ ॥

జగద్గురు వందనం

శ్లో॥ కామాక్షీ కరుణారూపం కామకోటిజగద్గురుమ్ ।
చిన్మూర్తిం కలయే చిత్తే శఙ్కరాచార్యమవ్యయమ్ ॥

శ్లో॥ అపారకరుణాసింధుం జ్ఞానదం శాంతరూపిణమ్ ।
శ్రీచంద్రశేఖరగురుం ప్రణమామి ముదాఽన్వహమ్ ॥

శ్లో॥ పరిత్యజ్య మౌనం వటాధఃస్థితిం చ వ్రజన్ భారతస్య ప్రదేశాత్ ప్రదేశం ।
మధుస్యందివాచా జనాన్ ధర్మమార్గే నయన్ శ్రీజయేంద్రో గురుర్భాతిచిత్తే ॥

శ్లో॥ నమామః శంకరాన్వాఖ్యవిజయేంద్రసరస్వతీమ్ ।
శ్రీగురుం శిష్టమార్గానునేతారం సన్మతిప్రదమ్ ॥

శ్లో॥ చక్రస్థే చతురే చరాచర జగన్నాధే జగత్పూజితే
వార్తాళీ వరదేవతాభయకరే వక్షోజ భారాన్వితే
విద్యేవేదకలాప మౌళి గుళికే విద్యుల్లతా విగ్రహే
మధ్యేపూర్ణ సుధారసార్ద్ర హృదయే మాం పాహిలలితాంబికే ॥

శ్లో॥ నాదే నారదమంతురాద్య వినుతే నాదాంత నాదాత్మికే
నిత్యే నీలపతాత్మికే నిరుపమే నీవారశూకోపమే
కాంతే కామకళే కదంబ నిలయే కామేశ్వరాంకస్థితే
మద్విద్యే మదభీష్టకల్పలతికే మాం పాహి లలితాంబికే ॥

శ్లో॥ మౌనవ్యాఖ్యా ప్రకటిత పరబ్రహ్మతత్వం యువానం
వర్శిష్ఠాంతే వసదృషి గణైః ఆవృతం బ్రహ్మనిష్ఠైః
ఆచార్యేంద్రం కరకలిత చిన్ముద్రమానందమూర్తిం
స్వాత్మారామం ముదితవదనం దక్షిణామూర్తిమీడే ॥

శ్లో॥ ఉపాసకానాం యదుపాసనీయముపాత్తవాసం వటశాఖిమూలే
తద్ధామ దాక్షిణ్యజుషా స్వమూర్త్యా జాగర్తు చిత్తే మమ బోధరూపం ॥

శ్లో॥ ఉపాసకానాం త్వముమాసహాయః పూర్ణేందుభావం ప్రకటీకరోషి
యదద్య తే దర్శనమాత్రతో మే ద్రవత్యహో మానసచంద్రకాంతం

శ్లో॥ దత్తాత్రేయం మహాత్మానం వరదం భక్తవత్సలం
ప్రసన్నార్తిహరం వందే స్మర్తృగామీ నమావతు ॥

శ్లో॥ శరణాగత దీనార్త పరిత్రాణ పరాయణం
నారయణం విభుం వందే స్మర్తృగామీ నమావతు ॥

శ్లో॥ స్కందం షణ్ముఖం దేవం శివరూపం ద్విద్భుజం
కుమారం స్వామినాథం తం కార్తికేయం నమామ్యహం ॥

శ్లో॥ ఆరోగ్యం పద్మబంధుర్వితరతు సతతం సంపదం శీతరోచిః
భూలాభం భూమిపుత్రస్సకలగుణయుతాం వాగ్విభూతిం చ సౌమ్యః
సౌభాగ్యం దేవమంత్రీ వితరతు సతతం భార్గవశ్శౌర్యమార్కిః
ధైర్యం రాహుశ్చ కీర్తిం సకల శుభయుతాం కేతురిష్టార్థ సిద్ధిమ్ ॥

శ్లో॥ నాగరాజపాలనం భోగినాథశాయినం
నాగవైరిగామినం నగారిశత్రుసూదనం
నాగభూషణార్చితం సుదర్శనాద్యుదాయుధం
నాగరాంగిరీశ్వరం నమామి వేంకటేశ్వరం ॥



నిత్య పారాయణ శ్లోకములు

నిద్రలేచునప్పుడు (భూ ప్రార్థన)

శ్లో॥ సముద్ర వసనే దేవీ పర్వతస్థనమండలే ।
విష్ణుపత్నీ నమస్తుభ్యం పాదస్పర్శం క్షమస్వమే ॥

కర దర్శనం (లేవగానే అరచేతులు చూసుకుంటూ)

శ్లో॥ కరాగ్రే వసతే లక్ష్మీ కరమధ్యే సరస్వతీ ।
కరమూలే భవేద్గౌరీ ప్రభాతే కరదర్శనం ॥

స్నానము చేయుటకు ముందు

శ్లో॥ అతిక్రూర మహాకాయ కల్పాంత దహనోపమ ।
భైరవాయ నమస్తుభ్యం అనుజ్ఞాం దాతుమర్హసి ॥

తిలకధారణ చేయునప్పుడు

శ్లో॥ చతుర్భుజే చంద్రకళావతంసే కుచోన్నతే కుంకుమరాగశోణే ।
పుండ్రేక్షు పాశాంకుశ పుష్పబాణ హస్తే నమస్తే జగదేకమాతః ॥

సూర్యనమస్కారం చేయుచూ

శ్లో॥ ఉదయే బ్రహ్మరూపశ్చ మధ్యాహ్నేతు మహేశ్వరః ।
అస్తకాలే స్వయం విష్ణుః త్రిమూర్తిశ్చ దివాకరః ॥

తల్లి తండ్రులకు, గురువులకు నమస్కరించునప్పుడు

శ్లో॥ మాతాపితృసమం దైవం నదైవం పితరమర్చయేత్ ।
సర్వతీర్థఫలం జ్ఞేయం మాతృ (పితృ) వందనతాం సదా ॥

శ్లో॥ నిత్యానందైక కందాయ నిర్మలాయ చిదాత్మనే ।
జ్ఞానోత్తమాయ గురవే సాక్షిణే బ్రహ్మణే నమః ॥

దేవతా దర్శనము చేయునప్పుడు

శ్లో॥ అగ్నిర్దేవో ద్విజాతీనాం మునీనాం హృది దైవతం ।
ప్రతిమాః కర్మబుద్ధీనాం సర్వత్ర సమదర్శినాం ॥

భోజనమునకు ముందు

శ్లో॥ అహం వైశ్వానరోభూత్వా ప్రాణినాం దేహమాశ్రితః ।
ప్రాణాపాన సమాయుక్తః పచామ్యన్నం చతుర్విధం ॥

భోజనము చేయునప్పుడు

శ్లో॥ అన్నం బ్రహ్మ రసో విష్ణోః భోక్తాదేవో మహేశ్వరః ।
ఏవం సంచిత్య భుంజానో దృష్టి దోషైర్నలిప్యతే ॥

భోజనము చేసిన తరువాత

శ్లో॥ అగస్త్యం కుంభకర్ణంచ శమ్యంచ బడబానలం ।
ఆహార పరిణామార్థం స్మరామిచ వృకోదరం ॥

ఔషధ (వైద్య) సేవ చేయునప్పుడు

శ్లో॥ ధన్వంతరిం గరుత్మంతం ఫణిరాజంచ కౌస్తుభం ।
అచ్యుతం చ అమృతం చంద్రం స్మరేత్ ఔషధ కర్మణీ ॥

సంధ్యా దీపమును వెలిగించునప్పుడు

శ్లో॥ శుభం భవతు కళ్యాణీ ఆరోగ్యం ధన సంపదం ।
మమ శత్రు వినాశాయ సాయం జ్యోతిర్నమోస్తుతే ॥

చంద్ర దర్శనము చేయునప్పుడు

శ్లో॥ క్షీరసాగర సంపన్న లక్ష్మీ ప్రియ సహోదర ।
హిరణ్య మకుటాన్ భాస్వత్ బాలచంద్ర నమోస్తుతే ॥

గోసేవ చేయునప్పుడు

శ్లో॥ గావోమే మాతరస్సర్వా గావోమే పితరస్సదా ।
గావో మమగ్రతస్సంతు గావోమే సంతు పృష్ఠతః ।
గావోమే హృదయే సంతు గవాం మధ్యే వసామ్యహమ్ ॥

తులసీ మాతను నమస్కరించినప్పుడు

శ్లో॥ యన్మూలే సర్వతీర్థాని యన్మధ్యే సర్వదేవతాః ।
యదగ్రే సర్వ వేదాశ్చ తులసీం త్వాం నమామ్యహమ్ ॥

పిడుగులు పడినప్పుడు, భయము కల్గు సమయముల యందు

శ్లో॥ అర్జునః ఫల్గుణః పార్థః కిరీటీ శ్వేతవాహనః ।
భీభత్సుర్విజయః కృష్ణస్సవ్యసాచి ధనుంజయః ॥

అశ్వత్థ (రావి) వృక్ష దర్శనము చేయునప్పుడు

శ్లో॥ మూలతో బ్రహ్మరూపాయ మధ్యతో విష్ణురూపిణే ।
అగ్రతో శ్శివరూపాయ వృక్షరాజాయతే నమః ॥

బిల్వ (మారేడు) వృక్ష దర్శనము చేయునప్పుడు

శ్లో॥ త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రంచ త్రియాయుధం ।
త్రిజన్మ పాప సంహారం ఏకబిల్వం శివార్పణం ॥

ప్రయాణము చేయునప్పుడు

శ్లో॥ వనమాలీ గదీశార్జ్ఞీ శంఖీచక్రీచ నందకీ ।
శ్రీమన్నారాయణో విష్ణుః వాసుదేవోభిరక్షతు ॥

శ్లో॥ ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదాం ।
లోకాభిరాం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్ ॥

నిద్రపోయే ముందు

శ్లో॥ రామస్కందం హనూమంతం వైనతేయం వృకోదరం ।
శయనే యః స్మరేన్నిత్యం దుస్స్వప్నం తస్య నశ్యతి ॥

శ్లో॥ బ్రహ్మాణం శంకరం విష్ణుం యమం రామం ధనుం బలిం ।
సప్తైతాన్ యః స్మరేన్నిత్యం దుస్స్వప్నం తస్య నశ్యతి ॥

ద్వాదశ రాశుల వారు పఠించవలసిన ధ్యాన శ్లోకములు

మేష రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ మాతా మరకతశ్యామా మాతంగీ మధుశాలినీ !
కుర్యాత్ కటాక్షం కళ్యాణీ కదంబ వనవాసినీ !!



వృషభ రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ శ్రీరామచంద్ర శ్రీకృష్ణా సూర్యచంద్రకులోద్భవే !
కౌసల్యా దేవకీ పుత్రౌ రామకృష్ణౌ గతిర్మమ !!

మిథున రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ ఆయూరక్షతు వారాహి ధర్మం రక్షతు వైష్ణవి !
యశం కీర్తించ లక్ష్మించ ధనం విద్యాంచ చక్రిణి !!

కర్కాటక రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ ప్రాతర్వదామి లలితే తవపుణ్యనామ కామేశ్వరీతి కమలేతి మహేశ్వరీతి !
శ్రీశాంభవీతి జగతాం జననీ పరేతి వాగ్దేవతేతి వచనాత్రిపురేశ్వరీతి !!

సింహ రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ ఉదయే బ్రహ్మ రూపశ్చ మధ్యాహ్నేతు మహేశ్వరః !
అస్తకాలే స్వయం విష్ణుః త్రిమూర్తిశ్చ దివాకరః !!

కన్య రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ స్కందో గుహ షణ్ముఖశ్చ ఫాలనేత్రసుతప్రభుః !
పింగళః కృత్తికాసూనుః శిఖివాహో ద్విషడ్భుజః !!

తుల రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ శివస్య హృదయం విష్ణుః విష్ణోశ్చ హృదయం శివః !
యదా శివమయో విష్ణుః ఏవం విష్ణు మయశ్శివః !!



వృశ్చిక రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ తరుణీ శాంభవీ ఛిన్నఫాలా సాభద్రదాయినీ !
ఉగ్రా ఉగ్ర ప్రభా నీలా కృష్ణనీలా సరస్వతీ !!



ధనస్సు రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ మేధాం విద్యాం బల ప్రజ్ఞాం సంపదం పుత్ర పౌత్రకం !
దేహిమే శారదా దేవి స్మరామి ముఖ సంస్థితాం !!

మకర రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ రక్తమాల్యాంబరధరం భూషణైరరుణైర్యుతం !
ఏవమాత్మనివాతీరే ధ్యాయేద్దేవం సుదర్శనం !!

కుంభ రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ గంగాధరం శశిధరం ఉమాకాంతం జగత్ప్రభుం !
దధతం జ్ఞాన ముద్రాం చ దక్షిణామూర్తిమాశ్రయే !!

మీన రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ సర్వబాధా ప్రశమనం త్రైలోక్యస్యాఖిలేశ్వరి !
ఏవమేవత్వయా కార్యం అస్మద్వైరివినాశనమ్ !!

రాశి ఫలితములు ఈ సంవత్సరము గ్రహసంచారము అనుసరించి వ్రాయడం జరిగింది. ప్రతి ఒక్కరి జాతకం వారి జన్మ జాతకము ద్వారా లభ్యమగును. ఇతర వివరములకై సిద్ధాన్తి గారిని సంప్రదించగలరు. సెల్ నెం. 9963732303, 9550017546, 9866839560.

సందిగ్ధముగా ఉన్న పేర్లకు నక్షత్ర వివరణ

ఐశ్వర్య, ఐంద్ర - కృత్తిక 1
తృణ,ఋష్యశృంగ - కృత్తిక 3
వృష, స్వప్న, స్వాతి - రోహిణి 2
శ్వేత, వైకుంఠ - మృగశీర్షా 1
కృష్ణ, కృపా, క్రాంతి - మృగశీర్షా 3
కీర్తి - మృగశీర్షా 4
జ్ఞానానంద - ఆర్ద్రా 3
మౌనిక - పుష్య 1
క్షేమ, క్షేత్రపాల - హస్త 2
ద్రోణ, ద్రౌపతి - స్వాతి 3
సృజన్, హృష్ణ - స్వాతి 1
స్నుష, స్నేహ - అనూరాధ 3
త్ర్యంబక - జ్యేష్ఠ 2
భీముడు - మూల 4
గౌతమి, గౌరి - శతభిష 1
సౌందర్య - పూ.భా. 2

ప్రహ్లాద్, ప్లవన్, హ్లాదిని,
క్లేష, లౌకిక, - అశ్విని 4
కౌసల్య, క్లైక, క్లైంకరి,కైలాసం - పునర్వసు 1
మృగ,మృడ,ఫణి,పౌడి,
స్పందన,పౌరోహిత - ఉత్తర 3
శ్యామల, చ్యవన,చ్యుతి, జ్యోతి - మూల 2
భారతి, భైరవుడు,భావానంద - పూర్వాషాఢ 3
ధూర్జి, ధ్వజ, ధ్యాస, ధృవ - పూర్వాషాఢ 2
దైవజ్ఞ, ద్రాక్ష, ద్విజ, ద్యుతి - పూర్వాభాద్ర 3
శాంకరి,శౌనక,శోభ, శైలజ,
శృత,శివ,శంకర్ - ఉత్తరాభాద్ర 2
ప్రభాకర్, బ్రహ్మ, బ్రామరి,భ్రమరాంబ,
ప్రణీత,ప్రేమ,స్రవంతి,శ్రావణ్,శ్రావ్య - చిత్రా 3
శ్రీనివాస్,శ్రీకర్,శ్రీకాంత్,శ్రీధర్ - చిత్రా4
చైతన్య, చౌడన్య - రేవతి 3

మాసనామ చక్రము (ధర్మ సింధు వచనాత్)

మాసం	స్త్రీలకు	పురుషులకు	మాసం	స్త్రీలకు	పురుషులకు
చైత్రం	భూదేవి	వైకుంఠుడు	ఆశ్వయుజం	చంద్రావతి	యోగీషుడు
వైశాఖం	కళ్యాణి	జనార్ధనుడు	కార్తీకం	లక్ష్మి	పుండరీకాక్షుడు
జ్యేష్ఠం	సత్యభామ	ఉపేంద్రుడు	మార్గశిరం	వాగ్దేవి	కృష్ణుడు
ఆషాఢం	పుణ్యవతి	యజ్ఞపురుషుడు	పుష్యం	పద్మావతి	అనంతుడు
శ్రావణం	రూపవతి	వాసుదేవుడు	మాఘం	శ్రీదేవి	అచ్యుతుడు
భాద్రపదం	ఇందుమతి	హరిః	ఫాల్గుణం	సావిత్రి	చక్రి

కలశ శుద్ధి

1	శిరస్సు	...	మృత్యుప్రదం
4	తూర్పుభాగం	...	పరదేశ గమనం
4	దక్షిణభాగం	...	నిర్భయం
4	పశ్చిమభాగం	...	ధాన్యవృద్ధి
4	ఉత్తరభాగం	...	దరిద్రం
4	మధ్యభాగం	...	సంతానహాని
3	కంఠస్థానం	...	సంపద
3	క్రింది భాగం	...	పూర్ణాయుష్యం

వృషభ చక్రం

3	శిరస్సు	...	మృత్యుప్రదం
4	ముందుకాళ్ళు	...	దురవస్థ
4	వెనుకకాళ్ళు	...	చిరకాల శుభం
3	తోకయందు	...	దేశ సంచారం
4	ఎడమప్రక్క	...	ధనవృద్ధి
4	కుడి పార్శ్వం	...	ధాన్యవృద్ధి
3	పృష్ఠభాగం	...	సంపద
3	ముఖం	...	పశువృద్ధి

వాస్తు పురుష స్థితి : భాద్రపద, ఆశ్వయుజ కార్తికములందు తూర్పు, మార్గశీర్ష పుష్య మాఘములందు దక్షిణ, జ్యేష్ఠ ఆషాఢ శ్రావణములందు ఉత్తర శిరస్సుగా ఎడమవైపు పరుండును కావున అతని దృష్టి ప్రసరించిన దిక్కునకు పాదములుండిన దిక్కునకు గృహమును కట్టకూడదు.

గండ పురుష స్థితి : మార్గశీర్ష, పుష్య మాసములలో భూమియందు గండపురుష స్థితి సంచరించును. అట్టిమాసములలో రజస్వల, ప్రసూతి మొదలగునవి సంభవించిన అశుభము.

అఖిల భారతవర్షోన్నయోగి సూక్ష్మ దృక్ గణితయుతము విజయసుబ్రహ్మణ్య సిద్ధాంతి విరచితము శ్రీ కాంచీకామకోటి సర్వజ్ఞ పీఠ తెలుగు పంచాంగము

శిశు జనన నక్షత్రముల దోషాది వివరములు సూచించు చక్రము

నక్షత్రం	1 వపాదం	2 వపాదం	3 వపాదం	4 వపాదం
అశ్వినీ	శిశువుకి,తండ్రికి	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు
భరణీ	దోషం లేదు	దోషం లేదు	శిశువు,తల్లిదండ్రులకు	దోషం లేదు
కృత్తికా	దోషం లేదు	దోషం లేదు	శిశువు,తల్లిదండ్రులకు	దోషం లేదు
రోహిణీ	తల్లికి,మేనమామకు	తల్లిదండ్రి,మేనమామకు	తల్లి మేనమామకు	మేనమామకు
మృగశీర్షా	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు
ఆర్ద్రా	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు
పునర్వసూ	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు
పుష్యః	మేనమామకు	తల్లి తండ్రులకు	తల్లి తండ్రులకు	సామాన్య దోషం
ఆశ్లేషా	దోషం లేదు	తండ్రికి ధనానికి	తల్లికి	తండ్రికి,శిశువుకి
మఘా	శిశువుకి,తండ్రికి	తల్లి తండ్రులకు	తల్లి తండ్రులకు	దోషం లేదు
పూర్వఫల్గునీ	సామాన్య దోషం	సామాన్య దోషం	సామాన్య దోషం	సామాన్య దోషం
ఉత్తరఫల్గునీ	మాతా పితరులకు	సామాన్య దోషం	సామాన్య దోషం	సోదరులకు
హస్తా	దోషం లేదు	దోషం లేదు	తల్లి తండ్రులకు	దోషం లేదు
చిత్రా	మాతాపితరులకు	తల్లితండ్రులకు	సోదరులకు	సామాన్య దోషం
స్వాతీ	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు
విశాఖా	బావ,బావమరిది,మరదలికి	బావ,బావమరిది,మరదలికి	విశేష శాన్తి	విశేష శాన్తి
అనురాధా	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు
జ్యేష్ఠా	అధిక దోషం	అధిక దోషం	అధిక దోషం	అధిక దోషం
మూలా	తల్లిదండ్రులకు	తల్లిదండ్రులకు	తల్లిదండ్రులకు,ధనానికి	మాతృవర్గంపితృవర్గం
పూర్వాషాఢా	సామాన్య దోషం	సామాన్య దోషం	తల్లిదండ్రులకు	సామాన్య దోషం
ఉత్తరాషాఢా	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు
శ్రవణా	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు
ధనిష్ఠా	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు
శతతారా	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు
పూర్వాభాద్రా	సామాన్య దోషం	సామాన్య దోషం	సామాన్య దోషం	సామాన్య దోషం
ఉత్తరాభాద్రా	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు
రేవతీ	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	తల్లితండ్రి,శిశువు

పుత్రుడు జన్మించినపుడు చేయవలసిన విధి : పుత్రుడు జన్మించిన తోడనే శిశువు యొక్క ముఖమును తండ్రి చూడవలెయును. అట్లు చేయుటచే తండ్రికి తన పితృ ఋణం తీరును. పిదప పెద్దల యాజ్ఞననుసరించి తటాకమునందుగాని,బావియందుగాను,ఉత్తరాభిముఖుడై సచేల స్నానము చేసి భగవానుని ధ్యానించి తరువాత జాతకర్మ,నామకరణాదులు నిర్వహించి,గో,భూ,సువర్ణదానములు సమర్పించి,శిశువు యొక్క జననకాల లగ్నమును,తత్ ఫలితమును జ్యోతిష శాస్త్ర పండితుల దగ్గరకు వెళ్ళి తెలుసుకోవలయును.

నక్షత్ర, రాశి, గణ నాడీ పొంతనములు చూచుటకు సులభ చక్రము

ప్రథమాక్షరాలు	నక్షత్రం	వర్గు	గణం	నాడి	రాశి	దిశ	వారం
చు,చె,చో,ల.	**అశ్వినీ**	గుఱ్ఱం	దేవ	ఆది	మేషం	నైఋతి	గురు
లీ,లు,లే,లో.	**భరణీ**	ఏనుగు	మనుష్య	మధ్య	మేషం	పడమర	శుక్ర
అ,ఈ,ఉ,ఏ.	**కృత్తికా**	మేక	రాక్షస	పార్శ్వ	1మే,3వృ	తూర్పు	ఆది
ఓ,వా,వీ,వు.	**రోహిణీ**	పాము	మనుష్య	పార్శ్వ	వృషభం	ఉత్తరం	సోమ
వే,వో,కా,కి.	**మృగశీర్షా**	పాము	దేవ	మధ్య	2వృ,2మి	దక్షిణం	మంగ
కూ,ఘ,ఙ్ఞ,ఛ.	**ఆర్ద్రా**	కుక్క	మనుష్య	ఆది	మిధునం	వాయవ్యం	శుక్ర
కే,కో,హా,హి.	**పునర్వసూ**	పిల్లి	దేవ	ఆది	3మి,1కర్కా	ఈశాన్యం	గురు
హూ,హే,హో,డ.	**పుష్యః**	మేక	దేవ	మధ్య	కర్కాటకం	దక్షిణం	శని
డీ,డు,డే,డో.	**ఆశ్లేషా**	పిల్లి	రాక్షస	పార్శ్వ	కర్కాటకం	ఉత్తరం	బుధ
మా,మీ,మూ,మే.	**మఘా**	ఎలుక	రాక్షస	పార్శ్వ	సింహం	నైఋతి	గురు
మో,టా,టీ,టు.	**పూర్వఫల్గునీ**	ఎలుక	మనుష్య	మధ్య	సింహం	పడమర	శుక్ర
టే,టో,పా,పి.	**ఉత్తరఫల్గునీ**	ఆవు	మనుష్య	ఆది	1సిం, 3క	తూర్పు	ఆది
పూ,ష,ణ,ఠా.	**హస్తా**	బఱ్ఱె	దేవ	ఆది	కన్యా	ఉత్తరం	సోమ
పే,పో,రా,రి.	**చిత్రా**	పులి	రాక్షస	మధ్య	2క,2తు	దక్షిణం	మంగ
రూ,రే,రో,తా.	**స్వాతీ**	బఱ్ఱె	దేవ	పార్శ్వ	తుల	వాయవ్యం	శుక్ర
తీ,తూ,తే,తో.	**విశాఖా**	పులి	రాక్షస	పార్శ్వ	3తుల,1వృ	ఈశాన్యం	గురు
నా,ని,నూ,నే.	**అనురాధా**	లేడి	దేవ	మధ్య	వృశ్చికం	దక్షిణం	శని
నో,యా,యీ,యు.	**జ్యేష్ఠా**	లేడి	రాక్షస	ఆది	వృశ్చికం	ఉత్తరం	బుధ
యే,యో,బా,బి.	**మూలా**	కుక్క	రాక్షస	ఆది	ధనస్సు	నైఋతి	గురు
బూ,ధా,భా,ఢా.	**పూర్వాషాఢా**	కోతి	మనుష్య	మధ్య	ధనస్సు	పడమర	శుక్ర
బే,బో,జా,జి.	**ఉత్తరాషాఢా**	ముంగీస	మనుష్య	పార్శ్వ	1ధ,3మక	తూర్పు	ఆది
జూ,జే,జో,ఖ.	**శ్రవణా**	కోతి	దేవ	పార్శ్వ	మకరం	ఉత్తరం	సోమ
గా,గి,గూ,గే.	**ధనిష్ఠా**	సింహం	రాక్షస	మధ్య	2మ,2కుం	దక్షిణం	మంగ
గో,సా,సీ,సు.	**శతతారా**	గుఱ్ఱం	రాక్షస	ఆది	కుంభం	వాయవ్యం	శుక్ర
సే,సో,దా,ది.	**పూర్వాభాద్రా**	సింహం	మనుష్య	ఆది	3కుం,1మీ	ఈశాన్యం	గురు
దూ,శం,ఝూ,థ	**ఉత్తరాభాద్రా**	ఆవు	మనుష్య	మధ్య	మీనం	పడమర	శని
దే,దో,చా,చి.	**రేవతీ**	ఏనుగు	దేవ	పార్శ్వ	మీనం	ఉత్తరం	బుధ

స్త్రీ రాశి నుండి పురుష రాశి వరకు లెక్కించవలయును.

2-12 మృత్యువు, 12-2 ఆయువు, 3-11 సౌఖ్యము, 11-3 దుఃఖము, 4-10 ప్రీతి, 10-4 హాని, 5-9 శుభం, 9-5 దరిద్రం, 6-8 లాభం, **(పాఠాంతరే కలహం)** 8-6 పుత్ర లాభం,7-7 శుభం, ఈ విధముగా రాశి కూటములు తెలియవలెను.

రాహుకాలం, యమకంటక, గుళిక దుర్ముహూర్త కాలములు

రాహు కాలం 48 ని॥, రాహుకాలం, యమకంటక, గుళిక కాలములు 1 గం॥ 30 ని॥ ప్రమాణము కలిగి ఉండును. అహస్సును బట్టీ ప్రమాణములు మారును.

	దుర్ముహూర్తం	రాహు కాలం	యమకంటక	గుళిక కాలం
ఆది	సా.4-24 ల 5-12 వ.	సా.4-30 ల 6-00 వ.	మ.3-00 ల 4-30 వ.	మ.12-0 ల 1-30 వ.
సోమ	మ.12-24 ల 1-12వ. మ.2-48 ల 3-36వ.	ఉ.7-30 ల 9-00 వ.	మ.1-30 ల 3-00 వ.	ఉ.10-30 ల 12-0 వ.
మంగళ	ఉ.8-24 ల 9-12 వ. రా.10-48ల11-36వ.	మ.3-00 ల 4-30 వ.	మ.12-0 ల 1-30 వ.	ఉ.9-00 ల 10-30 వ.
బుధ	ఉ.11-36ల 12-24వ.	మ.12-0 ల 1-30 వ.	ఉ.10-30 ల 12-0 వ.	ఉ.7-30 ల 9-00 వ.
గురు	ఉ.10-0ల 10-48వ. మ.2-48ల 3-36 వ.	మ.1-30 ల 3-00 వ.	ఉ.9-00 ల 10-30 వ.	ఉ.6-00 ల 7-30 వ.
శుక్ర	ఉ.8-24ల 9-12వ. మ.12-24ల 1-12 వ.	ఉ.10-30 ల 12-0 వ.	ఉ.7-30 ల 9-00 వ.	మ.3-00 ల 4-30 వ.
శని	ఉ.6-0ల 7-36వ.	ఉ.9-00 ల 10-30 వ.	ఉ.6-00 ల 7-30 వ.	మ.1-30 ల 3-00 వ.

ఘాత చక్ర వివరణ

జన్మరాశి	మాసం	తిథి	వారం	నక్షత్రం	యోగం	కరణం	చంద్ర
మేషం	**కార్తికం**	షష్ఠి	ఆది	మఘ	విష్కంభం	బవ	౧
వృషభం	**మార్గశీర్షం**	చవితి	శని	హస్త	శూలం	శకుని	౫
మిథునం	**ఆషాఢం**	అష్టమి	సోమ	స్వాతి	పరిఘ	చతుష్పాత్	౯
కర్కాటకం	**పుష్యం**	షష్ఠి	బుధ	అనూరాధ	వ్యాఘాత	నాగవం	౨
సింహం	**జ్యేష్ఠం**	నవమి	శని	మూల	ధృతి	బవ	౯
కన్య	**భాద్రపదం**	అష్టమి	శని	శ్రవణం	శూలం	కౌలవ	౧౦
తుల	**మాఘం**	ద్వాదశి	గురు	శతభిషక్	శూలం	తైతుల	౩
వృశ్చికం	**ఆశ్వయుజం**	దశమి	శుక్ర	రేవతి	వ్యతీపాత్	గర	౭
ధనస్సు	**శ్రావణం**	విదియ	శుక్ర	భరణి	వరీయాన్	తైతుల	౪
మకరం	**వైశాఖం**	ద్వాదశి	మంగళ	రోహిణి	వైధృతి	శకుని	౮
కుంభం	**చైత్రం**	చవితి	గురు	ఆర్ద్రా	గండ	కింస్తుఘ్నం	౧౧
మీనం	**ఫాల్గుణం**	తదియ	శుక్ర	ఆశ్రేష	వైధృతి	చతుష్పాత్	౧౨

ఘాతవారమందు చేయగూడనివి :- గృహ ప్రవేశము, వ్యాపారారంభము, యాత్రలు, బావిత్రవ్వుట, ప్రయాణం చేయకూడదు.

ఘాత వారమందు పనికి వచ్చునవి :- వివాహము, ఉపనయనము, పట్టాభిషేకము, సీమంతము, జాతకర్మ, పుంసవనము చేయుటకు దోషము లేదు.

గౌరీ పంచాంగము

(దివా ముహూర్తములు) / (రాత్రి ముహూర్తములు)

గం.ని.	ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని	ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
7-30	ఉద్యో	అమృ	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం	శుభం	రోగం	జ్వరం	లాభం	సుఖం	అమృ	విషం
9-00	లాభం	విషం	ఉద్యో	అమృ	విషం	జ్వరం	అమృ	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
10-30	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం	జ్వరం	ఉద్యో	కలహం	విషం	కలహం	కలహం	విషం
12-00	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహం	ఉద్యో	రోగం	ధనం	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
1-30	శుభం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహం
3-00	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	సుఖం	లాభం	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
4-00	అమృ	లాభం	విషం	ధనం	కలహం	ధనం	ధనం	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
6-00	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

నవగ్రహా స్థాన ఫలితములు (ఆధారం దైవజ్ఞ కర్ణామృతమ్)

గ్రహం	1	2	3	4	5	6	7	8	9	10	11	12
రవిః	చలనం	భయం	సంపత్	హాని	చాపల్యం	శత్రునాశం	పీడా	రోగం	దుఃఖం	లాభం	జయం	వ్యయం
చంద్రః	సుఖం	వ్యయం	లాభం	హాని	కార్యహాని	శుభం	లాభం	మరణం	వైరం	లాభం	సుఖం	వ్యయం
కుజః	దుఃఖం	దౌర్భాగ్యం	లాభం	పీడ	భయం	ధనలాభం	అనర్థం	భయం	వ్యయం	సుఖం	లాభం	రోగం
బుధః	బన్దనం	సువర్ణం	పీడా	రిపుక్షయం	దరిద్రం	ఆభరణం	లాభం	సిద్ధి	నష్టం	లాభం	సుఖం	వ్యయం
గురుః	త్యాగం	ధనం	అనర్థం	దరిద్రం	సంపద	క్లేశం	ఆరోగ్యం	నష్టం	లాభం	పీడ	లాభం	నష్టం
శుక్రః	ఆరోగ్యం	భూషణం	లాభం	రతి	ప్రియం	హాని	పీడా	భూలాభం	ధాన్యం	సంతోషం	ధనం	సుఖం
శనిః	ఆపద	హాని	సంపద	రోగం	నష్టం	లక్ష్మీ	దీనత్వం	మరణం	రోగం	సుఖం	లాభం	దరిద్రం
రాహుః } కేతుః	ఆపద	హాని	సంపద	రోగం	నష్టం	లక్ష్మీ	దీనత్వం	మరణం	రోగం	సుఖం	లాభం	దరిద్రం

తారాబల చక్రం (దినాధిపతుల నిర్ణయము)

నిత్య నక్షత్రములు → / జన్మ నక్షత్రములు ↓	అశ్వి మఘ మూల	భర పుబ్బ పూ.షా.	కృత్తి ఉత్త ఉ.షా.	రోహి హస్త శ్రవ	మృగ చిత్రా ధని	ఆర్ద్రా స్వాతి శత	పున విశా పూ.భా.	పుష్య అనూ ఉ.భా.	ఆశ్రే జ్యేష్ఠ రేవతి
అశ్వి–మఘ–మూల	1	2	3	4	5	6	7	8	9
భర–పుబ్బ–పూ.షా.	9	1	2	3	4	5	6	7	8
కృత్తి–ఉత్త–ఉ.షా.	8	9	1	2	3	4	5	6	7
రోహి–హస్త–శ్రవ	7	8	9	1	2	3	4	5	6
మృగ–చిత్రా–ధని	6	7	8	9	1	2	3	4	5
ఆర్ద్రా–స్వాతి–శత	5	6	7	8	9	1	2	3	4
పున–విశా–పూ.భా.	4	5	6	7	8	9	1	2	3
పుష్య–అనూ–ఉ.భా.	3	4	5	6	7	8	9	1	2
ఆశ్రే–జ్యేష్ఠ–రేవతి	2	3	4	5	6	7	8	9	1

ఫలములు

1. రవి : (జన్మతార) శారీరక శ్రమ అధికమగుట, శిరోవేదన, మానసిక ఆందోళనలు, అధిక శ్రమతో కార్యసఫలము, రాజకీయచర్చలు, అకాల భోజనము, విశ్రాంతి లేక సంచారము, సాయంత్రము వేళ శుభకార్యప్రాప్తి, ధనలాభాదులు, గొప్పవారి దర్శనము.

2. బుధుడు : (సంపత్తార) శ్రమతో పనులు పూర్తి అగుట, శుభవార్త శ్రవణము, యాత్రలు చేయుట, ఉద్యోగ, వృత్తులందు వ్యాపారములందు కొత్త ఆలోచనలు కలుగుట, శుభకార్యసిద్ధి, ఋణప్రాప్తి, వేదాంత శాస్త్ర విలాస వంతులతో గోష్ఠి, దైవతారాధన.

3. రాహు : (విపత్తార) ఆకస్మిక కలహములు, భూసంబంధ చర్చలు, ఆరోగ్యలోపము, శత్రువీక్షణ, శత్రుబాధ, ఆకస్మికనిందలు, కార్యవిలంబనము, జంతు, విషశస్త్ర బాధలు కల్గును. దుర్వార్తాశ్రవణము, మలిన వస్త్రధారణ, ఆడంబర ప్రయత్నములు, అకాల భోజనములు.

4. గురువు : (క్షేమతార) కార్యానుకూలము, శుచిత్వముపై శ్రద్ధ, గౌరవ వృద్ధి, సుఖ భోజనము, దైవపూజలు, శుభ దర్శనములు కుటుంబ సౌఖ్యములు, కులాచార ధర్మములాచరించుట, మిత్రుల కలయిక, పుణ్యకార్యములు చేయుట, స్వల్పమైన మిత్ర విరోధములు, వృత్తి, ఉద్యోగాలలో శ్రమఅధికం, అధికారుల మన్ననలు.

5. కేతువు : (ప్రత్యక్తార) శ్రమాధిక్యము, దేవతా సందర్శనములు, జంతు సంబంధమైన ఇబ్బందులు,చోరభీతి, కిందివర్గంతో, స్త్రీ, పురుషులలో వైరములు, దైవభక్తి, వృత్తి ఉద్యోగములందు కోపముతో సంచరించుట, అధికారుల వలన మాటలు పడుట.

6. చంద్ర : (సాధనతార) మిత్రులను, బంధువులను కలుసుకొనుట, గౌరవ మర్యాదలు వృద్ధిచెందుట, ఆకస్మిక ఆనందములు, కార్యసిద్ధి, కుటుంబ సంతోషములు, స్త్రీ సౌఖ్యము, సంతోషవార్తలు వినుట, నూతన వస్త్రధారణ, ధనప్రాప్తి, సద్గురువుల దర్శనము.

7. శని : (నైధనతార) దేహబాధ, అలసట, తొందరపాటుతనము, కష్టనష్టములు ఏర్పడుట, మనోవేదన, పూర్వ వైరములు పెంచుకొనుట, వ్యతిరేక వాదములు, శరీరశ్రమ, కొన్ని ప్రయాణములందు కార్య విఘాతములు, శ్రమతో కార్యనిర్వాహణ, వాహన సేవ.

8. శుక్ర : (మిత్రతార) సుఖ వస్తువులపై ఇష్టత, కుటుంబ సౌఖ్యము, స్త్రీలతో ఆనందోత్సవములు, విలాస వస్తు సందర్శన, వస్తువాహనాదులు కొనుగోలు చేయుట, మిత్రులను కలుసుకొనుట, వృత్తియందు స్త్రీలతో వైరములు, శుభమూలక చర్చలు, ఋణములు తొలగుట.

9. కుజ : (పరమమిత్రతార) ధనప్రయత్నములు,వ్యాపార, వృత్తియందు చర్చలు, ధనప్రాప్తి, ఎరుపు వస్తువులందు శ్రద్ధ, కఠిన వాదములు, శరీర చికిత్సలు కలుగును. పశువులు కొనుటకు, అమ్ముటకు, ప్రయాణములు చేయుట, ఆత్మస్తుతి, పరనింద.

ప్రతి దిన హోరా చక్రము

	పగటి కాల హోరలు												రాత్రి కాల హోరలు											
	6	7	8	9	10	11	12	1	2	3	4	5	6	7	8	9	10	11	12	1	2	3	4	5
ఆది	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ
సోమ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు
మంగ	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర
బుధ	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని
గురు	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి
శుక్ర	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర
శని	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ

1. రవి : రాజకీయ వ్యవహారములు, అధికార దర్శనమునకు, సన్మానములకు, నోట్లు, దస్తావేజులు వ్రాయుటకు, క్రయ విక్రయాదులకు, ఉద్యోగ ప్రయత్నములకు, అప్లికేషనులు వ్రాయుటకు, దావా అపీల్ చేయుటకు, ప్లీడర్లను, వైద్యులను కలుసుకొనుటకు, చట్ట వ్యవహారాలకు మంచిది.

2. చంద్ర : ఉద్యోగములో ప్రవేశం, వ్యవసాయం, తోటపనులు, పెద్దలను దర్శించుట, స్త్రీలను కలియుట, గృహసంబంధ పనులు, నూతులు, చెఱువులు త్రవ్వుటకు, నూతనాభరణములు, వెండి పాత్రలు వాడుకొనుట, భుజించుట, తెలుపు వస్తు వ్యాపారములకు, స్థల మార్పులకు మంచిది.

3. కుజ : సాహస కార్యములకు, కృషికి, అగ్ని సంబంధమగు పనులు చేయుటకు, సైన్యములో చేరుటకు, పొయ్యి వేయుటకు, గ్యాస్ స్టౌ, ఫ్రిజ్, మిక్సీ, గ్రైండర్ వాడుటకు మంచిది.

4. బుధ : వ్యాపారమునకు సంబంధించిన పనులు, శుభ ప్రయత్నములు, నూతన కట్టుబడులకు, సమస్త వ్రాత పనులు, ప్రయాణమునకు, జ్యోతిష, శిల్ప, గణితములు నేర్చుకొనుటకు, రాయబారము సలుపుటకు, స్వర్ణ, వస్త్ర వ్యాపార విషయములకు మంచిది.

5. గురు : ఔషధ సేవకు, బాకీలు వసూళ్ళకు, లాటరీలు వేయుట, నూతన వస్తు వస్త్రాదులు ధరించుట, ఉద్యోగం, పిల్లలను ఉయ్యాలలో వేయుట, నూతన గ్రంథ పఠనము, వివాహ ప్రసంగములకు, అన్నిరకములైన శుభకార్యములకు, ధనము బ్యాంకులలో నిల్వ చేయుటకు మంచిది.

6. శుక్ర: స్త్రీ -పురుషుల సమాగమం, శుభప్రయత్నములు, స్త్రీలతో ప్రసంగము, నూతన వస్తు వస్త్రధారణ, ప్రయాణం, ఔషధసేవ, అలంకారములు చేయించుట. నిశ్చయ తాంబూలములకు, తీర్థయాత్రలు చేయుటకు, అధికారులను కలుసుకొనుటకు, నూతన వాహనములు ఉపయోగించుటకు అన్నిటికి శుభం.

7. శని : సేవకావృత్తికి, ఇనుము, మినుములు, నూనె, తారు, కీలు, చేపలు, ఆయిల్స్, పాతయినుము వ్యాపారములకు, భూమి వ్యవహారములందు మంచిది. సేవకావృత్తియందు ప్రవేశించుటకు మంచిది.

శ్రీ శోభన సంవత్సర మాసాధిపతుల నిర్ణయము

మాసములు	జన్మ నక్షత్రములు / ఆరంభ నక్షత్రం	మాసారంభం (నుండి)	మాసాంతము (వరకు)	అశ్విని మఘ మూల	భరణి పుబ్బ పూ.షా.	కృత్తిక ఉత్తర ఉ.షా.	రోహిణి హస్త శ్రవణం	మృగశీర్ష చిత్రా ధనిష్ఠ	ఆర్ద్రా స్వాతి శతభిష	పునర్వసు విశాఖ పూ.భా.	పుష్యమి అనూరాధ ఉ.భా.	ఆశ్రేష జ్యేష్ఠ రేవతి
చైత్రం	ఉత్తరప్రోష్ఠపదా	22-Mar-23	20-Apr-23	బుధ	గురు	చంద్ర	శుక్ర	రవి	రాహు	కేతు	శని	కుజ
వైశాఖం	అశ్వినీ	21-Apr-23	19-May-23	శని	కుజ	బుధ	గురు	చంద్ర	శుక్ర	రవి	రాహు	కేతు
జ్యేష్ఠం	కృత్తికా	20-May-23	18-Jun-23	రాహు	కేతు	శని	కుజ	బుధ	గురు	చంద్ర	శుక్ర	రవి
ఆషాఢం	మృగశీర్షమ్	19-Jun-23	17-Jul-23	శుక్ర	రవి	రాహు	కేతు	శని	కుజ	బుధ	గురు	చంద్ర
అధిక శ్రావణం	పునర్వసుః	18-Jul-23	16-Aug-23	గురు	చంద్ర	శుక్ర	రవి	రాహు	కేతు	శని	కుజ	బుధ
నిజ శ్రావణం	ఆశ్రేషా	17-Aug-23	15-Sep-23	కుజ	బుధ	గురు	చంద్ర	శుక్ర	రవి	రాహు	కేతు	శని
భాద్రపదం	ఉత్తరఫల్గునీ	16-Sep-23	14-Oct-23	రాహు	కేతు	శని	కుజ	బుధ	గురు	చంద్ర	శుక్ర	రవి
ఆశ్వయుజం	చిత్రా	15-Oct-23	13-Nov-23	శుక్ర	రవి	రాహు	కేతు	శని	కుజ	బుధ	గురు	చంద్ర
కార్తికం	విశాఖా	14-Nov-23	12-Dec-23	గురు	చంద్ర	శుక్ర	రవి	రాహు	కేతు	శని	కుజ	బుధ
మార్గశీర్షం	జ్యేష్ఠా	13-Dec-23	11-Jan-24	కుజ	బుధ	గురు	చంద్ర	శుక్ర	రవి	రాహు	కేతు	శని
పౌషం	పూర్వాషాఢా	12-Jan-24	9-Feb-24	కేతు	శని	కుజ	బుధ	గురు	చంద్ర	శుక్ర	రవి	రాహు
మాఘం	శ్రవిష్ఠా	10-Feb-24	10-Mar-24	శుక్ర	రవి	రాహు	కేతు	శని	కుజ	బుధ	గురు	చంద్ర
ఫాల్గుణం	పూర్వప్రోష్ఠపదా	11-Mar-24	8-Apr-24	గురు	చంద్ర	శుక్ర	రవి	రాహు	కేతు	శని	కుజ	బుధ

చంద్ర, శుక్ర, బుధ, గురు మాసాధిపతులు శుభఫలితమును, రవి,రాహు, కేతు, శని, కుజ మాసాధిపతులు అశుభఫలితమును కలుగజేయును. దేవతా ఆరాధన వలన అనుకూల ఫలితములు కలుగును.

శ్రీ శోభన సంవత్సర నిర్ణయ పీఠిక

శ్లో॥ అబ్దాదౌ బంధుసంయుక్తో మంగళస్నాన మాచరేత్ !
వస్త్రా రాభరణైర్దేహమలంకృత్య తతశ్శుచిః !!
విఘ్నేశం భారతీన్ ఖేటాన్ దైవజ్ఞ మభిపూజ్యచ !
సంవత్సర ఫలం సమ్యక్ఛ్రుత్వా విప్రాన్ సమర్చయేత్ !!
యద్వర్షాదౌ నింబకుసుమం శర్కరామ్లఘృతైర్యుతం !
భక్షితం పూర్వయామేన తద్వర్షం సౌఖ్యదాయకమ్ !!

అథ సృష్ట్యాది విచారః

స్వస్తిశ్రీ సూర్య సిద్ధాన్తానుసారేణ సకల శ్రౌత స్మార్త నిత్య కామ్య కర్మ అనుష్ఠాన సకల వ్యవహార సమస్త జగదుత్పత్తి స్థితి లయకారణ హేతు భూతస్య। శ్రీ మహావిష్ణోర్దివ్య నాభి కమల సముద్భూతస్య చతుర్ముఖ బ్రహ్మణః పరమాయుః వర్షశతం తత్రార్థం గతం, ద్వితీయ పరార్థే, శ్రీమత్ శ్వేత వరాహ కల్పే, ప్రథమ మాసే, ప్రథమ పక్షే, ప్రథమ దివసే, ద్వితీయ యామే, సూర్యోదయాది తృతీయ ముహూర్తే, త్రయోదశ ఘటికాయాం ద్విచాత్వారింశత్ విఘటికో పరియాతాః।

కార్తికశుక్లనవమ్యాం సౌమ్యే ప్రథమప్రహరే శ్రవణనక్షత్రే వృద్ధియోగే కృతయుగోత్పత్తిః। తత్ర పాపం ౦, పుణ్యం ౨౦। వైశాఖశుక్లతృతీయాయాం చంద్రే ద్వితీయప్రహరే రోహిణీనక్షత్రే శోభనయోగే త్రేతాయుగోత్పత్తిః। తత్ర పాపం ౫, పుణ్యం ౧౫। మాఘకృష్ణామావాస్యాయాం శుక్రే తృతీయప్రహరే ధనిష్ఠానక్షత్రే వరీయాన్‌యోగే ద్వాపరోత్పత్తిః। తత్ర పాపం ౧౦, పుణ్యం ౧౦। భాద్రపదకృష్ణత్రయోదశ్యాం రవౌ నిశీథే కృత్తికానక్షత్రే వ్యతీపాతయోగే కలియుగోత్పత్తిః। తత్ర పాపం ౧౫, పుణ్యం ౫।

అబ్ద నిరూపణమ్

సృష్ట్యాదిగతసౌరాబ్దాః	**1955885124**
వర్తమాన కలియుగ గతాబ్దాః	**5124**
శాలీవాహన శకగతాబ్దాః	**1945**
శ్రీమత్ శంకరాచార్య అవతారగతాబ్దాః	**2532**
శ్రీకంచి కామకోటి పీఠ సంస్థాపన గతాబ్దాః	**2505** (482 bc లో స్థాపన)
ప్రభవాది గతాబ్దాః	**37**

అథాస్మిన్ దేశలోక వ్యవహారార్థం చాంద్రమానాబ్దో గ్రాహ్యః, చాంద్రమానేన చైత్ర శుక్ల ౧ దివి 22-03-2023 సౌమ్యవార ప్రభృతి శ్రీ "**శోభన**" నామ సంవత్సరః ॥ శ్రీశైలస్య దక్షిణదేశే సౌరమానాబ్దో గ్రాహ్యః । సౌరమానేన చైత్ర కృష్ణ ౯ దివి 14-04-2023 భృగు వార ప్రభృతి పునః రవి మేష సంక్రమణ పర్యన్తం శ్రీ "**శోభన**" నామ సంవత్సరః. వింధ్యస్య ఉత్తరదేశే బార్హస్పత్య మానాబ్దోగ్రాహ్యః, బార్హస్పత్యమానేన శ్రీ"**పింగళ**"నామ సంవత్సరః. సర్వత్ర ఫలదర్శనార్థం గురూదయాబ్దో గ్రాహ్యః, సర్వత్ర గురూదయవశాత్ "**ఆశ్వయుజాబ్దః**"॥

తత్ర విశ్వేదేవతాధిపత్య అష్టమ యుగం వర్తమానం, అస్మిన్ మహాయుగే సంవత్సర పరివత్సర, ఇదావత్సర, అనువత్సర, ఇద్వత్సరాణాం మధ్యే **సూర్య** దేవతాకం **"పరివత్సర"** నామక సమస్త కళ్యాణ భాజనస్య శ్రీ "**శోభన**" నామ సంవత్సరః.

శ్రీ శోభన సంవత్సర ఫలితాంశ నిరూపణమ్

చం గు ర బు	శు రా		కు
శ	వర్షలగ్నం 21-Mar-23		
	రా.10-53		
	లగ్నం	కే	

వర్షలగ్నం వృశ్చికం - కుజుడు.

గు	ర రా బు	శు	కు
శ	జగల్లగ్నం 14-Apr-23		
చం	మ.2-59		లగ్నం
		కే	

జగల్లగ్నం సింహం - సూర్యుడు.

శ		బు గు రా	ర
	సాయన ఆర్ద్రా 28-May-23		శు
	ఉ.11-06		కు లగ్నం
	కే		చం

సాయన ఆర్ద్రా సింహలగ్నం.

	గు రా	బు	ర
శ	నిరయన ఆర్ద్రా 22-Jun-23		చం శు కు
	సా.5-49		
	లగ్నం	కే	

నిరయన ఆర్ద్రా వృశ్చికలగ్నం.

श्री कल्याणगुणावहं रिपुहरं दुस्स्वप्नदोषापहं ।
गङ्गास्नानविशेषपुण्यफलदं गोदानतुल्यं नृणाम् ।
आयुर्वृद्धिदमुत्तमं शुभयुतं सन्तानसम्पत्प्रदं ।
नानाकर्मसुसाधनं समुचितं पञ्चाङ्गमाकर्ण्यताम् ॥

సహోజసం శోభకృతం నృణామిష్టదమాశ్రయే ।
శిభికా వాహనారూఢం వామరద్వభుపాణికం ॥
" అగ్నిశ్చ జాతవేదాశ్చ సహోజా అజిరప్రభుః "
ఆంధ్రదేశేషు సర్వేషు ఫలమార్ద్రాదిజం భవేత్ ।

శోభతే ఇతి శోభనా ॥

శుభములను, క్షేమములను, మంచిని కలిగించునది శోభన సంవత్సరము.

శ్రీ **"శోభన"** నామ సంవత్సరమునకు అధిదేవత లోకమునందు అందరి ఈతిబాధలను తొలగించి శుభములచేకూరువిధముగా ఇంద్ర, వరుణ, కుబేరాది దేవతా పరివేష్ఠితమైన శిబికమను పల్లకీలో సంతోషముగా లోకోపకరమైన చర్చలు జరిపి శుభములను, క్షేమములను అందించు సహోజసుడు అను నామధేయము కలిగిన అగ్ని భగవానుడు. ఈ **"శోభన"** నామ సంవత్సరం శ్రావణం అధికమాసముతో కలిపి 13 మాసములతో 384 రోజులతో విరాజిల్లుతున్నది.

ఈ సంవత్సరమున నృపాధిపత్యం, రసాధిపత్యం **బుధునకు**, మంత్రిత్వం **శుక్రునకు**, సేన, అర్ఘ, మేఘ, దైవజ్ఞత్వములు **గురునకు**, సస్యాధిపత్యము **చంద్రునకు**, నీరసాధిపత్యము **సూర్యునకు**, ధాన్యాధిపత్యం **శనికి**, పశుపాలకాధిపత్యం **బలరామకృష్ణులకి** కల్గినవి. నక్షత్రచక్రమునకు **తటాక స్థానము** కలిగినది. (కుజునికి ఎటువంటి ఆధిపత్యము రాలేదు.)

ఈ సంవత్సరమున గ్రహాధిపత్యములను, వర్షలగ్న, జగల్లగ్నములను, సాయన ఆర్ద్రా ప్రవేశం, నిరయన ఆర్ద్రా ప్రవేశ సమయ లగ్నములను పరిశీలించగా అధికారములకై స్నేహములు పెరుగుట, ఆధ్యాత్మిక దైవ కార్యక్రమములు విరివిగా జరుగుట, స్వపక్ష విరోధములు బయటపడుట, విలాసవంతమైన పనులకై ధనము ఖర్చుచేయుట, నూతన వ్యాపారములు వృద్ధిచెందుట, విద్యా, పరిశోధన, వైద్య, నిర్మాణ, గణిత, వ్యవసాయదారులకు అనుకూల సమయము ఏర్పడుట, భూసంబంధమన

విషయములలో ఇబ్బందులు ఏర్పడుట, చిన్నతరహా పరిశ్రమలు వృద్ధి చెందుట, తూర్పు ప్రాంతములో ఆర్థిక పరమైన మోసములు బయటపడుట, ఉత్తరదేశమున, దక్షిణ దేశమున సస్య అనుకూలత, నూతన ప్రాజెక్టులు ఆరంభించుట, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వముల మధ్య అనుకూలత తగ్గుట, తలపెట్టిన పనులు పునర్విమర్శకు వచ్చుట, ప్రజానుకూలతకై చేయు ప్రయత్నములు ఫలించుట, నీటి వనరులు పుష్కలముగా వృద్ధిచెందుట, గణితజ్ఞులకు, నిర్మాణరంగము వారికి, మధ్యవర్తులకు, స్త్రీలకు మంచి గుర్తింపులు వచ్చుట, ధాన్యములకు ధరలు సరసమగుట, పాడిపంటలు వృద్ధిచెందుట, పూర్వ విధానములకు గుర్తింపు లభించుట జరుగును.

వ్యవసాయములకు అనుకూలమైన వర్షములు కురియుట, పాడిపంటలు వృద్ధిచెందుట, పశుసంపద వృద్ధిచెందుట, చైత్రాదిమాసత్రయమున ధాన్యాదుల ధరలు అనుకూలమగుట, రాజకీయపరమైన ఇబ్బందులు పెరుగుట, పాలకులకు సమస్యలు అనేకమగుట, కొన్నిచోట్ల శతృత్వపరమైన ఇబ్బందులు, మతవాదములు, సమ్మెలు పెరుగుట,ఆషాఢమున స్వల్పవృష్టి, శ్రావణమాసమున అనుకూల వర్షములు, భాద్రపదమున వర్షములు బాగుగా కురియుట, జలాశయములు వృద్ధిచెందుట, ఆశ్వీయుజమున కళాకారులకు, గణితజ్ఞులకు, నిర్మాణ రంగం వారికి గుర్తింపులు వచ్చుట, కార్తికమాసపంచకమున రాజకీయ మార్పులు వచ్చుట, ప్రజానుకూలమైన పనులు జరుగుట, ధాన్యాదుల ధరలలో హెచ్చుతగ్గులు వచ్చుట స్త్రీలకు మంచి గుర్తింపులు వచ్చుట, ఖగోళ పరిశోధనలు ఫలించుట, దేశ ఖ్యాతి వృద్ధిచెందుట జరుగును.

తేదీ. 04-05-23 వైశాఖ శు.౧౪ గురు. రా.తె. 3-30 నుండి 29-05-23 జ్యేష్ఠ శు.౯ సోమ. ఉ. 8-18 వరకూ **వాస్తుకర్తరి.**

చైత్ర శు.౭ మంగళ. 28-3-23 ఉ. 9-00 నుండి వైశాఖ శు .౬ బుధ. 26-4-23 రా. 1-49 వరకూ **గురుమౌఢ్యమి.**

అధిక శ్రావణ కృ.౮ మంగళ. 8-8-23 మ. 1-52 నుండి నిజ శ్రావణ శు.౨ శుక్ర. 18-8-23 రా. 7-21 వరకూ **శుక్రమౌఢ్యమి.**

ఈ సంవత్సరం వైశాఖ శు.౨ శని. 22-04-23 నుండి శ్రీసార్ధత్రికోటి తీర్థరాజ సహిత **గంగా నదికి** పుష్కర ప్రారంభము జరుగును.

తేదీ. 28-10-23 ఆశ్వయుజ పౌర్ణిమ రోజున అర్ధరాత్రి అశ్వినీ నక్షత్రములో **పాక్షిక చంద్రగ్రహణము** కలదు.

ఈ సంవత్సరమునందు పూర్వసస్యములలో ఫలపుష్పాదులు బాగుగా పండును, నల్లనిభూములు బాగుగా ఫలించుట, అపరధాన్యములు, నల్లనిధాన్యములు, ఆవాలు, నువ్వులు, సూక్ష్మ ధాన్యములు, మినుములు, వేరుశనగ, కందులు, మినుములు, పెసలు, ఉలవలు, ధాన్యం, అవిసెలు బాగుగా ఫలించుట, రసవస్తువులు, పాదరసం, చెరుకు, మద్యం, రసాయనిక పదార్థములకు, యంత్రపరికరములకు ధరలు పెరుగును.

ఈ సం॥ 3 తూముల వర్షము, 4 తూముల గాలి 12 వీసముల పంటతో దేశము క్షేమారోగ్యములతో సుభిక్షముగా ఉండును.

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం న్యాయేన మార్గేన మహీం మహీశాః ।
గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం లోకాస్సమస్తా స్సుఖినో భవంతు ॥
॥ సర్వేషాం సమస్త సన్మంగళాని భవంతు శ్రీ శుభమస్తు ॥

అబ్ద ఫల నిరూపణమ్

శ్రీ శోభన నామ సంవత్సర ఫలమ్

శ్లో॥ శోభనే వత్సరే సర్వసస్యానామతివృద్ధయః !
నృపాణాం స్నేహమన్యోన్యం ప్రజానాం చ పరస్పరం !!

శ్రీ శోభన సంవత్సరంలో మంచి వర్షములు, ఆరోగ్యము, సంపద, పాడిపంటలు బాగుగా వృద్ధిచెందును, లోకములో యాగములు ఉత్సవములు బాగుగా జరుగుట, రాజులు నూతన స్నేహములు పెంచుకొనుట, ప్రజలతో మైత్రి వృద్ధికై మంచి ప్రయత్నములు చేయుట జరుగును.

వత్సరారంభ సౌమ్య వార ఫలమ్

శ్లో॥ బుధస్య రాజ్యే సజలం మహీతలం గృహే గృహే తూర్య వివాహమంగళం !
ప్రకుర్వతే దానదయాం జనోపి స్వస్థం సుభిక్షం ధనధాన్య సంకులమ్ !!

బుధవారము వత్సరము ఆరంభమగుట వలన లోకములో మంగళకార్యములు బాగుగా జరుగుట, దానధర్మములు చేయుట యందు ప్రజలు ఇష్టత కలిగి ఉండుట, సువృష్టి తో జలాశయములు కళకలలాడుట, ధన ధాన్య సంపదలు వృద్ధిచెందుట జరుగును.

గురూదయ వశాత్ ఆశ్వయుజాబ్ద ఫలమ్

శ్లో॥ అబ్దేప్యాశ్వయుజేవృత్తే సుఖినస్సర్వజంతవః !
మధ్యమం పూర్వ సస్యంచ సంపూర్ణం అపరం ఫలమ్ !!

ఆశ్వయుజాబ్దమున క్షేమారోగ్యములతో అందరూ సుఖించెదరు, పూర్వసస్యములు సామాన్యముగా ఫలించుట, అపరసస్యములు బాగుగా ఫలించి లాభములు చేకూరుట జరుగును.

బార్హస్పత్యమానేన శ్రీ పింగళ నామ సంవత్సర ఫలమ్

శ్లో॥ పింగళాబ్దేత్వీతిభీతిః మధ్యసస్యార్ఘ వృష్టయః !
రాజానో విక్రమాక్రాన్తా భుజన్తే శత్రుమేదినీ !!

పింగళ నామ సంవత్సరములో సస్యములు మధ్యమముగా ఫలించుట, ఆహారధాన్యముల ధరలలో మార్పులు వచ్చుట, రాజులు శత్రువులను ఎదురుకొనుటకు ఉపాయములు, స్నేహములు, ధైర్యసాహసములను ప్రకటించెదరు.

పంచవర్షాత్మకమగు వైదిక ప్రతిపాదిత యుగచక్రము లో విశ్వేదేవతాధిపత్యమైన 8వ యుగము (చక్రము) నందు సూర్యుడు అధిపతి అయిన **పరివత్సర** నామక **శోభన వత్సర** ప్రీతికై సూర్య నారాయణమూర్తిని ఆరాధించుట, దేవాలయాదులలో యజ్ఞయాగాదులు, అరుణపారాయణలు, సూర్యనమస్కారములు, రామాయణ, భాగవత పారాయణలు చేయుట, బ్రాహ్మణులను పూజించుట, దక్షిణసహితంగా పురాణములను దానము చేయుట, ధాన్యము, బంగారం, రత్నములు, కెంపులు, గోవులు దానముచేయుట, దేవాలయములను నిర్మించుట, పోషించుట, అన్నదానములు, వస్త్రదానములు చేయుట, వైద్య పరమైన సహాయములు చేయుట, వృక్షములను పెంచుట, **వేదపాఠశాలలను, ఖగోళ పాఠశాలలను నిర్మించుట, వైదిక, ఖగోళ, జ్యౌతిష బోధనలు చేయుట, జ్యౌతిష వైద్య విద్యను అభివృద్ధిచేయుట, గురువులను, దైవజ్ఞులను, ఖగోళ పండితులను సత్కరించుటచే** శుభములు చేకూరును.

ఆకాశస్థ గ్రహ మంత్రి పరిషత్ నిర్ణయః

రాజ్ఞః	రాష్ట్రాధిపః	శుభాధిపః	**బుధః**
మంత్రిః	దేశోద్యోగాధిపః	అశ్వాధిపః	**శుక్రః**
	పురోహితః	గజాధిపః	**సోమః**
అర్ఘాధిపః	పశూనామధిపః		**గురుః**
సస్యాధిపః	దేవాదయాధిపః		**సోమః**
సేనాధిపః	పురుషాధిపః		**గురుః**
	పరీక్షకః	గ్రామనాయకః	**రవిః**
రసాధిపః	వస్త్రాధిపః		**బుధః**
	గ్రామపాలకః	రత్నాధిపః	**శుక్రః**
ధాన్యాధిపః	వృక్షాధిపః		**శనిః**
నీరసాధిపః	జంగమాధిపః		**రవిః**
	గణకః	సర్పాధిపః	**కుజః**
	దైవజ్ఞః	మృగాధిపః	**గురుః**
మేఘాధిపః	స్త్రీణామధిపః		**గురుః**
		వర్షాధిపః	**శనిః**
		తటాకాధిపః	**సోమః**

నాయక, ఉపనాయకులు 32 మందిలో 23 మంది శుభులు, 9 మంది అశుభులు. శుభాధిపత్యం అధికంగా ఉన్నది.

క్రూరగ్రహం క్రూర ఫలమ్ । శుభగ్రహం శుభఫలమ్ ॥

(అర్ధరాత్రమతిక్రాన్తా భవంత్యుత్తరవారపాః)

సంవత్సరాది ఫల శ్రవణ మాహాత్మ్యమ్

శ్లో॥ రాజ్యం స్యాదచలం నృపశ్రవణతో మంత్రీ శ్రవాత్ కౌశలమ్ ।
ధాన్యేశాద్ విమలా స్థిరా చ సురసా వాణీ భవేన్మేఘపాత్ ।
ధర్మే బుద్ధిరధిష్ఠితా రసపతేర్దీర్ఘాయుషత్వం భవేత్ ।
సస్యేశాద్ విమలా మతిః శుభకరీ రాజా బలిః శ్రూయతామ్ ॥

దేశ ఫల నిర్ణయమ్

శ్లో॥ కాంభోజ కాశ్మీర కళింగ దేశే రాజ్ఞ ఫలం ।
బాహ్లిక మాళవేషు మంత్ర్యుద్భవం ।
పౌండ్ర విధర్భదేశే సస్యాధినాథస్య ఫలంతు శిష్టం ।
చీనాంగ వంగదేశేషు రసాధిఫలం జగుః ।
గౌడమాగధ దేశేషు నీరసాధిపతేః ఫలం ।
ఆంధ్రదేశేషు సర్వేషు ఫలమార్ద్రాదిజం భవేత్ ।
మేషరాశిఫలం మత్స్యే గౌడే శేషంతు సర్వతః ।
పురోహితోద్భవం వంగేష్వంగేషు చ పరిక్షకమ్ ।
కైరాతదేశే గణకాత్ కృకరే గ్రామపాలకమ్ ।
దైవజ్ఞాద్బర్బరేదేశే కాశ్మీరే మేషసంక్రమాత్ ॥
సంవత్సరఫలంశృత్వా యస్సాంవత్సరికోత్తమమ్ ।
సంతోషయతి తేనైవ తోషితాస్సకలా గ్రహాః ॥

రాజ్ఞః బుధస్య ఫలమ్ – డోలా వాహన ఫలమ్

శ్లో॥ బుధేఽబ్దనాథేత్వ పరంచ సస్యం శ్రేష్ఠం చ వృద్ధిః లిపి లేఖకానాం !
ప్రభూతవాయుర్భువి మధ్యవృష్టిః గదాహతః ప్రోద్ధత రాజకోపః !!

బుధుడు రాజు అగుటచే అపర సస్యములు బాగుగా ఫలించి లాభములు చేకూరును, పూర్వ సస్యములు సామాన్యముగా ఫలించుట, పురాతన శాస్త్ర పరిశీలకులకు, శాసన అనేషకులకు, సాహిత్య, కళారంగము వారికి, కవులకు, పండితులకు, గణితజ్ఞులకు, జ్యోతిష పండితులకు గుర్తింపులు వచ్చుట, రాజకీయ ఒడిదుడుకులు ఏర్పడుట ఇబ్బందులు ఏర్పడుట, నర్తనశాలలకు, చిత్రపరిశ్రమలకు అభివృద్ధి కలుగుట, వడ్డీవ్యాపారములు, పన్నుశాతములు పెరుగుట జరుగును.

మంత్రిణః శుక్రస్య ఫలమ్

శ్లో॥ భృగుసుతే నను మంత్రిపదం గతే శలభమూషక సూకర మాహిషైః !
భవతి ధాన్య సమర్ఘతయా భయం జనపదేషు జలం సరితోఽధికమ్ !!

శుక్రుడు మంత్రి అగుటచే పంటలకు మూషికాది కీటక బాధలు అధికమగుట, ధాన్యములకు ధరలు సరసమగుట,వర్షముల వలన లోకమున జలముతో నదులు, చెరువులు నిండుట, పర్వత ప్రాంత, నదీతీర వాసులకు ఇబ్బందులు వచ్చుట జరుగును.

సేనాధిపతేః గురోః ఫలమ్

శ్లో॥ సురగురౌ గఢసేనయశోభితా నరవరా నరపాః కరపాలితాః !
గిరిషు వై నగరేషు సమం సుఖం సుఖమతి ద్విజశస్త్రవతాం విశాం !!

గురుడు సేనాధిపతి అగుటచే న్యాయవ్యవస్థ పై ప్రజలకు విశ్వాసము ఏర్పడుట, వాయుపూరితమైన వర్షములు కురియుట, సమ్మెలు జరుగుట, రాజకీయ స్నేహములు ప్రబలుట, లోకమున జనులు ధనధాన్య పాడిపంటలచే వృద్ధిచెందుట జరుగును.

సస్యాధిపతేః చంద్రస్య ఫలమ్

శ్లో॥ జలధాన్యాని సర్వాణి స్థలధాన్యాని యానిచ !
వృక్షజాతి స్సుఫలితా చంద్రే సస్యాధిపేసతి !!

పూర్వసస్యాధిపతి చంద్రుడు అగుటచే జలధాన్యములు, స్థలధాన్యములు, మాగాణి, మెట్ట పంటలు బాగుగా ఫలించుట, వృక్షములు, ఫలములు బాగుగా ఫలించుట, గోధుమలు, ధాన్యము, జొన్నలు, చెరుకు, లవణం, తమలపాకులు, నారింజ, మామిడి, సపోట, పనస ఫలములు బాగుగా ఫలించుట జరుగును.

ధాన్యాధిపతేః శనేః ఫలమ్

శ్లో॥ కృష్ణధాన్యాని సర్వాణి సూక్ష్మధాన్యాని యానిచ !
కృష్ణభూమి స్సుఫలితా ధాన్యాధీశే శనైశ్చరే !!

ధాన్యాధిపతి శని అగుటచే నల్లనిభూములు బాగుగా ఫలించుట, అపర ధాన్యములు బాగుగా ఫలించుట, నల్లనిధాన్యములు, సూక్ష్మ ధాన్యములు, ఆవాలు, నువ్వులు, మినుములు, అవిసెలు, ఔషధ పదార్థములు, పశుసంపద బాగుగా ఫలించుట, రసాయనిక పదార్థములకు, యంత్రపరికరములకు ధరలు పెరుగుట జరుగును.

అర్ఘాధిపతేః గురోః ఫలమ్

శ్లో॥ సువృష్టిభిర్ధాన్యధనైర్విరాజితా భూమిర్మహాయజ్ఞపరైర్మహీసురైః !
నిత్యోత్సవైర్మంగళతూర్యనిస్వనైః అర్ఘాధిపే దేవగురౌచ శశ్వత్ !!

గురుడు ఆర్ఘాధిపతి అగుటచే సువృష్టి చే పాడిపంటలు ధనధాన్యములు వృద్ధిచెందుట, లోకమున యజ్ఞయాగాది క్రతువులు, ఉత్సవములు విరివిగా జరుగుట, శుభకార్యక్రమములు బాగుగా జరుగును.

మేఘాధిపతేః గురోః ఫలమ్

శ్లో॥ సస్యార్ఘవృద్ధిభిస్తుష్టా భవేద్ధాత్రీ నిరంతరం !
వీతరోగ భయాస్సర్వే మేఘాధీశే బృహస్పతౌ !!

మేఘాధిపతి గురుడు అగుటచే ధరలలో మార్పులు ఏర్పడుట, మంచి వర్షములు కురియుట, పాడిపంటలు ధనధాన్యములు వృద్ధిచెందుట ప్రజలలో రోగభయములు తొలగి సుఖమును పొందుట, మైత్రీ భావనలు పెరుగుట, ఆకాశములో పరివేషాది వింతలు జరుగును.

రసాధిపతేః బుధస్య ఫలమ్

శ్లో॥ శశితనయే రసనాథే పిప్పలీ శుంఠీ చ హింగూ ల శూనాని !
ఘృత తైలాద్యపి నిఖిలం దుర్లభమిక్షూద్భవం సకలం !!

రసాధిపతి బుధుడు అగుటచే సొంఠి, అల్లం, వెల్లులి, ఉల్లి, నెయ్యి, కొబ్బరి, వేరుశనగ, ఆముదము, అవిసెనూనె, చెరుకు, తేనె, బెల్లం, పంచదార మొదలగు వస్తువులకు ధరలు పెరుగుట, మత్స్య పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు బాగుగా ఫలించుట జరుగును.

నీరసాధిపతేః సూర్యస్య ఫలమ్

శ్లో॥ మణిరత్న గంధ నివహాస్తామ్ర స్వర్ణాది ధాతవోఽ నర్ఘాః !
దివసకరే నీరసపే రాష్ట్ర క్షోభశ్చ జనవినాశస్స్యాత్ !!

నీరసాధిపతి సూర్యుడు అగుటచే బంగారం, రత్నములు, మణులు, చందనము, రాగి, కర్పూరం ధరలు పెరుగుట, యంత్రములకు గుర్తింపు వచ్చుట, మతవాదములు ప్రబలుట జరుగును.

దైవజ్ఞః గురోః ఫలమ్

శ్లో॥ మంత్రయుక్తా స్సదావిప్రాః నీతియుక్తా నరాధిపాః !
దైవజ్ఞాబుద్ధికుశలా దైవజ్ఞే దేవమంత్రిణి !!

దైవజ్ఞుడు గురుడు అగుటచే దైవజ్ఞులు బుద్ధికుశలతతో బాగుగా శాస్త్రచర్చలు చేయుట, రాజుల సహకారముచే లోకోపకారమైన ఖగోళ పరిశీలనలు దైవజ్ఞులు చేయుట, ఖగోళపరిశోధనలు ఫలించుట, దైవజ్ఞులకు మంచి సత్కారములు లభించుట జరుగును.

పశుపాలకస్య బలరామకృష్ణస్య ఫలమ్

శ్లో॥ సువృష్టిః సర్వదేశేషు సర్వసస్య సమృద్ధయః !
మధ్యదేశే సుభిక్షంస్యాద్రామేతు పశునాయకే !!
గోష్ఠాద్బహిః ప్రాపణంతు శ్రీకృష్ణేన కృతం తదా !!

పశుపాలకుడు బలరాముడు, గోష్ఠప్రాపక,బహిష్కర్త శ్రీకృష్ణుడు అగుటచే దేశమంతయూ సుభిక్షము, అనుకూలమైన వర్షములు కురియుట, పాడిపంటలు బాగుగా పండుట, స్వదేశ, విదేశ పశుసంపద బాగుగా వృద్ధిచెందుట జరుగును.

ఆఢకాది నిర్ణయః

విస్తారం సప్తతిశ్చైవ శతయోజనమున్నతం ఆఢకస్య ప్రమాణంతు దేవమానేన గణ్యతే అష్టభాగస్సముద్రేషు పర్వతేషు తథానవ త్రయోభాగా భువిప్రోక్తాస్త్వేవం వర్షతి చత్రిథా

సముద్రమందు 8భాగలు, పర్వత ప్రాంతములందు 9 భాగలు, **భూమియందు 3 భాగములు వర్షము కురియును. 4తూములు గాలి, 3తూముల వర్షము** అగుటచే వాయుపూరిత వర్షములు ఉండును.

మేఘాది నిర్ణయః

నవమేఘపక్షంలో **వరుణమేఘం** అగుటచే మంచి వర్షములు.

చతుర్మేఘపక్షంలో **ఆవర్తమేఘం** అగుటచే తూర్పు గాలితో కూడిన వర్షములు.

వివహ అను వాయువు అగుటచే ఖండవృష్టి

అచలా అను విద్యుత్ అగుటచే సానుకూల వర్షములు.

నీచ అను గర్జితం అగుటచే ఆకాశమున ఉరుములు అధికం

క్షార సముద్రం అగుటచే పరివేషములు ఏర్పడుట, వాయుపూరిత వర్షములు.

భూవాహకుడు పద్మకుడు సాహిత్యము, కళలకు మంచిగుర్తింపులు వచ్చుట, పాడిపంటలు వృద్ధిచెందుట జరుగును.

రోహిణీ వాసం తటాకస్థానం పొందుటచే సస్యవృద్ధి, పాడిపంటలు, ధనధాన్య వృద్ధి కలుగును.

అధికశ్రావణ ఫలమ్

పాపబుద్ధిరతాలోకా రాజానః క్రూరశాసనః అధిక శ్రావణమాసము వచ్చుట వలన పాపకార్యములు పెరుగుట, ప్రజలకు భయాందోళనలు పెరుగుట, పాలకులకు ప్రతికూల ఫలితములు కలుగును.

కర్తరీ మౌఢ్య పుష్కర వివరణ

కర్తరీ నిర్ణయమ్

వైశాఖ శుక్ల.చతుర్దశీ తత్కాల పౌర్ణమాసీ గురువారం రాత్రి తెల్లవారితే శుక్రవారము దివి.04-05-23 న రా.తె.3-30,(౫౪-౨౨) లకు కర్తరీ ప్రారంభమ్.

జ్యేష్ఠ శుక్ల.నవమీ సోమవారం దివి.29-05-23 న ఉ.08-18 (౬-౪౦)లకు కర్తరీ సమాప్తమ్.

గురు మౌఢ్య నిర్ణయమ్

చైత్ర శుక్ల.సప్తమీ మంగళవారం దివి.28-03-2023 ఉ.09-00 (౬-౮) లకు పశ్చాదస్తమిత గురుమౌఢ్యమి ప్రారంభమ్.

వైశాఖ శుక్ల.షష్ఠీ తత్కాల శుక్ల.సప్తమీ బుధవారం దివి.26-04-23 రా.01-49 (౫౦-౦౦) లకు ప్రాగుదయ గురుమౌఢ్యమి సమాప్తమ్.

శుక్ర మౌఢ్య నిర్ణయమ్

అధిక శ్రావణ కృష్ణ.అష్టమీ మంగళవారం దివి.8-8-23 మ.01-52 (౧౯-౫౮) లకు పశ్చాదస్తమిత శుక్రమౌఢ్యమి ప్రారంభమ్.

నిజ శ్రావణ శుక్ల.ద్వితీయా శుక్రవారం దివి.18-8-23 రా.07-21 (౩౩-౩౪) లకు ప్రాగుదయ శుక్ర మౌఢ్యమి సమాప్తమ్.

పుష్కర నిర్ణయమ్

వైశాఖ శుక్ల.ప్రథమా తత్కాల శుక్ల.ద్వితీయా శుక్రవారం దివి.21-04-23 న రా.తె.05-15 (౫౮-౨౬) లకు గురువు మేషరాశిలో ప్రవేశిస్తున్నాడు. దివి.22-04-23 శనివారం నుండి శ్రీసార్ధత్రికోటి తీర్థరాజ సహిత **గంగా** నదికి పుష్కర ప్రారంభము జరుగును.

మేష సంక్రమణ కాల ఫలమ్

స్వస్తిశ్రీ శోభన సం॥ చైత్ర మాస కృష్ణ.౯ శ్రవణ నక్షత్ర, సాధ్యయోగ, గర కరణ యుక్త సింహ లగ్నములో దివి. 14-ఏప్రిల్-23 శుక్రవారం (౨౨-౩౮) **మ.2-59 ని.లకు శ్రీ సూర్య భగవానుడు మేష రాశిలో ప్రవేశించుచున్నాడు. (మధ్యాహ్నము నుండీ పుణ్యకాలం).**

కృష్ణ నవమీ	- కలహం	శుక్రవారం	- సస్యవృద్ధిః
శ్రవణ నక్షత్రం	- కీర్తివృద్ధిః	సాధ్య యోగం	- సస్యవృద్ధిః
గర కరణం	- సుభిక్షం	సింహ లగ్నం	- పశువృద్ధిః
అపరాహ్ణకాలం	- రాజభీతి	నక్షత్ర మండలం	- ధనధాన్యవృద్ధిః

ఆర్ద్రా ప్రవేశ కాలఫలమ్

స్వస్తిశ్రీ శోభన సం॥ ఆషాఢ శుక్ల.౪ తత్కాల శుక్ల.౫ ఆశ్రేషా నక్షత్ర, హర్షణ యోగ, బవ కరణ యుక్త వృశ్చిక లగ్నములో దివి. 22-జూన్-23 గురువారం (౩౦-౨౪) **సా.5-49.ని.లకు శ్రీ సూర్య భగవానుడు ఆర్ద్రా నక్షత్రములో ప్రవేశించుచున్నాడు.**

శుక్ల పంచమీ	- సుభిక్షం	గురువారం	- సస్యవృద్ధిః
ఆశ్రేషా	- చోరభయమ్	హర్షణ యోగం	- సౌఖ్యం
బవ కరణం	- శుభం	వృశ్చిక లగ్నం	- అధికారభయం
సాయం	- అర్ఘవృద్ధిః	నక్షత్ర మండలం	- వృష్టిః

మకర సంక్రమణ కాల ఫలమ్



స్వస్తిశ్రీ శోభన సం॥ పౌష మాస శుక్ల.౩ తత్కాల శుక్ల.౪ శతభిషక్ నక్షత్ర, వరీయాన్ యోగ, విష్టి కరణ యుక్త వృశ్చిక లగ్నములో దివి. 14-01-24 ఆదివారం (౫౦-౧) **రా.02-43.లకు....**

శ్రీ సూర్య భగవానుడు అశ్వ వాహనారూఢుడై మకర రాశిలో ప్రవేశించుచున్నాడు.

(అనేకమంది మహర్షులు భద్ర కరణమునకు అశ్వవాహనాన్నే ప్రతిపాదించారు)

15-01-2024 న ఉదయాది మధ్యాహ్న పర్యన్తం సంక్రమణ పుణ్యకాలం.

(రాత్రౌ త్రిభాగం కుర్వీత ద్వౌభాగౌ పూర్వవాసరే, శేషభాగం పరదినే వారనాథో లిఖేత్ క్రమాత్)

ఫలం :- మకరసంక్రమణ పురుషుడు ధ్వాంక్ష నామధేయుడగుటచే వ్యాపారస్థులకు అనుకూలం, చందనోదకముచే స్నానం చేయుట వలన సుభిక్షము, నిత్యావసర సరుకులకు ధరలు సరసమగును.

ఫలం :- కృష్ణవర్ణ వస్త్రధారణచే రాజపీడ, అధికారమునకై పోటీలు పెరుగుట, జవాదీలేపనం,గరకమాల ధారణ, స్వర్ణహార ధారణ,కాంస్య పాత్రలోచిత్రాన్న భక్షణం, బిల్వఫలధారణ, అశ్వవాహనారూఢుడై బల్లెమును ఆయుధం ధరించి జీర్ణఛత్ర ధారణతో ధనుర్ధారియై అర్కపుష్పశోభతో ఆలోచనాపరుడై ఈశాన్య దిశా ప్రయాణంచేయుచున్నారు.

అధికార పరమైన ఇబ్బందులు వాటిల్లుట, సుగంధ ద్రవ్యములకు, జలసంబంధమైన వస్తువులకు ధరలు పెరుగుట, అనుకూల వృష్టితో ప్రజలు సుఖించుట, ఈశాన్య దేశస్థులకు ఇబ్బందులు కలుగుట, వేరుశనగ, కందులు, మినుములు, గోధుమలు, పెసలు, ఉలవలు, ధాన్యం, అనుకూలించుట, రసవస్తువులు, పాదరసం, చెరుకు, మద్యం, రసాయనిక పదార్థములకు ధరలు పెరుగుట జరుగును.

కార్తెల వివరణ

14-Apr	శుక్ర	అశ్వినీంగర్కః **మ.02-59**	**శ్రవణః**	౪.మేక	వృష్టి.
28-Apr	శుక్ర	భరణీంగర్కః **ఉ.06-40**	**పుష్యః**	౭.గాడిద	అల్పవృష్టి.
11-May	గురు	కృత్తికాంగర్కః **రా.12-53**	**శ్రవణః**	౨.నక్క	సువృష్టి.
25-May	గురు	రోహిణీంగర్కః **రా.08-59**	**ఆశ్రేషా**	౬.నెమలి	సామాన్యం.
8-Jun	గురు	మృగశీర్షంగర్కః **సా.6-54**	**శ్రవణః**	౯.గుఱ్ఱం	పర్వతవృష్టి.
22-Jun	గురు	ఆర్ద్రాంగర్కః **సా.05-49**	**ఆశ్రేషా**	౪.మేక	వృష్టి.
6-Jul	గురు	పునర్వసుంగర్కః **సా.5-27**	**శ్రవిష్ఠా**	౮.ఏనుగు	సుభిక్షం.
20-Jul	గురు	పుష్యంగర్కః **సా.04-56**	**మఘూ**	౩.కప్ప	సువృష్టి.
3-Aug	గురు	ఆశ్రేషాంగర్కః **మ.03-52**	**శతభి**	౭.గాడిద	అల్పవృష్టి.
17-Aug	గురు	మఘాంగర్కః **మ.01-32**	**మఘూ**	౧.ఎలుక	వృష్టి.
31-Aug	గురు	పూ.ఫంగర్కః **ఉ.09-32**	**శతభి**	౫.దున్న	అల్పవృష్టి.
13-Sep	బుధ	ఉ.ఫంగర్కః **రా.తె.03-26**	**పూ.ఫ**	౯.గుఱ్ఱం	పర్వతవృష్టి.
27-Sep	బుధ	హస్తంగర్కః **సా.06-55**	**శతభి**	౩.కప్ప	సువృష్టి.
11-Oct	బుధ	చిత్రాంగర్కః **ఉ.07-59**	**మఘూ**	౬.నెమలి	సామాన్యం.
24-Oct	మంగ	స్వాతీంగర్కః **సా.06-26**	**శతభి**	౧.ఎలుక	వృష్టి.
6-Nov	సోమ	విశాఖాంగర్కః **రా.02-40**	**మఘూ**	౪.మేక	వృష్టి.
20-Nov	సోమ	అనూరాధాంగర్కః **ఉ.08-38**	**శ్రవిష్ఠా**	౭.గాడిద	అల్పవృష్టి.
3-Dec	ఆది	జ్యేష్ఠాంగర్కః **మ.01-01**	**ఆశ్రేషా**	౧.ఎలుక	వృష్టి.
16-Dec	శని	మూలాంగర్కః **మ.03-58**	**శ్రవణః**	౪.మేక	వృష్టి.

గ్రహణ నిర్ణయమ్

ఈ సంవత్సరం గ్రహణములు......

1. దివి.**20-04-2023** సంపూర్ణ సూర్యగ్రహణం.

భారతదేశములో కనిపించదు.

2. దివి.**14-10-23** కంకణాకార సూర్యగ్రహణం.

భారతదేశములో కనిపించదు.

3. దివి.**05-05-2023** ప్రతిచ్ఛాయ చంద్రగ్రహణం.

4. దివి.**24-03-2024** ప్రతిచ్ఛాయ చంద్రగ్రహణం.

ప్రతిచ్ఛాయ గ్రహణం లేదా కాన్తిమాలిన్య గ్రహణమని పేరు, ఛాయా గ్రహణములకే నియమములు కానీ ఇట్టి ప్రచ్ఛాయ గ్రహణములకు నియమము పాటించవలసిన అవరసము లేదు..

భారతదేశములో కనిపించని గ్రహణములకు అలాగే ప్రతిచ్ఛాయా గ్రహణములకు గ్రహణ పుణ్యకాలములు ఉండవు.

కనుక ఎలాంటి గ్రహణ నియమములు, గ్రహణ స్నాన, దాన, తర్పణాదులు ఆచరణ అవసరం లేదు.

5. దివి.**28-10-2023** పాక్షిక చంద్రగ్రహణం.

భారతదేశములో కనిపిస్తుంది. దక్షిణ ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, యూరోప్, ఆఫ్రికా, పసిఫిక్ మహాసముద్రం, ఆసియా ఖండ ప్రాంతాలలో గ్రహణము కనిపిస్తుంది.

రాహుగ్రస్త పాక్షిక చంద్రగ్రహణ నిర్ణయమ్

స్వస్తిశ్రీ శోభన సంవత్సర ఆశ్వయుజ పౌర్ణమాసి శనివారం రాత్రి తెల్లవారితే ఆదివారము దివి.**28-10-2023** న అశ్వినీ నక్షత్రం మేషరాశిలో రాహుగ్రస్త పాక్షిక చంద్రగ్రహణం.

చంద్రగ్రహణ స్పర్శ కాలం - రా. **01-05** ని.లకు
చంద్రగ్రహణ మధ్య కాలం - రా. **01-44** ని.లకు
చంద్రగ్రహణ మోక్ష కాలం - రా. **02-23** ని.లకు

చంద్రగ్రహణ ఆద్యన్త పుణ్యకాలము 1గంట 17 నిమిషముల 53 సెకన్లు

చంద్రగ్రహేతు ప్రహారత్రయమ్ అను ధర్మశాస్త్ర వచనముల రీత్యా గ్రహణమునకు ముందు 3 ప్రహారములు అనగా ముందు 9 గంటలు వేధ కనుక సాయంత్రము 4 లోపుగా శ్రాద్ధాదులు ఆచరించ వలయును, భోజనాదులు చేయవలయును.

బాలవృద్ధాతుర విషయేతు సార్ధప్రహరాత్మకో ముహూర్త త్రయాత్మకో వా వేధః అను ధర్మశాస్త్ర వచనముల రీత్యా బాల, వృద్ధ రోగ పరమైన వారికి గ్రహణానికి ముందు 3 ముహూర్తములు మాత్రమే వేధ (పాఠాంతరములో 1యామము అని కలదు.) కనుక రాత్రి 10 లోపు ఆహారాదులు తీసుకోవచ్చును....

గ్రహణే భగవత్సేవా సర్వాऽశుభ వినాశినీ అను ఆగమ శాస్త్ర ప్రమాణముల వలన గ్రహణకాలములో మూలమూర్తికి అభిషేకము చేయాలని ఉన్నది కానీ దేవాలయాదులు మూయాలని ధర్మశాస్త్రములలో లేదు. (కారణాగమం, వైఖానసాగమం, శ్రీప్రశ్న సంహిత, శివరహస్యం, రుద్రయామిళం.ఇంకనూ అనేక ధర్మశాస్త్రాదులలో గ్రహణకాలములో మూలమూర్తిని అభిషేకించాలని కలదు).

గ్రహణ ఫలమ్

యస్య త్రిజన్మ నక్షత్రే గ్రస్యతే శశి భాస్కరౌ ! తజ్జాతానాం భవేత్పీడా యేజనాః శాంతివర్జితాః! జన్మ సప్త అష్టరిఫాంక దశమస్థే నిశాకరే ! దృష్టోరిష్టః ప్రదోరాహుః జన్మాఋక్షే నిధనేపిచ !

అశ్వినీ, మఘా,మూలా నక్షత్రముల వారు, మేష రాశి వారు, తుల, కన్య,వృషభ, మీన, కర్కటక రాశుల వారు మరునాడు గ్రహణశాన్తి చేసుకోవలయును. గ్రహణశాంతి చేసుకోలేనివారు

ఇంద్రోనలో దండధరశ్చ ఋక్షః ప్రచేతసో వాయుకుబేర ఈశాః ।
మజ్జన్మ ఋక్షే మమ రాశి సంస్థే సోమోపరాగం శమయంతు సర్వే ॥

అను శ్లోకాన్ని చదువుకుని అశ్వత్థ వృక్షాన్ని దర్శించినచో దోషప్రభావము ఉండదు.

దక్షిణాయనము, శరదృతువు, ఆశ్వీయుజ మాసము మేషరాశి శనివారము రోజున గ్రహణముసంభవించుటచే బ్రాహ్మణులకు, రాజులకు, పాలకులకు, ప్రముఖస్త్రీలకు, ఉత్తరాది వాసులకు నష్టము వాటిల్లుట, సస్యము అనుకూలించుట, ధరలలో మార్పులు వచ్చుట, మతవాదములు, వర్గపోరులు పెరుగుట, అగ్ని, భయములు కలుగుట, ప్రముఖమంత్రులకు, నటులకు, నాట్యశాస్త్రీయపండితులకు, క్రీడాకారులకు, నదీతీరవాసులకు మారకభయములుకలుగుట, చోరత్వములు పెరుగుట, ధననష్టములు జరుగుట, రస, ధాతువులకు, భోజన పదార్థములకు, వస్త్రములకు ధరలధికమగుట, సాహిత్య రంగమునకు, కళలకు మంచి గుర్తింపులు వచ్చుట జరుగును.

శుభకృత్ సంవత్సర వర్ష ధాన్యాదుల నిర్ణయము

5 వర్షం	11 తన్నాశం	19 సత్యం	9 ఫలనిష్పత్తి	2 తన్నాశం	4 వజ్రవృద్ధి	4 కోద్రవవృద్ధి	8 పైశూన్య
11 ధాన్యం	13 మూషకోద్భవం	5 అసత్యం	8 ఉత్సాహం	3 మృగవృద్ధి	5 వైఢూర్యవృద్ధి	10 ప్రియంగవవృద్ధి	12 క్రోధం
5 శీతం	7 తన్నాశం	7 విశ్వాసం	**9 జ్ఞానం**	2 తన్నాశం	1 గోమేధికవృద్ధి	12 యవవృద్ధి	8 జ్ఞానం
13 తృణం	11 సర్పవృద్ధి	9 అవిశ్వాసం	1 అజ్ఞానం	2 ఖగవృద్ధి	1 పుష్యరాగవృద్ధి	6 శ్యామావృద్ధి	10 అజ్ఞానం
17 ఉష్ణం	9 తన్నాశం	11 దయ	7 కపటం	4 తన్నాశం	1 ఇన్ద్రనీలవృద్ధి	14 రాజమాషవృద్ధి	10 భుక్తి
13 మరుతం	19 కామం	13 నిర్దయ	15 నిష్కపటం	2 అశ్వవృద్ధి	1 ప్రవాళవృద్ధి	16 నీవారవృద్ధి	6 ధ్యానం
15 ప్రజావృద్ధి	7 లోభం	15 న్యాయం	9 ధార్మికం	2 తన్నాశం	1 మౌక్తికవృద్ధి	12 శింబుధాన్యవృద్ధి	**5 అండజవృద్ధి**
15 తన్నాశం	7 మోహం	17 అన్యాయం	3 అధార్మికం	5 గజవృద్ధి	1 ఇతరరత్నవృద్ధి	**25 పనసవృద్ధి**	11 తన్నాశం
11 రాజత్వం	3 మదం	**6 సస్యవృద్ధి**	**10 గో వృద్ధి**	1 తన్నాశం	**0 సువర్ణవృద్ధి**	1 నారికేళవృద్ధి	5 స్వేదజవృద్ధి
5 ఉగ్రం	13 మాత్సర్యం	5 తన్నాశం	4 తన్నాశం	2 ఉష్ట్రవృద్ధి	6 రజితవృద్ధి	19 మాతువృద్ధి	13 తన్నాశం
5 పుణ్యం	3 సుఖం	6 పశువృద్ధి	1 సస్యకీటవృద్ధి	2 తన్నాశం	0 తామ్రవృద్ధి	16 జంబీరవృద్ధి	17 ఉద్భీజవృద్ధి
5 పాపం	7 దుఃఖం	7 తన్నాశం	1 తన్నాశం	3 విప్రవృద్ధి	8 కాంస్యవృద్ధి	10 ఖర్జూరవృద్ధి	13 తన్నాశం
17 వ్యాధి	9 భోగం	7 శుకవృద్ధి	4 శరభవృద్ధి	2 తన్నాశం	12 లోహవృద్ధి	19 రంభాఫలవృద్ధి	15 జరాయుజవృద్ధి
19 ఉపశమనం	9 విడంబం	7 తన్నాశం	10 తన్నాశం	5 క్షత్రియవృద్ధి	8 అయస్కాంతవృద్ధి	7 చూతఫలవృద్ధి	15 తన్నాశం
9 ఆచారం	7 మనోవేదన	8 ధృమవృద్ధి	1 మశకవృద్ధి	4 తన్నాశం	10 త్రపువృద్ధి	19 కపిత్థవృద్ధి	11 స్థావరవృద్ధి
9 అనాచారం	3 ద్వేషం	8 తన్నాశం	7 తన్నాశం	4 వైశ్యవృద్ధి	10 సీసవృద్ధి	25 తింత్రిణీవృద్ధి	5 తన్నాశం
7 జననం	15 ప్రతిష్ఠ	**4 క్షుధ**	4 మత్కుణవృద్ధి	1 తన్నాశం	6 రసవృద్ధి	1 ధాత్రీవృద్ధి	5 జంగమవృద్ధి
7 మరణం	9 అప్రతిష్ఠ	7 తృష్ణ	7 తన్నాశం	5 శూద్రవృద్ధి	**4 వ్రీహివృద్ధి**	**7 అతివృష్టి**	5 తన్నాశం
13 దేశోపప్లవం	19 ద్యూతం	10 నిద్ర	10 వృశ్చికవృద్ధి	3 తన్నాశం	16 శాలివృద్ధి	3 అనావృష్టి	**17 విద్యుత్తు**
11 దేశస్వాస్థ్యం	11 మత్తత	10 ఆలస్యం	10 తన్నాశం	4 మ్లేచ్ఛవృద్ధి	12 కుళుత్థవృద్ధి	3 మూషికవృద్ధి	7 శిలాపాతం
3 చోరభయం	19 పురుషోత్పత్తి	9 ఉద్యోగం	13 వ్యాఘ్రవృద్ధి	4 తన్నాశం	6 తిలవృద్ధి	17 శలభవృద్ధి	6 గర్జితం
9 తన్నాశం	9 స్త్రీ ఉత్పత్తి	10 శాంతం	10 తన్నాశం	3 సంకరవృద్ధి	4 మాషవృద్ధి	3 శుకవృద్ధి	
15 అగ్నిభయం	15 ధాతువాదం	9 క్రోధం	**1 పక్షివృద్ధి**	1 తన్నాశం	2 ముద్గవృద్ధి	13 స్వచక్రవృద్ధి	
5 శాంతి	3 భయం	5 డంబం	1 తన్నాశం	3 నవరత్నవృద్ధి	12 సర్షపవృద్ధి	17 పరచక్రవృద్ధి	
15 మృగవృద్ధి	7 శౌర్యం	4 మిత్రభేదం	1 ధేనువృద్ధి	5 తన్నాశం	14 చణకవృద్ధి	**0 స్వప్న**	
13 మృగ దుర్భిక్షం	11 దుష్టనిగ్రహం	10 ఇష్టత	2 తన్నాశం	2 మరకతవృద్ధి	14 ఆఢకవృద్ధి	6 సుషుప్తి	
17 కీటకభయం	15 శిష్టపాలనం	7 రసనిష్పత్తి	2 మహిషవృద్ధి	3 మాణిక్యవృద్ధి	12 గోధుమవృద్ధి	0 జాగ్రత	

మాసాదిగా వ్రతోపవాస పర్వ నిర్ణయము

శోభన వర్షము - చైత్ర మాసము

MARCH-2023

22. వసన్తనవరాత్రారమ్భః, **యుగాదిః**
23. ఆన్దోలన తృతీయా, చన్ద్రదర్శనమ్.
24. గౌరీ తృతీయా, మన్వాదిః.
25. కృత్తికా వ్రతమ్, భరణీ యమార్చనా.
26. కూర్మకల్పాదిః, లక్ష్మీపంచమీ, మత్స్యజయన్తీ.
27. షష్ఠీ వ్రతమ్, సోమమృగశీర్ష పుణ్యకాలః.
28. పశ్చాదస్తమితగురుః ఉ.09-00.
29. అశోకాష్టమీ, భవాన్యుత్పత్తిః, బుధాష్టమీ.
30. **శ్రీరామనవమీ, శ్రీరామ జయన్తీ.**
31. ధర్మరాజ దశమీ

APRIL-2023

1. స్మార్తకామదాఏకాదశీ, శ్రీకృష్ణడోలోత్సవః.
2. వైష్ణవ కామదా ఏకాదశీ.
3. సోమ ప్రదోష వ్రతమ్.
5. మదన చతుర్దశీ, మన్వాదిః.
6. చైత్ర పూర్ణిమా, చిత్రగుప్త వ్రతమ్. **శ్రీహనూమత్ విజయోత్సవమ్.**
9. సంకటహర చతుర్థీ వ్రతమ్.
14. శ్రవణ వ్రతమ్, **సౌర వత్సరాదిః,** మేషే ఉచ్చస్థోర్కః మ.02-59.
16. సర్వేషాం వరూథినీ ఏకాదశీ.
17. సోమ ప్రదోష వ్రతమ్.
18. మాసశివరాత్రిః, రమణ మహర్షి ఆరాధనా.
19. గంగాస్నానమ్, సర్వేషాం చైత్ర అమావాస్యా.
20. వృషభాయనమ్ మ.01-43.

శోభన వర్షము - వైశాఖ మాసము

21. చన్ద్ర దర్శనమ్, వైశాఖమాస ఆరమ్భః, మేషే గురుః రా.తె.05-15.
22. **చన్దన పూజా,** పరశురామ జయన్తీ, **గంగానది ఆది పుష్కర ఆరమ్భః,** త్రేతాయుగాదిః, కృత్తికా వ్రతమ్, శ్యామా శాస్త్రీ జయన్తీ,
23. **అక్షయ్య తృతీయా,** బగలాముఖీ జయన్తీ.
25. షష్ఠీ వ్రతమ్, లావణ్య గౌరీవ్రతమ్, **జగద్గురు శ్రీ శంకరాచార్య మహాస్వామీనాం జయన్తీ.**
26. ప్రాగుదయ గురుః రా.01-49.

MAY-2023

1. బుధ జయన్తీ, సర్వేషాం మోహినీ ఏకాదశీ, శ్రీ కాంచీ ౧ జగద్గురు శ్రీ ఆదిశంకర భగవత్పాద ఆరాధనా.
2. పరశురామ ద్వాదశీ, రుక్మిణీ ద్వాదశీ.
3. ప్రదోష వ్రతమ్.
4. **నృశింహ జయన్తీ.**
5. **కర్తరీ ప్రవేశః,** అన్నమాచార్య జయన్తీ, అర్ధనారీశ్వర వ్రతమ్, పూర్ణిమా స్నానమ్, బుద్ధపౌర్ణిమా. **శ్రీ కాంచీ కామకోటి సర్వజ్ఞ పీఠ ప్రతిష్ఠాపన జయన్తీ.**
6. **చాంద్రమానేన పరమాచార్య జయన్తీ.**
8. సంకటహర చతుర్థీ వ్రతమ్, పార్థివ కల్పాదిః.
12. శ్రవణ వ్రతమ్.
14. **శ్రీ హనుమజ్జయన్తీ,**
15. సర్వేషాం ఏకాదశీ, వృషభే శత్రుస్థో రవిః ఉ.11-45.
17. మాసశివరాత్రిః, ప్రదోష వ్రతమ్,
19. కృత్తికా వ్రతమ్, సర్వేషాం అమావాస్యా, వైశాఖ స్నానపూర్తిః, శని జయన్తీ, శుక మహర్షి జయన్తీ,

శోభన వర్షము - జ్యేష్ఠ మాసము

20. కరవీర వ్రతమ్, పున్నాగ గౌరీ వ్రతమ్.
21. చన్ద్ర దర్శనమ్, బుద్ధ జయన్తీ. మిథునాయనమ్ మ.12-39.
25. ఆరణ్య గౌరీ వ్రతమ్, గురుపుష్య పుణ్యకాలః.
28. ధూమావతీ జయన్తీ, జ్యేష్ఠాష్టమీ.
29. **అగ్నినక్షత్ర సమాపనమ్, కర్తరీత్యాగః,** బ్రహ్మాణీ పూజా.
30. గంగావతరణమ్, దశపాపహరా దశమీ.
31. సర్వేషాం పాణ్డవ నిర్జలా ఏకాదశీ,

JUNE-2023

1. ప్రదోష వ్రతమ్, రామలక్ష్మణ ద్వాదశీ,
3. మన్వాదిః, వృషభపూజా, ఏరువాక పూర్ణిమా, పూర్ణిమాపక్ష వటసావిత్రీవ్రతమ్, **శ్రీ కాంచీజగద్గురు శ్రీచన్ద్రశేఖరేన్ద్ర సరస్వతీ మహాస్వామీనాం జయన్తీ.**
7. సంకటహర చతుర్థీ వ్రతమ్.
8. శ్రవణ వ్రతమ్
11. వినాయకాష్టమీ, శీతలాష్టమీ,
13. భౌమాశ్వినీ పుణ్యకాలః,
14. సర్వేషాం యోగినీ ఏకాదశీ
15. కృత్తికా వ్రతమ్, ప్రదోష వ్రతమ్, కూర్మ జయన్తీ, మిథునే సమస్థోర్కః సా.06-16,
16. మాసశివరాత్రిః, అనధ్యయన చతుష్టయమ్.
17. సర్వేషాం అమావాస్యా, వటసావిత్రీవ్రతమ్,

శోభన వర్షము - ఆషాఢ మాసము

19. చన్ద్ర దర్శనమ్, వారాహీ నవరాత్ర ఆరమ్భః.
20. అమృతలక్ష్మీ వ్రతమ్, జగన్నాథ రథయాత్రా.
21. **కర్కాటకాయనమ్ రా.08-28, దక్షిణాయనపుణ్యకాలః, దక్షిణాయనారమ్భః.**
23. స్కన్ద పంచమీ, శమీ గౌరీ వ్రతమ్,
24. కుమార షష్ఠీ వ్రతమ్.
25. వైవస్వత సప్తమీ, విజయా భానుసప్తమీ.
27. ఉపేన్ద్ర నవమీ.
28. ఆశాదశమీ, సుదర్శనజయన్తీ, మన్వాదిః.
29. **సర్వేషాం శయన ఏకాదశీ.**
30. వాసుదేవ ద్వాదశీ, శాకవ్రత ఆరమ్భః.

JULY-2023

1. శని ప్రదోష వ్రతమ్,
2. జ్యేష్ఠాభిషేకః, పవిత్ర చతుర్దశీ.
3. **గురుపూర్ణిమా, యతీనాం చాతుర్మాస్యవ్రత ఆరమ్భః,** వ్యాసపూజా, మన్వాదిః, కోకిల వ్రతమ్.
4. అశూన్యశయన వ్రతమ్.
5. అష్టనాగపూజా, శ్రవణ వ్రతమ్,
6. సంకటహర చతుర్థీ వ్రతమ్.
9. భానుసప్తమీ, చాముణ్డేశ్వరీ జయన్తీ,
11. భౌమాశ్వినీ పుణ్యకాలః,
13. కృత్తికా వ్రతమ్, సర్వేషాం ఏకాదశీ.
14. పాపనాశినీ మహాద్వాదశీ అలభ్యమ్, వైదిక భిక్షావందనమ్,
15. మాసశివరాత్రిః, శని ప్రదోష వ్రతమ్.
16. కర్కటకే మిత్రస్థో రవిః రా.తె.05-07.
17. **చుక్కల అమావాస్యా,** సోమవతీ అమావాస్యా, నదీరజోదోషః.

శోభన వర్షము - అధిక శ్రావణ మాసము

19. చన్ద్ర దర్శనమ్
23. షష్ఠీ వ్రతమ్, సింహాయనమ్ ఉ.07-20.
29. మత్రయ పద్మినీ ఏకాదశీ.
30. ప్రదోష వ్రతమ్.

AUGUST-2023

1. పూర్ణిమా వ్రతమ్.
2. శ్రవణ వ్రతమ్.
3. **జగద్గురు శ్రీజయేన్ద్ర సరస్వతీ మహాస్వామీనాం జయన్తీ.**
4. సంకటహర చతుర్థీ వ్రతమ్,
8. **పశ్చాదస్తమిత శుక్రః మ.01-52.**
9. కృత్తికా వ్రతమ్,
12. మత్రయ పరమా ఏకాదశీ,
13. ప్రదోష వ్రతమ్,
14. మాసశివరాత్రిః, అనధ్యయన చతుష్టయమ్.
15. కృష్ణాంగారక చతుర్దశీ పుణ్యకాలః, యమతర్పణమ్.

శోభన వర్షము - నిజ శ్రావణ మాసము

17. సింహే స్వక్షేత్రేర్కః మ.01-32, చన్ద్ర దర్శనమ్,
18. **ప్రాగుదయ శుక్రః రా.07-21.**
19. స్వర్ణగౌరీవ్రతమ్.
20. ఆదిత్యహస్తపుణ్యకాలః, నాగచతుర్థీ,
21. గరుడ పంచమీ, నాగ పంచమీ.
22. సూర్యషష్ఠీవ్రతమ్,
23. కన్యాయనమ్ మ.02-31.
25. వరలక్ష్మీ వ్రతమ్,
26. వేద-దధి వ్రతారమ్భః,
27. సర్వేషాం పవిత్రోపాన ఏకాదశీ,
28. దామోదర ద్వాదశీ, సోమప్రదోష వ్రతమ్.
29. **ఋగ్వేద ఉపాకర్మ,** అనంగ త్రయోదశీ, శ్రవణ వ్రతమ్, ఓణమ్.
30. **యజుర్వేద ఉపాకర్మ, రక్షాబన్ధనమ్,** వరాహ జయన్తీ, హయగ్రీవ జయన్తీ.
31. **గాయత్రీ జయన్తీ,** సంస్కృత దివసః.

SEPTEMBER-2023

1. అశూన్యశయనవ్రతమ్.
3. మహా సంకటహర చతుర్థీవ్రతమ్,
4. రక్షా పంచమీ.
5. కృత్తికా వ్రతమ్.
6. **స్మార్తానాం శ్రీకృష్ణ జన్మాష్టమీ,** శ్రీ జయన్తీ.
7. **వైష్ణవానాం శ్రీకృష్ణాష్టమీ,** మన్వాదిః.
10. రవిపుష్యయోగ పుణ్యకాలః, సర్వేషాం ఏకాదశీ.
11. పక్షవర్ధినీ మహాద్వాదశీ, రోహిణీ ద్వాదశీ.
12. ప్రదోష వ్రతమ్,
13. అఘోర చతుర్దశీ, మాసశివరాత్రిః.
14. వృషభపూజా, దర్భ సంగ్రహః.

శోభన వర్షము - భాద్రపద మాసము

16. చన్ద్రదర్శనమ్, సామవేద ఉపాకర్మ.
17. కన్యాయాం రవిః మ.01-30, ఆదిత్యహస్త పుణ్యకాలః.

19. **శ్రీ సిద్ధివినాయక చతుర్థీ,** అంగారక చతుర్థీ.
20. ఋషిపంచమీవ్రతమ్, బుధానురాధా పుణ్యకాలః.
21. షష్ఠీదేవీ-షష్ఠీవ్రతమ్, సూర్యషష్ఠీ,
22. అముక్తాభరణ సప్తమీ, అనన్తఫల సప్తమీ,
23. **తులాయనమ్ మ.12-20,విషుపుణ్యకాలః.**
25. సోమశ్రావణీ పుణ్యకాలః, స్మార్తానాం ఏకాదశీ.
26. అనన్త ద్వాదశీ, శ్రవణ వ్రతమ్, వామన జయన్తీ, మాధ్వ వైష్ణవ పరివర్తినీ ఏకాదశీ, శ్రవణద్వాదశీ.
27. గో త్రిరాత్రి వ్రతమ్, ప్రదోష వ్రతమ్,
28. అనన్త చతుర్దశీ, అనన్త పద్మనాభవ్రతమ్.
29. **విశ్వరూపయాత్రా,** మహాలయపక్ష ఆరమ్భః.

OCTOBER-2023

1. **ఉండ్రాళ్లతద్ది**
2. భరణీ మహాలయమ్, సంకటహర చతుర్థీ వ్రతమ్.
3. అంగారక చతుర్థీ, కృత్తికా వ్రతమ్, నాగ పూజా.
4. మహావ్యతీపాత శ్రాద్ధమ్,
6. మధ్యాష్టమీ.
7. అశోకాష్టమీ వ్రత ఆరమ్భః.
8. పుష్యార్కయోగమ్.
10. మతత్రయ ఇన్దిరా ఏకాదశీ,
11. **యతీనాం మహాలయమ్**
12. ప్రదోషవ్రతమ్, మాసశివరాత్రిః, యుగాదిః.
13. విషశస్త్రహత జనానాం మహాలయమ్.
14. **సర్వేషాం మహాలయ అమావాస్యా.**

శోభన వర్షము - ఆశ్వయుజ మాసము

15. **శరన్నవరాత్ర ఆరమ్భః,** దౌహిత్ర ప్రతిపత్.
16. చన్ద్రదర్శనమ్,
17. తులాయాం నీచే రవిః రా.01-29.
18. బుధానురాధా పుణ్యకాలః.
19. లలితా పంచమీ.
20. షష్ఠీ వ్రతమ్, సరస్వతీ ఆవాహనమ్,
21. పత్రికా ప్రవేశ పూజా, శుభ సప్తమీ,
22. **దుర్గాష్టమీ,** భద్రకాళీ పూజా.
23. **మహానవమీ,** సరస్వతీపూజా, సోమశ్రావణీ పుణ్యకాలః, శ్రవణవ్రతమ్, మన్వాదిః, వృశ్చికాయనమ్ రా.9-50.
24. **ఆయుధపూజా, దశహరా, విజయదశమీ, యుద్ధదేవతా ఆరాధనా, శమీపూజా.**
25. మతత్రయ పాపాంకుశా ఏకాదశీ.
26. ప్రదోష వ్రతమ్,
28. **రాహుగ్రస్త పాక్షిక చన్ద్ర గ్రహణమ్.**
30. కృత్తికా వ్రతమ్.
31. **చన్ద్రోదయ గౌరీ వ్రతమ్, అట్లతద్ది.**

NOVEMBER-2023

1. సంకటహర చతుర్థీ వ్రతమ్,
5. కాలాష్టమీ, రవిపుష్యయోగ పుణ్యకాలః.
9. మతత్రయ ఏకాదశీ, గోవత్సద్వాదశీ.
10. **ధన్వన్తరి జయన్తీ, ధనత్రయోదశీ,** యమదీపత్రయోదశీ, ప్రదోష వ్రతమ్, వ్యాఘ్ర ద్వాదశీ.
11. **అస్మిన్నపరరాత్రే తైలాభ్యంగః,** గోత్రిరాత్రివ్రతమ్, మాసశివరాత్రిః, అనధ్యయన చతుష్టయమ్,
12. **దీపోత్సవచతుర్దశీ, యమతర్పణమ్, నరక చతుర్దశీ, ప్రేతచతుర్దశీ, దీపావళీ,లక్ష్మీ కుబేర పూజా, బోధాయన అమావాస్యా.**
13. **కేదారగౌరీవ్రతమ్,** సోమవతీ అమావాస్యా.

శోభన వర్షము - కార్తిక మాసము

14. **కార్తికస్నానఆరమ్భః,** చన్ద్రదర్శనమ్, బలిపాడ్యమీ, ఆకాశదీప ఆరమ్భః,
15. యమద్వితీయా, భగినీహస్త భోజనమ్,
16. నాగచతుర్థీ, వృశ్చికే మిత్రస్థో రవిః రా.01-19.
17. వల్మీకపూజా, దేవసేనా పంచమీ,
18. సర్పపూజా, స్కన్దషష్ఠీ వ్రతమ్,
19. సావిత్ర్య కల్పాదిః, శ్రవణ వ్రతమ్.
22. ధనురాయనమ్ రా.07-32.
23. సర్వేషాం ఏకాదశీ,
24. ప్రదోష వ్రతమ్, తులసీ వివాహః,మన్వాదిః.
25. వైకుణ్ఠ చతుర్దశీ, భరణీ దీపమ్,
26. **సర్వాలయ దీపమ్, తిరువణ్ణామలై దీపమ్, త్రిపురోత్సవః, కార్తికపూర్ణిమా,** కృత్తికావ్రతమ్.
27. పూర్ణిమా స్నానమ్, పూర్ణిమా వ్రతమ్,మన్వాదిః.
30. సంకటహర చతుర్థీ వ్రతమ్.

DECEMBER-2023

5. కాలభైరవాష్టమీ, మహాదేవాష్టమీ.
9. మతత్రయ ఉత్పన్నా ఏకాదశీ.
10. ప్రదోష వ్రతమ్,
11. మాసశివరాత్రిః.

శోభన వర్షము - మార్గశీర్ష మాసము

13. వనదుర్గానవరాత్ర ఆరమ్భః.
14. చన్ద్రదర్శనమ్, తిన్త్రిణీ గౌరీ వ్రతమ్,

16. శ్రవణ వ్రతమ్, ధనుషీ మిత్రస్థో రవిః మ.03-58.
18. మిత్ర సప్తమీ, సుబ్రహ్మణ్య షష్ఠీవ్రతమ్,
20. బుధాష్టమీ, మహాధనుర్వ్యతీపాతస్నానమ్, ప్రలయ కల్పాదిః, కాలాష్టమీ.
22. **స్మార్త మోక్షదా (వైకుణ్ఠ) ఏకాదశీ, మకరాయనమ్ ఉ.08-57, ఉత్తరాయన పుణ్యకాలః, ఉత్తరాయనారమ్భః.**
23. **గీతా జయన్తీ,** సన్న్యస్థ ఏకాదశీ, త్రిస్పర్శా మహాద్వాదశీ, మాధ్వవైష్ణవ ఏకాదశీ.
24. కృత్తికా వ్రతమ్, ప్రదోష వ్రతమ్,
26. **దత్తాత్రేయ జయన్తీ,** అన్నపూర్ణా జయన్తీ.
27. ఆర్ద్రాదర్శనమ్.
30. సంకటహర చతుర్థీవ్రతమ్,

JANUARY-2024

4. మార్గశీర్ష అష్టకా శ్రాద్ధమ్,
7. సర్వేషాం సఫలా ఏకాదశీ.
8. **శ్రీ కాంచీ పరమాచార్య ఆరాధనా.**
9. ప్రదోష వ్రతమ్, మాసశివరాత్రిః,

శోభన వర్షము - పౌష మాసము

12. చన్ద్రదర్శనమ్.
13. శ్రవణ వ్రతమ్,
14. **మకరే శత్రుస్థో రవిః రా.02-43. పరదినే సంక్రమణ పుణ్యకాలః, భోగి.**
15. **మకర సంక్రాన్తిః, మకర జ్యోతిః.**
16. **కనుమపొంగల్,** షష్ఠీవ్రతమ్, ఇన్ద్ర పూజా, గోపూజా.
20. కృత్తికా వ్రతమ్, కుంభాయనమ్ రా.07-37.
21. సర్వేషాం పుత్రదా ఏకాదశీ, మన్వాదిః.
23. ప్రదోష వ్రతమ్.
25. గురుపుష్య పుణ్యకాలః.
29. సంకటహర చతుర్థీ వ్రతమ్,
31. బహుల పంచమీ, శ్రీత్యాగరాజస్వామి ఆరాధనా.

FEBRUARY-2024

3. పౌష అష్టకా శ్రాద్ధమ్.
4. భీష్మ జయన్తీ.
6. సర్వేషాం షట్తిలా ఏకాదశీ,
7. ప్రదోష వ్రతమ్,
8. మాసశివరాత్రిః.
9. **సర్వేషాం మౌని అమావాస్యా,** శ్రవణ వ్రతమ్.

శోభన వర్షము - మాఘ మాసము

10. శ్యామలానవరాత్ర ఆరమ్భః.
11. చన్ద్రదర్శనమ్.
13. కుంభే శత్రుస్థో రవిః మ.03-44, అంగారక చతుర్థీ.
14. **వసన్త పంచమీ, సరస్వతీ పూజా, షష్ఠీ వ్రతమ్.**
16. **రథ సప్తమీ,** భీష్మాష్టమీ, కృత్తికా వ్రతమ్.
19. సోమమృగశీర్ష పుణ్యకాలః, మీనాయనమ్ ఉ.9-43.
20. మతత్రయ ఏకాదశీ, భీష్మ ఏకాదశీ.
21. **భీష్మ ద్వాదశీ,** ప్రదోష వ్రతమ్, వరాహ ద్వాదశీ.
24. మాఘ పూర్ణిమా, మాఘ పూర్ణిమా స్నానమ్.
28. సంకటహర చతుర్థీ వ్రతమ్,

MARCH-2024

3. భానుసప్తమీ, మాఘ అష్టకా శ్రాద్ధమ్.
6. స్మార్త విజయా ఏకాదశీ,
7. **శ్రీ కాంచీజగద్గురు శ్రీశంకర విజయేన్ద్ర సరస్వతీ మహాస్వామీనాం జయన్తీ.** వైష్ణవ ఏకాదశీ, శ్రవణ ద్వాదశీ.
8. **మహాశివరాత్రిః,** మాసశివరాత్రిః, ప్రదోష వ్రతమ్, శ్రవణవ్రతమ్.

శోభన వర్షము - ఫాల్గుణ మాసము

11. చన్ద్ర దర్శనమ్.
14. కృత్తికా వ్రతమ్, మీనే మిత్రస్థో రవిః మ.12-36.
15. షష్ఠీ వ్రతమ్,
20. మేషాయనమ్ ఉ.8-36, సర్వేషాం ఏకాదశీ.
22. **శ్రీజయేన్ద్రసరస్వతీ మహాస్వామీనాం ఆరాధనా,** ప్రదోష వ్రతమ్.
23. **కామదహనమ్,** అనధ్యయనచతుష్టయమ్.
24. **హోలికా పూర్ణిమా, హోలికా దహనమ్.**
25. **హోలి**
26. వసంతోత్సవమ్.
28. సంకటహర చతుర్థీ వ్రతమ్.

APRIL-2024

2. ఫాల్గున అష్టకా శ్రాద్ధమ్.
4. శ్రవణ వ్రతమ్.
5. సర్వేషాం పాపమోచనీ ఏకాదశీ,
6. శని ప్రదోష వ్రతమ్,
7. మాసశివరాత్రిః.
8. సోమవతీ అమావాస్యా, సర్వేషాం అమావాస్యా.

క్రోధీ వర్షము - చైత్ర మాసము

9. **వసన్తనవరాత్ర ఆరమ్భః, యుగాదిః, శ్వేత వరాహకల్పాదిః,** భౌమాశ్వినీ పుణ్యకాలః.

శ్రీ కాంచీ కామకోటి సర్వజ్ఞ పీఠ జగద్గురు ఆరాధనా తిథి నిర్ణయం

జగద్గురువుల పేరు చివర ఇంద్ర సరస్వతీ మహాస్వామి వారు అని చదవగలరు

15 గంగాధరః 1,	22-Mar	**35 చిత్సుఖః 2**	24-Jun
27 చిద్విలాసః,	22-Mar	**12 చంద్రశేఖరః 1**	27-Jun
52 శంకరానందః	22-Mar	**48 అద్వైతానందబోధః**	28-Jun
43 ఆనందఘనః	30-Mar	**31 బ్రహ్మానందఘనః 1,**	30-Jun
60 అద్వైతాత్మప్రకాశః	7-Apr	**63 మహాదేవః 6**	30-Jun
56 సదాశివబోధః	13-Apr	**10 విశ్వరూపసురః**	3-Jul
47 చంద్రశేఖరః 3	19-Apr	**54 మహాదేవః 4**	4-Jul
40 మహాదేవః 2	25-Apr	**38 ధీరశంకరః,**	17-Jul
26 ప్రజ్ఞాఘనః	28-Apr	**46 సాంద్రానందబోధః**	17-Jul
1 ఆదిశంకరభగవత్పాదః	1-May	**41 గంగాధరః 2**	17-Aug
39 సచ్చిద్విలాసః	4-May	**57 పరమశివః 2**	26-Aug
30 బోధః 1	9-May	**29 పూర్ణబోధః 1**	27-Aug
7 ఆనందజ్ఞానః	13-May	**20 మూకశంకరః**	30-Aug
3 సర్వజ్ఞాత్మా	18-May	**21 చంద్రచూడః 1**	7-Sep
6 శుద్ధానందః,	25-May	**24 చిత్సుఖః 1**	8-Sep
50 చంద్రచూడః 2	25-May	**59 బోధః 2**	29-Sep
23 సచ్చిత్సుఖః	26-May	**33 సచ్చిదానందఘనః 2**	4-Oct
16 ఉజ్జ్వలశంకరః	27-May	**44 పూర్ణబోధః 2**	12-Oct
61 మహాదేవః 5	28-May	**45 పరమశివః 1**	21-Oct
17 సదాశివః 1,	29-May	**19 విద్యాఘనః 2**	23-Oct
53 సదాశివః 2	29-May	**36 చిత్సుఖానందః**	28-Oct
2 సురేశ్వరాచార్యః	31-May	**22 పరిపూర్ణబోధః**	21-Nov
25 సచ్చిదానందఘనః 1	18-Jun	**గోవిందభగవత్పాదః**	27-Nov

64 చంద్రశేఖరః 5	28-Nov	**14 విద్యాఘనః 1,**	11-Jan
9 కృపాశంకరః	30-Nov	**34 చంద్రశేఖరః 2**	11-Jan
42 బ్రహ్మానందఘనః2,	5-Dec	**55 చంద్రచూడః 3**	21-Jan
49 మహాదేవః3,	5-Dec	**8 కైవల్యానందః**	24-Jan
58 ఆత్మబోధః	5-Dec	**37 విద్యాఘనః 3,**	27-Jan
28 మహాదేవః 1	7-Dec	**62 చంద్రశేఖరః 4**	27-Jan
18 సురః	13-Dec	**11 చిద్ఘనః**	18-Feb
32 చిదానందఘనః	18-Dec	**51 విద్యాతీర్థః**	25-Feb
5 జ్ఞానానందః	18-Dec	**66 చంద్రశేఖరః 6**	3-Mar
13 సచ్చిద్ఘనః	27-Dec	**67 మహాదేవః 8**	10-Mar
4 సత్యబోధః	4-Jan	**69 శ్రీజయేంద్రసరస్వతీ**	22-Mar
68 చంద్రశేఖరః 7	8-Jan	**65 మహాదేవః 7**	8-Apr

శ్రీ కాంచీ కామకోటి సర్వజ్ఞ పీఠములో జరుగు ముఖ్య ఉత్సవములు

25-04-23 శంకర జయన్తీ (౨౫౩౨)
5-05-23 శ్రీ కాంచీ కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠ ప్రతిష్ఠాపన జయన్తీ (౨౫౦౫)
6-05-23 చాంద్రమానేన జగద్గురు శ్రీచన్ద్రశేఖరేన్ద్ర సరస్వతీ మహాస్వామీనాం జయన్తీ.
3-06-23 జగద్గురు శ్రీచన్ద్రశేఖరేన్ద్ర సరస్వతీ మహాస్వామీనాం జయన్తీ.
5-06-23 శ్రీ కాంచీ జగద్గురు శ్రీశంకర విజయేన్ద్ర సరస్వతీ ఆశ్రమస్వీకారజయన్తీ (౪౧)
3-07-23 గురుపూర్ణిమా, వ్యాసపూజా, యతీనాం చాతుర్మాస్యవ్రతారమ్భః.
3-08-23 జగద్గురు శ్రీజయేన్ద్ర సరస్వతీ మహాస్వామీనాం జయన్తీ.
29-09-23 విశ్వరూపయాత్రా, యతీనాం చాతుర్మాస్యవ్రత సమాపనమ్.
8-01-24 జగద్గురు శ్రీచన్ద్రశేఖరేన్ద్ర సరస్వతీ మహాస్వామీనాం ఆరాధనా(౩౦).
25-01-24 కుమార వ్యాస జయన్తీ.
7-03-24 శ్రీ కాంచీ జగద్గురు శ్రీశంకర విజయేన్ద్ర సరస్వతీ జయన్తీ (౫౬).
22-03-24 జగద్గురు శ్రీజయేన్ద్ర సరస్వతీ మహాస్వామీనాం ఆరాధనా (౬).

శ్రీ వైష్ణవాళ్వార్ తిరు నక్షత్ర నిర్ణయమ్

వటుకనంబి	20-Apr
ఉయ్యక్కొండార్	22-Apr
ఎంబెరుమానార్	25-Apr
చక్రవర్తి తిరుమానార్	26-Apr
కిడాంబియాచార్	3-May
మధురకవి ఆళ్వార్	4-May
పెరియనంబి	5-May
తిరుక్కోటి యుర్నంబి	21-May
దేవిప్పెరుమాళ్	30-May
హాళయసిగర్	1-Jun
పెరియ తిరుమాడైనంబి	1-Jun
నమ్మాళ్వార్	2-Jun
శ్రీ పరాశరబట్టర్	3-Jun
తిరువరంగ పెరుమాళ్	4-Jun
మారనేరనంబి తిరు	22-Jun
పెరియాళ్వార్ తిరు	29-Jun
నడక్కు తిరువీధిపిళ్ళై	29-Jun
తిరువరంగ పెరుయానార్	29-Jun
నాధమునిగళ్ తిరు	1-Jul
తిరుయాళ్వార్ తిరు	3-Jul
చుడుకుడుత్తానాంచారు	22-Jul
శ్రీయాండాళ్ తిరు	22-Jul
కందాడై కోషన్ తిరు	22-Jul
బదరీ నారాయణ తిరు	24-Jul
అళవందార్ తిరు	1-Aug
పుండరీకాకక్షుళ తిరు	1-Aug
తెర్కాళ్వార్ తిరు	2-Aug
శ్రీ కణ్ణన్ తిరు	7-Sep
పెరియానాచ్చారిపిళ్ళై	7-Sep
నయనారచ్చాంపిళ్ళై	7-Sep
తిరుమలైనంబి తిరు	20-Sep
వేదాంతదేశికర్ తిరు	26-Sep
తిరువేంగడత్తార్ తిరు	26-Sep
మణవాళ మహామునుల	20-Oct
గురువాయిపినార్ తిరు	21-Oct
శ్రీశైముదలియార్ తిరు	21-Oct
వేళాంజిళై యెప్పతిరు	22-Oct
పోయిఘయాళ్వార్	23-Oct
పిళైలోకాచార్య తిరు	23-Oct
పూధత్తాళ్వార్ తిరు	24-Oct
తిరుమళై అండాళ్	24-Oct
పేయాళ్వార్ తిరు	25-Oct
కూవకులోత్తమదానార్	30-Oct
మాధవపెరుమాళ్	26-Nov
నంబిళ్ళైతిరు	27-Nov
తిరుమంగయాళ్వార్	27-Nov
తిరుప్పాణియాళ్వార్	28-Nov
కోటికన్యాదానతాతాచార్య	12-Dec
తొండరడిప్పొడియాళ్వార్	8-Jan
పెరియనంబి తిరు	9-Jan
నాలుచార్ తిరు	9-Jan
కావలూఎంబెరుమానార్	22-Jan
ఎంబార్ తిరు	25-Jan
తిరుముడిశై ఆళ్వార్	28-Jan
కురుత్తాళ్వార్ తిరు	31-Jan
గురుకావలప్ప తిరు	4-Feb
శోట్టైనంబి తిరు	7-Feb
తిరుక్కచ్చినంబి తిరు	19-Feb
కులశేఖరళ్వార్ తిరు	21-Feb
తిరుమళైయాండార్	21-Feb
పిళ్ళైయురంగావిల్	23-Feb
మరణంగాల్నంబి	24-Feb
శెల్వపిళ్ళై	20-Mar
శ్రీరంగనాచ్చియార్	25-Mar
తిరువరంగత్తముధనార్	26-Mar
పెరియజియ్యర్	4-Apr
పెరియ పెరుమాళ్	9-Apr
నంబేరుమాళ్	12-Apr

శ్రీ మాధ్వ పుణ్యతిథి నిర్ణయమ్

వేదవ్యాస పుణ్యతిథి	23-Mar
కవీంద్ర పుణ్యతిథి	30-Mar
సత్యప్రియ పుణ్యతిథి	3-Apr
వాగీశ పుణ్యతిథి	8-Apr
సత్యవిజయ పుణ్యతిథి	18-Apr
విద్యాధిరాజ పుణ్యతిథి	22-Apr
శ్రీరామచంద్ర పుణ్యతిథి	25-Apr
సత్యసంధ పుణ్యతిథి	21-May
సత్యాభినవ పుణ్యతిథి	2-Jun
సత్యపూర్ణ పుణ్యతిథి	5-Jun
రఘువర్య పుణ్యతిథి	6-Jun
సత్యాధిరాజ పుణ్యతిథి	27-Jun
శ్రీ జయ పుణ్యతిథి	7-Jul
సత్యాధీశ పుణ్యతిథి	17-Jul
సత్యవర పుణ్యతిథి	23-Aug
రాఘవేంద్ర పుణ్యతిథి	1-Sep
సత్యేష్ణ పుణ్యతిథి	25-Sep
మాధవ పుణ్యతిథి	15-Oct
సత్యపరాయణ పుణ్యతిథి	21-Oct
సత్యపరాక్రమ పుణ్యతిథి	22-Oct
సత్యవర పుణ్యతిథి	22-Nov
వేదనిధి పుణ్యతిథి	23-Nov
విద్యానిధి పుణ్యతిథి	1-Dec
పద్మనాభ పుణ్యతిథి	11-Dec
సత్యనిధి పుణ్యతిథి	21-Dec
సత్యనాధ పుణ్యతిథి	23-Dec
రఘునాథ పుణ్యతిథి	8-Jan
రఘూత్తమ పుణ్యతిథి	22-Jan
సత్యకాయ పుణ్యతిథి	31-Jan
నరహరి పుణ్యతిథి	2-Feb
విద్యాధీశ పుణ్యతిథి	8-Feb
పురందర దాసర్ పుణ్యతిథి	9-Feb
మధ్వనవమి	17-Feb
సత్యబోధ పుణ్యతిథి	11-Mar
వదిరాజస్వామిగళ తీ.పు.	12-Mar
వ్యాసరాయగళ్ తీ.పు.	13-Mar
సత్యవ్రత పుణ్యతిథి	15-Mar

కందాయ ఫలములు

అ	భ	కృ	రో	మృ	ఆ	పు	పు	ఆ	మ	పుబ్బ	ఉత్త	హ	చి
1	4	7	2	5	0	3	6	1	4	7	2	5	0
1	2	0	1	2	0	1	2	0	1	2	0	1	2
4	1	3	0	2	4	1	3	0	2	4	1	3	0

స్వా	వి	అ	జ్యే	ము	పూ.	ఉ.	శ్ర	ధ	శత	పూ.	ఉ.	రే
3	6	1	4	7	2	5	0	3	6	1	4	7
0	1	2	0	1	2	0	1	2	0	1	2	0
2	4	1	3	0	2	4	1	3	0	2	4	1

మొదటి సున్నా ఉన్నచో మహా వ్యాధి (భయం), మధ్య సున్నాఉన్నచో మనో వ్యధ (ఋణాధికం) చివరి సున్నా ఉన్నచో ధనహాని, మూడు సున్నాలు ఉన్నచో అనేకమగు ఇబ్బందులు కలుగును. సరిసంఖ్య వచ్చిన సమఫలితము, బేసిసంఖ్య వచ్చినచో ధనలాభము కలుగును.

ఆదాయ వ్యయములు

రాశి	ఆదాయం	వ్యయం	రాజపూజ్యం	అవమానం
మేషం	5	5	3	1
వృషభం	14	11	6	1
మిధునం	2	11	2	4
కర్కాటకం	11	8	5	4
సింహం	14	2	1	7
కన్య	2	11	4	7
తుల	14	11	7	3
వృశ్చికం	5	5	3	3
ధనస్సు	8	11	6	3
మకరం	11	5	2	6
కుంభం	11	5	5	6
మీనం	8	11	1	2

సంవత్సర ఫలితము

అశ్విని	పుష్యమి	స్వాతి	అభిజిత్	యుద్ధభయం
భరణి	ఆశ్రేష	విశాఖ	శ్రవణం	అలంకార ప్రాప్తి
కృత్తిక	మఘ	అనూరాధ	ధనిష్ఠ	రోగభయం
రోహిణి	పుబ్బ	జ్యేష్ఠ	శతభిష	ఆయుర్వృద్ధి
మృగశిర	ఉత్తర	మూల	పూ.భా.	అర్థ లాభం
ఆర్ద్ర	హస్త	పూ.షా.	ఉ.భా.	మనస్తాపం
పునర్వసు	చిత్ర	ఉ.షా.	రేవతి	రాజ్యపూజ్యం

ఈ సంవత్సరము గ్రహసంచారము అనుసరించి సామూహికముగా రాశి ఫలితములు వ్రాయడం జరిగింది. ప్రతి ఒక్కరి జాతకం వారి జన్మ జాతకము ద్వారా లభ్యమగును. ఇతర వివరములకై సిద్ధాన్తి గారిని సంప్రదించగలరు. సెల్ నెం. 9963732303, 9550017546, 9866839560.

దోష శాంతి వివరణ

ప్రతీ అంశములో ఆ పని దిగ్విజయము అవ్వడానికి మూడు కర్మలను తెలిపినారు, అవి ఆయా కాలములలో చేయవలసిన **సంస్కార కర్మలు**, ఆయా పనులకు లేదా కాలయోగములకు బలము చేకూరుటకు చేయు **పుష్టి కర్మలు**, కాలజనితమైన దోషములు తొలగుటకు **శాంతి కర్మలు** అట్టి శాన్తి కర్మలు తప్పక ఆచరించాలని మన పూర్వులైన మహర్షుల వచనములు. అట్టి దోష శాంతులు పురాతన గ్రంథములలో విశేషముగా చెప్పినారు, వాటిలో ముఖ్యమైన దోషములు, 1.తిథి దోషములు, 2.నక్షత్ర దోషములు, 3.యోగ దోషములు, 4.కరణ దోషములు, 5.వార దోషములు, 6.తిథిగండాంత దోషములు, 7.నక్షత్ర, రాశిగండాంత దోషములు, 8.గ్రహణ దోషములు, 9.గ్రహారిష్ట దోషములు, 10.ఏకనక్షత్ర దోషములు, 11.బాలారిష్ట దోషములు, 12.చంద్రలగ్న దోషములు, 13.రాశి దోషములు, 14.విషఘటికా దోషములు, 15.కాలారిష్ట దోషములు, 16.యమళజనన దోషములు, 17.త్రికప్రసవ దోషములు, 18.నాళవేష్ట జనన దోషములు, 19.సదన్త జనన దోషములు, 20.సంక్రమణ దోషములు, 21.వైకల్యదోషములు,

ముఖ్యముగా పై 21 రకములైన దోషముల నివృత్తికై పూర్వులు తెలిపిన శాంతి పూజావివరములు, ప్రామాణిక శ్లోకపూర్వకముగా **శాంతి రత్నము** అనుపేరిట త్వరలో ఒక గ్రంథము విడుదల చేయబోతున్నాము,

వాటిలో గోచార సంబంధమైన **గ్రహారిష్ట శాంతివివరములు** స్థూలంగా ఈ పంచాంగములో పక్కపేజీలలో ఇవ్వడం జరిగినది.

సూర్య శాంతి వివరణ

శ్లో॥ జపాకుసుమసంకాశం కాశ్యపేయం మహాద్యుతిం ।
తమోఽరిం సర్వపాపఘ్నం ప్రణతోఽస్మి దివాకరం ॥

సూర్యుడు గోచారరీత్యా దోషస్థానములో అశుభ ఫలితములు ఇచ్చునప్పుడు శాస్త్రవచనము రీత్యా సూర్య శాంతి కర్మ చెప్పబడినది.

సాదిత్యవారే హస్తేతు పూర్వం గృహ్య విచక్షణః ।
మంత్రోక్త విధినా సర్వం కుర్యాత్పూజాదికం రవే ॥
సవితా దేవతా తత్ర పాయసాన్నం బలిం హరేత్ ॥

ఆదివారము హస్తా నక్షత్రము కలిసిన రోజు కానీ లేదా సప్తమీ ఆదివారము రోజున లేదా ఆదివారము రోజునైనా వైదిక మంత్రములచే సూర్యుడిని పూజించి పాయసాన్నమును నివేదన చేసి పంచిపెట్టవలయును. శక్తి ఉన్నచో సూర్యమంత్రముచే 108 పర్యాయములు తిలలు, సమిధ, నెయ్యిచే హవనము చేయవలయును. దీక్షగా వారం రోజులు ఉపవాస దీక్షతో ఉండవలయును.

ఆదిదేవ నమస్తుభ్యం సప్త సప్తే దివాకర ।
త్వం రవే తారయస్వాస్మానస్మాత్సంసార సాగరాత్ ॥

పైశ్లోకముచే 12 మార్లు వారమురోజులు క్షీరతర్పణము చేయుట, నిత్యము పై శ్లోకము జపించుట వలన జిల్లేడు వృక్షమును పెంచుట వలన శుభములు చేకూరును.

శక్తిని అనుసరించి గోధుమలు, మాణిక్యము, సువర్ణం, ఇత్తడి, సవత్సదేనువు, గుడము, చందనం, నీటిపాత్ర, ఎర్రటి వస్త్రములు దానము చేయుట ద్వారా సూర్యానుగ్రహముచే శుభములు చేకూరును.

చంద్ర శాంతి వివరణ

శ్లో॥ దధిశంఖతుషారాభం క్షీరోదార్ణవసంభవం ।
నమామి శశినం సోమం శంభోర్మకుటభూషణం ॥

చంద్రుడు గోచారరీత్యా దోషస్థానములో అశుభ ఫలితములు ఇచ్చునప్పుడు శాస్త్రవచనము రీత్యా చంద్ర శాంతి కర్మ చెప్పబడినది.

తద్వచ్చిత్రాసు సంగృహ్య సోమవారం విచక్షణః ।
అనేనైవోక్త విధినా కుర్యాత్పూజాదికం విధోః ॥
సోమస్తు దేవతా తత్ర ఘృతాన్నేన బలిం హరేత్ ॥

సోమవారము చిత్రా నక్షత్రము కలిసిన రోజు కానీ లేదా శ్రవణం సోమవారము రోజున లేదా సోమవారము రోజునైనా వైదిక మంత్రములచే చంద్రుడిని పూజించి ఘృతాన్నమును నివేదన చేసి పంచిపెట్టవలయును. శక్తి ఉన్నచో చంద్ర మంత్రముచే 108 పర్యాయములు తేనె, తెల్లఆవాలు, నెయ్యిచే హవనము చేయవలయును, వారం రోజులు ఉపవాస దీక్షతో ఉండవలయును.

మహాదేవ ప్రియోసిత్వం పుష్పం గోక్షీర పాండురం ।
సోమ సౌమ్యో భవాస్మాకం సర్వదాతే నమో నమః ॥

పైశ్లోకముచే 16 మార్లు వారము రోజులు క్షీరతర్పణము చేయుట, నిత్యము పై శ్లోకము జపించుట వలన మోదుగ వృక్షమును పెంచుట వలన శుభములు చేకూరును.

శక్తిని అనుసరించి ధాన్యము, బియ్యము, ముత్యము, వెండి, వృషభం, క్షీరము, తెల్లటి వస్త్రములు, కర్పూరము దానము చేయుట ద్వారా చంద్రానుగ్రహముచే శుభములు చేకూరును.

అంగారక శాంతి వివరణ

శ్లో॥ ధరణీగర్భసంభూతం విద్యుత్కాంతిసమప్రభం ।
కుమారం శక్తిహస్తం తం మంగలం ప్రణమామ్యహం ॥

కుజుడు గోచారరీత్యా దోషస్థానములో అశుభ ఫలితములు ఇచ్చునప్పుడు శాస్త్రవచనము రీత్యా అంగారక శాంతి కర్మ చెప్పబడినది.

స్వాత్యామంగారకం గృహ్యాక్షపాయాం నక్త భోజినీ ।
సప్తమేత్వథ సంప్రాప్తే హైమంతామ్రం నివేశయేత్ ॥
కుజస్తు దేవతా తత్ర రక్తాన్నేన బలిం హరేత్ ॥

మంగళవారము స్వాతీ నక్షత్రము కలిసిన రోజు కానీ లేదా చతుర్థీ మంగళవారము రోజున లేదా మంగళవారము రోజునైనా వైదిక మంత్రములచే కుజుడిని పూజించి కుంకుమాన్నమును నివేదన చేసి పంచిపెట్టవలయును. శక్తి ఉన్నచో కుజ మంత్రముచే 108 పర్యాయములు తేనె, తెల్లఆవాలు, నెయ్యిచే హవనము చేయవలయును, వారం రోజులు ఉపవాస దీక్షతో ఉండవలయును.

కుజకుప్రభవోపిత్వం మంగళః పఠి పర్యనే ।
అమంగళం న్నిహత్యాశు మంగళం యచ్ఛ మంగళః ॥

పైశ్లోకముచే 49 మార్లు వారము రోజులు క్షీరతర్పణము చేయుట, నిత్యము పై శ్లోకము జపించుట వలన గన్నేరు వృక్షమును పెంచుట వలన శుభములు చేకూరును.

శక్తిని అనుసరించి కందులు, పగడం, రాగి, సువర్ణం, రంగు కలిగిన ఆవు, మేక, గుడము, గన్నేరుపూలు, ఎర్రటి వస్త్రములు దానము చేయుట ద్వారా కుజానుగ్రహముచే శుభములు చేకూరును.

బుధ శాంతి వివరణ

శ్లో॥ ప్రియంగుకలికాశ్యామం రూపేణాప్రతిమం బుధం ।
సౌమ్యం సౌమ్యగుణోపేతం తం బుధం ప్రణమామ్యహం ॥

బుధుడు గోచారరీత్యా దోషస్థానములో అశుభ ఫలితములు ఇచ్చునప్పుడు శాస్త్రవచనము రీత్యా బుధ శాంతి కర్మ చెప్పబడినది.

విశాఖాసు బుధం గృహ్య సప్తనక్తాన్యదార్చయేత్ ।
బుధం హేమ మయం కృత్వా స్థాపితం కాంస్య భాజనే ॥
బుధస్తు దేవతా తత్ర ముద్గాన్నేన బలిం హరేత్ ॥

బుధవారము విశాఖా నక్షత్రము కలిసిన రోజు కానీ లేదా అష్టమీ బుధవారము రోజున లేదా బుధవారము రోజునైనా వైదిక మంత్రములచే బుధుడిని పూజించి ముద్గాన్నమును నివేదన చేసి పంచిపెట్టవలయును. శక్తి ఉన్నచో బుధ మంత్రముచే 108 పర్యాయములు తిలలు, సమిధ, నెయ్యిచే హవనము చేయవలయును, వారం రోజులు ఉపవాస దీక్షతో ఉండవలయును.

బుధత్వం బుద్ధిజనకో బోధవాన్ సర్వదానృణాం ।
తత్త్వావబోధం కురుమే సోమపుత్ర నమో నమః ॥

పైశ్లోకముచే 36 మార్లు వారము రోజులు క్షీరతర్పణము చేయుట, నిత్యము పై శ్లోకము జపించుట వలన తులసీ, బిల్వ వృక్షములను పెంచుట వలన శుభములు చేకూరును.

శక్తిని అనుసరించి పెసలు, మరకతం, కంచు, గరుడం, నెయ్యి, గృహోపకరణములు, నేత వస్త్రములు, పుష్పములు దానము చేయుట ద్వారా బుధానుగ్రహముచే శుభములు చేకూరును.

గురు శాంతి వివరణ

శ్లో॥ దేవానాం చ ఋషీణాం చ గురుం కాంచనసన్నిభం ।
బుద్ధిమంతం త్రిలోకేశం తం నమామి బృహస్పతిం ॥

గురుడు గోచారరీత్యా దోషస్థానములో అశుభ ఫలితములు ఇచ్చునప్పుడు శాస్త్రవచనము రీత్యా గురు శాంతి కర్మ చెప్పబడినది.

గురుంచైవానురాధాసు పూజయేద్భక్తితో నరః ।
పూర్వోక్త విధియోగేన సప్తనక్తాన్యధాచరేత్ ॥
గురుస్తు దేవతా తత్ర హరిద్రాన్నం బలిం హరేత్ ॥

గురువారము అనూరాధా నక్షత్రము కలిసిన రోజు కానీ లేదా ఏకాదశీ గురువారము రోజున లేదా గురువారము రోజునైనా వైదిక మంత్రములచే గురుడిని పూజించి హరిద్రాన్నమును నివేదన చేసి పంచిపెట్టవలయును, శక్తిని బట్టీ గురు మంత్రముచే 108 పర్యాయములు రావిపుల్లలు, తిలలు, నెయ్యిచే హవనము చేయవలయును, వారం రోజులు ఉపవాస దీక్షతో ఉండవలయును.

ధర్మశాస్త్రార్థ తత్త్వజ్ఞ జ్ఞాన విజ్ఞాన పారగ ।
విబుధార్తిహరాచింత్య దేవాచార్య నమోస్తుతే ॥

పైశ్లోకముచే 24 మార్లు వారము రోజులు క్షీరతర్పణము చేయుట, నిత్యము పై శ్లోకము జపించుట వలన అశ్వత్థ వృక్షమును పెంచుట వలన శుభములు చేకూరును.

శక్తిని అనుసరించి శనగలు, శర్కరా, పుష్యరాగము, బంగారం, అశ్వము, లవణం, పట్టు వస్త్రములు, పుస్తకములు, విద్యావస్తువులు దానము చేయుట ద్వారా గుర్వనుగ్రహముచే శుభములు చేకూరును.

శుక్ర శాంతి వివరణ

శ్లో॥ **హిమకుందమృణాలాభం దైత్యానాం పరమం గురుం।**

సర్వశాస్త్రప్రవక్తారం భార్గవం ప్రణమామ్యహం ॥

శుక్రుడు గోచారరీత్యా దోషస్థానములో అశుభ ఫలితములు ఇచ్చునప్పుడు శాస్త్రవచనము రీత్యా శుక్ర శాంతి కర్మ చెప్పబడినది.

శుక్రం జ్యేష్ఠాసు సంగృహ్య క్షమాయాం నక్తభోజనీ ।

గురూక్తక్రమమార్గేణ ద్విజసంతర్పణేనచ ॥

భృగుస్తు దేవతా తత్ర హరిద్రాన్నం బలిం హరేత్ ॥

శుక్రవారము జ్యేష్ఠా నక్షత్రము కలిసిన రోజు కానీ లేదా పౌర్ణిమ, భరణీ శుక్రవారము రోజున లేదా శుక్రవారము రోజునైనా వైదిక మంత్రములచే శుక్రుడిని పూజించి హరిద్రాన్నమును నివేదన చేసి పంచిపెట్టవలయును. శక్తి ఉన్నచో శుక్ర మంత్రముచే 108 పర్యాయములు పాయసం, మేడిపుల్ల, నెయ్యిచే హవనము చేయవలయును, వారం రోజులు ఉపవాస దీక్షతో ఉండవలయును.

భార్గవో భృగుజశ్శుక్రః శృతిస్మృతి విశారదః ।

హృత్వా గృహకృతాన్ దోషా నాయురారోగ్యదోస్తునః ॥

పైశ్లోకముచే 24 మార్లు వారము రోజులు క్షీరతర్పణము చేయుట, నిత్యము పై శ్లోకము జపించుట వలన ఔదుంబర వృక్షమును పెంచుట వలన శుభములు చేకూరును.

శక్తిని అనుసరించి బొబ్బర్లు, వంటసామాగ్రి, వజ్రము, వెండి, బంగారం, అశ్వము, ధేనువు, పట్టు వస్త్రములు, గంధము, ఆభరణములు దానము చేయుట ద్వారా శుక్రానుగ్రహముచే శుభములు చేకూరును.

శని శాంతి వివరణ

శ్లో॥ **నీలాంజనసమాభాసం రవిపుత్రం యమాగ్రజం ।**

ఛాయామార్తండసంభూతం తం నమామి శనైశ్చరం ॥

శని గోచారరీత్యా దోషస్థానములో అశుభ ఫలితములు ఇచ్చునప్పుడు శాస్త్రవచనము రీత్యా శని శాంతి కర్మ చెప్పబడినది.

శనైశ్చరం రాహుకేతూ లోహపాత్రేషు విన్యసేత్ ।

కృష్ణాగరుస్మృతో ధూపో దక్షిణా చ స్వశక్తితః ॥

శనిస్తు దేవతా తత్ర మాషాన్నేన బలిం హరేత్ ॥

శనివారము రోహిణీ నక్షత్రము కలిసిన రోజు కానీ లేదా త్రయోదశీ శనివారము రోజున లేదా శనివారము రోజునైనా వైదిక మంత్రములచే శని ని పూజించి మాషాన్నమును నివేదన చేసి పంచిపెట్టవలయును. శక్తి ఉన్నచో శని మంత్రముచే 108 పర్యాయములు తేనె, తిలలు, జమ్మిపుల్ల, నెయ్యిచే హవనము చేయవలయును, వారం రోజులు ఉపవాస దీక్షతో ఉండవలయును.

నమోస్తు గ్రహదేవాయ కృశదేహాయవై నమః ।

శనైశ్చరాయ క్రూరాయ శుద్ధ బుద్ధి ప్రదాయినే ॥

పైశ్లోకముచే 21 మార్లు వారము రోజులు క్షీరతర్పణము చేయుట, నిత్యము పై శ్లోకము జపించుట వలన శమీ వృక్షమును పెంచుట వలన శుభములు చేకూరును.

శక్తిని అనుసరించి మినుములు, తిలలు, నీలము, లోహము, మహిషము, కృష్ణగోవు, నీలి వస్త్రములు, తైలము దానము చేయుట ద్వారా శనైశ్చరానుగ్రహముచే శుభములు చేకూరును.

రాహు శాంతి వివరణ

శ్లో॥ **అర్ధకాయం మహావీర్యం చంద్రాదిత్యవిమర్దనం ।**
సింహికాగర్భసంభూతం తం రాహుం ప్రణమామ్యహం ॥

రాహువు గోచారరీత్యా దోషస్థానములో అశుభ ఫలితములు ఇచ్చునప్పుడు శాస్త్రవచనము రీత్యా రాహు శాంతి కర్మ చెప్పబడినది.

శనైశ్చరం రాహుకేతూ లోహపాత్రేషు విన్యసేత్ ।
కృష్ణాగరుస్మృతో ధూపో దక్షిణా చ స్వశక్తితః ॥
నాగస్తు దేవతా తత్ర గుడాన్నేన బలిం హరేత్ ॥

మంగళవారము అశ్వినీ నక్షత్రము కలిసిన రోజు కానీ లేదా చతుర్దశీ మంగళవారము రోజున లేదా మంగళవారము రోజునైనా వైదిక మంత్రములచే కుజుడిని పూజించి గుడాన్నమును నివేదన చేసి పంచిపెట్టవలయును. శక్తి ని బట్టీ రాహు మంత్రముచే 108 పర్యాయములు తేనె, తెల్లఆవాలు, గరిక, నెయ్యిచే హవనము చేయవలయును, వారం రోజులు ఉపవాస దీక్షతో ఉండవలయును.

అనంతవిభవాయైవ పరేశాం పరరూపిణే ।
శివపుత్రాయ దేవాయ గుహాగ్రజాయ తే నమః ॥

పైశ్లోకముచే 21 మార్లు వారమురోజులు క్షీరతర్పణము చేయుట, నిత్యము పై శ్లోకము జపించుట వలన కదంబ వృక్షమును పెంచుట వలన శుభములు చేకూరును.

శక్తిని అనుసరించి మినుములు, గోమేధికం, మంచము,కంబళి, పంచలోహము, శూర్పము, గుడము, వాహనము, నీలి వస్త్రములు దానము చేయుట ద్వారా రాహ్వనుగ్రహముచే శుభములు చేకూరును.

కేతు శాంతి వివరణ

శ్లో॥ **పలాశపుష్పసంకాశం తారకాగ్రహమస్తకం ।**
రౌద్రం రౌద్రాత్మకం ఘోరం తం కేతుం ప్రణమామ్యహం ॥

కేతువు గోచారరీత్యా దోషస్థానములో అశుభ ఫలితములు ఇచ్చునప్పుడు శాస్త్రవచనము రీత్యా కేతు శాంతి కర్మ చెప్పబడినది.

శనైశ్చరం రాహుకేతూ లోహపాత్రేషు విన్యసేత్ ।
కృష్ణాగరుస్మృతో ధూపో దక్షిణా చ స్వశక్తితః ॥
కామస్తు దేవతా తత్ర లడ్డుకాన్నం బలిం హరేత్ ॥

శనివారము అశ్వినీ నక్షత్రము కలిసిన రోజు కానీ లేదా చతుర్థీ శనివారము రోజున లేదా శనివారము రోజునైనా వైదిక మంత్రములచే కేతువు ని పూజించి లడ్డూలను నివేదన చేసి పంచిపెట్టవలయును. శక్తి ఉన్నచో కేతు మంత్రముచే 108 పర్యాయములు తేనె, తెల్లఆవాలు, గరిక, నెయ్యిచే హవనము చేయవలయును, వారం రోజులు ఉపవాస దీక్షతో ఉండవలయును.

ఏకదంతం మహాకాయం లంబోదరగజాననం ।
విఘ్ననాశకరం దేవం హేరంబం ప్రణమామ్యహం ॥

పైశ్లోకముచే 21 మార్లు వారమురోజులు క్షీరతర్పణము చేయుట, నిత్యము పై శ్లోకము జపించుట వలన మందార వృక్షమును పెంచుట వలన శుభములు చేకూరును.

శక్తిని అనుసరించి ఉలవలు, వైఢూర్యం, లోహము, చందనం, ఆయుధములు, ఆహారపదార్థములు, మేక, చిత్ర వస్త్రములు దానము చేయుట ద్వారా కేతువు అనుగ్రహముచే శుభములు చేకూరును.

జన్మ నక్షత్రములు (నుండి)	అశ్విని మఘ మూల	భరణి పుబ్బ పూ.షా.	కృత్తిక ఉత్తర ఉ.షా.	రోహిణి హస్త శ్రవణం	మృగశీర్ష చిత్రా ధనిష్ఠ	ఆర్ద్రా స్వాతి శతభిష	పునర్వసు విశాఖ పూ.భా.	పుష్యమి అనూరాధ ఉ.భా.	ఆశ్రేష జ్యేష్ఠ రేవతి
రవి									
14-Apr-23	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం
15-May-23	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం
15-Jun-23	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం
16-Jul-23	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం
17-Aug-23	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం
17-Sep-23	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం
17-Oct-23	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం
16-Nov-23	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం
16-Dec-23	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం
14-Jan-24	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం
13-Feb-24	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం
14-Mar-24	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం
13-Apr-24	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం
శని									
15-Apr-23	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం
22-Aug-23	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం
15-Oct-23	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం
24-Nov-23	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం
11-Jan-24	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం
10-Feb-24	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం
8-Mar-24	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం
6-Apr-24	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం

ఈ ప్రక్కన ఇచ్చిన ఫలితములు సూక్ష్మముగా ఆయా గ్రహముల సంచారమును అనుసరించి 27 నక్షత్రములకీ ఫలితములను ఇవ్వడం జరిగినది, వాటిని ఆయా గ్రహములకు కింద ఇచ్చిన తేదీల నుండీ ప్రారంభమై తరువాత తేదీ వరకూ ఫలతంగా స్వీకరించగలరు. అనుకూలంగా లేని గ్రహమునకు శాంతి ఆచరణ చేసుకోగలరు. శాన్తి వివరణ పేజీలలో పరిశీలన చేయగలరు.

జన్మ నక్షత్రములు (నుండి)	అశ్విని మఘ మూల	భరణి పుబ్బ పూ.షా.	కృత్తిక ఉత్తర ఉ.షా.	రోహిణి హస్త శ్రవణం	మృగశీర్ష చిత్రా ధనిష్ఠ	ఆర్ద్రా స్వాతి శతభిష	పునర్వసు విశాఖ పూ.భా.	పుష్యమి అనూరాధ ఉ.భా.	ఆశ్రేష జ్యేష్ఠ రేవతి
కుజ									
10-May-23	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం
30-Jun-23	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం
18-Aug-23	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం
3-Oct-23	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం
16-Nov-23	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం
27-Dec-23	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం
5-Feb-24	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం
15-Mar-24	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం
శుక్ర									
6-Apr-23	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం
2-May-23	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం
30-May-23	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం
6-Jul-23	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం
7-Aug-23	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం
1-Oct-23	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం
2-Nov-23	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం
29-Nov-23	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం
25-Dec-23	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం
18-Jan-24	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం
11-Feb-24	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం
7-Mar-24	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం
31-Mar-24	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం

దోష నివృత్తికై ఆచరించు శాన్తికర్మ సమయములో లోదా దీక్షాకాలములో తప్పనిసరిగా క్షౌరము చేసుకోకూడదు,ఉపవాస దీక్ష చేయవలయును, తైల, మధు, మాంస, భక్షణ చేయకూడదు, అష్టమీ, చతుర్దశిలో దివాభోజనము, ఆదివారము, సంక్రమణం, వ్యతీపాతం, పితృదినములలో రాత్రి భోజనము పనికిరాదు, దీక్షలో ఉండగా తాంబూల భక్షణ చేయకూడదు.

జన్మ నక్షత్రములు (నుండి)	అశ్విని మఘ మూల	భరణి పుబ్బ పూ.షా.	కృత్తిక ఉత్తర ఉ.షా.	రోహిణి హస్త శ్రవణం	మృగశీర్ష చిత్రా ధనిష్ఠ	ఆర్ద్రా స్వాతి శతభిష	పునర్వసు విశాఖ పూ.భా.	పుష్యమి అనూరాధ ఉ.భా.	ఆశ్రేష జ్యేష్ఠ రేవతి
బుధ									
31-Mar-23	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం
7-Jun-23	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం
24-Jun-23	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం
8-Jul-23	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం
24-Jul-23	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం
1-Oct-23	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం
18-Oct-23	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం ల.
6-Nov-23	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం
26-Nov-23	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం
28-Dec-23	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం
7-Jan-24	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం
1-Feb-24	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం
19-Feb-24	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం
7-Mar-24	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం
25-Mar-24	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం
9-Apr-24	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం
రా.కే.									
24-Apr-23	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం
26-Jun-23	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం
28-Aug-23	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం
30-Oct-23	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం
1-Jan-24	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం
4-Mar-24	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం

దేవ గ్రామ గృహే యుద్ధే సేవాయాం వ్యవహారికే నామరాశేః ప్రధానత్వం జన్మరాశిం న చిన్తయేత్

దేవతా పూజలయందు, గృహనిర్మాణాది విషయములలో, గృహపథకములయందు, గ్రామార్వాణ విషయములలో, సేవక, యుద్ధ సమయాలలో, వ్యవహారికమైన పనులయందు వెళ్ళుసమయంలో నామరాశినే ప్రధానంగా చూడవలయును జన్మరాశిని బట్టీ ఫలితములు చెప్పకూడదు.

శ్రీ శోభన వర్ష గురు సంచార రీత్యా నక్షత్ర ఫలితములు

జన్మ నక్షత్రములు (నుండి)	అశ్విని మఘ మూల	భరణి పుబ్బ పూ.షా.	కృత్తిక ఉత్తర ఉ.షా.	రోహిణి హస్త శ్రవణం	మృగశీర్ష చిత్రా ధనిష్ఠ	ఆర్ద్రా స్వాతి శతభిష	పునర్వసు విశాఖ పూ.భా.	పుష్యమి అనూరాధ ఉ.భా.	ఆశ్రేష జ్యేష్ఠ రేవతి
25-Mar-23	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం
8-Apr-23	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం
21-Apr-23	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం
5-May-23	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం
20-May-23	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం
4-Jun-23	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం
21-Jun-23	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం
10-Jul-23	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం
6-Aug-23	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం
3-Oct-23	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం
31-Oct-23	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం
26-Nov-23	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం
3-Feb-24	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం
27-Feb-24	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం
16-Mar-24	జయం	మిశ్రమం	సుఖం	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం
1-Apr-24	విజయం	కష్టం	సుఖం	లాభం	వివాదం	విచారం	జయం	మిశ్రమం	సుఖం

వివాహే సర్వమాంగల్యే
యాత్రాయాం గ్రహగోచరే
జన్మరాశేః ప్రధానత్వం
నామరాశిం న చిన్తయేత్

వివాహ, ఉపనయనాది సర్వ సంస్కార శుభ కర్మల ముహూర్తముల యందు, శాన్తి, పుష్టి కర్మల యందు, యాత్రాసంబంధమైన ప్రయాణములయందు, గోచార ఫలితములను తెలుసుకొను సమయమందు జన్మరాశినే ప్రధానంగా చూడవలయును నామరాశిని బట్టి ఫలితములు చెప్పకూడదు.

Aries

ఆదాయము - 5
వ్యయము - 5
రాజ్యపూజ్యం - 3
అవమానం - 1

మేష రాశి

అశ్విని 1,2,3,4, భరణి 1,2,3,4, కృత్తిక 1 పాదం. చు, చే, చో,చౌ,లా, లీ, లూ, లే, ల, ఆ. అనే అక్షరమల పేర్లు కలవారు.

ఈ సంవత్సరం మిశ్రమ ఫలితములు ఉన్నవి, అనేక ఇబ్బందులు వచ్చుట. అన్ని రంగాలవారికి తెలియని ఆటంకములు, ప్రయత్నించిన పనులు చెడిపోవుట. పొత్తువ్యాపారమందు నష్టములు, మధ్యవర్తిత్వము వల్ల నష్టపోవుట, వృధా కాలయాపన, ఇంటియందు కలహములు, మనస్సునందు తెలియని భయము ఏర్పడుట, అకాల భోజనము, ఉద్యోగస్తులకు స్థానచలనములు, ఇంటియందు శుభకార్య నిమిత్తం ధనము ఖర్చు అగుట, ఆర్థిక పరంగా నమ్మిన వారు మోసము చేయుట, ఇనుము నూనె వ్యాపారస్థులకు లాభములు ఉండుట, రియల్ ఎస్టేటు వ్యాపారమందు నష్టములు, డాక్టర్లకు వృత్తియందు అనుకూలత, కోర్టుయందు అపజయము వచ్చే సొమ్ము రాకుండుట, విద్యార్థులు శ్రమచే ఫలితములు వచ్చుట, వ్యవసాయమందు ధనము రాకుండుట, పెద్దవారితో స్నేహము చేయుట, మంచివారితో వైరము వలన కంట్రాక్టులకు నష్టములు కలుగుట, స్త్రీలకు పని వత్తిడి వల్ల అనారోగ్యము నరాలకు సంబంధించిన వ్యాధులు వచ్చుట, **వత్సరార్థమున** నిర్మాణ పనులు అనుకూలమగుట, ఇంటిలో శుభకార్యములు చేయుట, శుభమూలకముగా బంధుమిత్రులతో సంబంధములు వృద్ధి అగుట భూములు, ఆభరణములు వాహనాదులు కొనుట, ఉద్యోగమునందు అనుకూలత ఏర్పడుట, ప్రముఖుల పరిచయముతో లాభములు చేకూరుట, చెరువుల దిగుబడి ప్రారంభంలో నష్టము కలిగించినా రెండవమారు అనుకూలించుట, రాజకీయ నాయకులకు ప్రజాసానుకూలత కలుగుట, క్రీడాకారులు పోటీలయందు విజయం సాధించి ప్రభుత్వ పురస్కారములు పొందుట, నిరుద్యోగులు స్థిరపడుట, కళాకారులు, సినిమా, టీ.వి. పరిశ్రమలవారు ఇండస్ట్రీలో నిలదొక్కుకొనుట జరుగును.

Taurus

ఆదాయము - 14
వ్యయము - 11
రాజ్యపూజ్యం - 6
అవమానం - 1

వృషభరాశి

కృత్తిక 2,3,4, రోహిణి 1,2,3,4, మృగశీర్ష 1,2 పాదాలు,ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వు, వే, వో. అనే అక్షరములు పేర్లు కలవారు.

ఈ సంవత్సరం మిశ్రమ ఫలితములు ఉన్నవి, తలచిన కార్యములు అవలీలగా నెరవేరుట. మనస్సునందు సంతోషము గృహములో శుభకార్యములు జరుగుట, విందు వినోదాలలో పాల్గొనుట, బంధుమిత్రులతో కలయిక, భూ, గృహ, ధన ధాన్యలాభములు, తీర్థయాత్రలు చేయుట, వ్యవసాయమందు లాభములు చేకూరుట, అపరధాన్య లాభములు, రియల్ ఎస్టేట్ వ్యాపారమందు విశేష లాభములు కలుగుట, లేడీస్ ఎంపోరియం, బట్టల వ్యాపారస్తులకు, పుస్తక వ్యాపారస్తులకు లాభములు చేకూరుట, నూతన వ్యాపార ప్రయత్నములు లాభించుట, శ్రమచే పైచదువులకు విదేశాలకు వెళ్ళుట. యజ్ఞయాగాదులు చేయుట, వస్తువాహన ఆభరణములు, భూములు కొనుట, లాయర్లకు మంచిపేరు వచ్చుట, ప్రముఖులతో పరిచయము ఏర్పడుట, **వత్సరార్థమున** డాక్టర్లకు, వ్యాపారస్థులకు నష్టములు వాటిల్లుట, ఉద్యోగస్థులకు స్థానచలనములు, విద్యా ఆటంకములు, సమయానికి చేతికి వచ్చే ధనము రాకుండుట, స్త్రీలకు కుటుంబపరమైన ఇబ్బందులు కలుగుట, ఆర్థిక ఇబ్బందులు, కలహములు పెరుగుట, అనారోగ్య భయము పెరుగుట, అకాల భోజనము, దూరదేశప్రయాణములు చేయవలసి వచ్చుట, చేపలు, రొయ్యలు, చెరువులో పనులు చేయు వారికి సామాన్యముగా ఉండుట, రాజకీయ నాయకులకు అనుకూలత తగ్గుట, ప్రజలతో మైత్రి తగ్గుట, విద్యార్థులకు పరీక్షలలో ఉత్తీర్ణత శాతము వచ్చుట, టి.వి, సినిమా ఇండస్ట్రీలో రంగములలో యున్న వారికి అవకాశములు కలిసిరాకపోవుట జరుగును.

Gemini

ఆదాయము - 2
వ్యయము - 11
రాజ్యపూజ్యం - 2
అవమానం - 4

మిథున రాశి

మృగశీర్ష 3,4, ఆర్ద్రా 1,2,3,4, పునర్వసు 1,2,3 పాదాలు, కా, కృ,కీ, కూ, ఘ, ఙ్ఞ, ఙ్ఞా, ఛా,కే,కో,హా. అనే అక్షరమలు పేర్లు కలవారు.

ఈ సంవత్సరం సాంఘికంగా ఆర్థికంగా మంచి పురోభివృద్ధిని సాధించగలుగుట, మీ మాటకు ఎదురులేక సాఫీగా సాగుట, గత సంవత్సరము కంటే అన్ని రంగములందు ఈ సంవత్సరము అభివృద్ధి కన్పించుట, వ్యవసాయదారులకు అధిక దిగుబడి వచ్చుట, అన్ని రకముల వాణిజ్య పంటలు బాగుగా ఫలించుట, నిర్మాణాది పనులు చేపట్టుట, కోర్టు వ్యవహారములు అనుకూలంగా తీర్పు లభించుట, సోదర వర్గీయులలో తగువులు తగ్గుట, ధనము ఖర్చుచేసి మరీ నూతన వాహనాది విలాస వస్తువులు కొనుగోలుచేయుట, వెండి లేదా బంగారం నిల్వ చేయుట, వ్యాపారముల వారికి లాభములు చేకూరుట, వస్త్రముల, బంగారం, వెండి వ్యాపారస్థులకు, నిల్వదారులకు లాభములు కలుగుట, విద్యా రంగములో నున్న వారికి ఫైనాన్స్ రంగముల వారికి సంఘములో గౌరవమర్యాదలు పెరుగుట, స్థిరాస్థిని వృద్ధి చేయుట, నూతన వ్యాపారములు ప్రారంభించుట, వ్యాపారములో స్థిరత్వం పొందుట, ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగములందు పనిచేయు ఉద్యోగస్థులకు ప్రమోషన్స్, ఇంక్రిమెంట్స్ పెరుగుట, కార్మికులకు బోనస్సులు వచ్చుట, చేపలు,రొయ్యలు, చెఱువులు వారికి కూడా దిగుబడి బాగుగా వచ్చుట, రాజకీయరంగమునందున్న వారికి ప్రజలలో మంచి గుర్తింపు లభించుట, అధిష్టాన వర్గం వారితో అనుకూలత కలుగుట, విద్యార్థులకు చదువుల ద్వారా మంచి గుర్తింపు పొందుట, క్రీడాకారులు పోటీలయందు విజయం సాధించి ప్రభుత్వ పురస్కారములు పొందుట, కళాకారులు, సినిమా, టీ.వి. పరిశ్రమలవారు ఇండస్ట్రీలో నిలదొక్కుకొనుట జరుగును.

Cancer

ఆదాయము - 11
వ్యయము - 8
రాజ్యపూజ్యం - 5
అవమానం - 4

కర్కాటక రాశి



పునర్వసు 4, పుష్యమి 1,2,3,4, ఆశ్రేష 1,2,3,4 పాదాలు, హీ,హూ,హే, హొ,డా,డి, డూ,డే, డో. అనే అక్షరమలు పేర్లు కలవారు.

ఈ సంవత్సరం ఋణబాధలు తగ్గుట, మిత్రుల సహాయ సహకారం లభించుట, గత కొద్దికాలముగా పడుతున్న ఇబ్బందులు తొలుగుట, గ్రహబలముచే అన్నింటియందు మీదే పై చెయ్యి, గృహ నిర్మాణాది పనులు పూర్తి చేయుట, గృహంలో వివాహాది శుభకార్యములు జరుగుట, కోర్టు వ్యవహారములలో విజయము లభించుట, పెద్ద పెద్ద వ్యవహారములు కూడా చాల సులువుగా పూర్తి అగుట, కుటుంబ వ్యక్తులతో సఖ్యత ఏర్పడుట, కళత్ర వర్గంవారితో కొంత యిబ్బంది ఉండుట, వ్యాపారస్థులకు చేయు వ్యాపారములందు లాభములు వచ్చుట, చిన్న చిన్న వ్యాపారస్థులకు లాభములు కలుగుట, జాయింట్ వ్యాపారస్తులకు ఆకస్మిక ధనయోగములు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు ప్రైవేటు వర్గంలో వారికి ప్రమోషన్స్ & ఇంక్రిమెంట్స్ పెరుగుట, వ్యవసాయదారులకు పంటలు బాగుగా ఫలించి ఋణవిముక్తులగుట, స్థిరాస్థిని పెంపొందించుకొనుట, చెఱువుల వ్యాపారము వారికి చేపలు, రొయ్యలు దిగుబడి బాగా పెరిగి చక్కటి లాభాలు కలుగుట, రాజకీయ నాయకులకు మంచి గుర్తింపు కలుగుట, అందిన పదవి తో ప్రజల మన్ననలకై అభివృద్ధి పనులు చేయుట, అధికార పక్షం నాయకుల మన్నన పొందుట, విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులగుట, ఇంజనీరింగ్ మెడికల్, లా ఎంట్రన్స్ పరీక్షలు వ్రాయువారు మంచిర్యాంకులు పొందుట, క్రీడాకారులకు పాల్గొన్న పోటీలలో విజయం లభించుట, పథకములు పొందుట, మంచి అభివృద్ధి ఏర్పడుట, స్థానచలనములు ఏర్పడుట, నిరుద్యోగులకు, అవివాహితులకు అనుకూల సమయమలేర్పడుట జరుగును.

Leo

ఆదాయము - 14
వ్యయము - 2
రాజ్యపూజ్యం - 1
అవమానం - 7

సింహ రాశి

మఘ 1,2,3,4, పుబ్బ 1,2,3,4, ఉత్తర 1 పాదం, మా, మీ, మూ, మే,మో, టా, టీ, టూ,టే. అనే అక్షరమలు పేర్లు కలవారు.

ఈ సంవత్సరం కళత్రమునకు ఆరోగ్య భంగములు కలుగుట, శారీరక కష్టములు, ఉద్యోగస్తులకు ట్రాన్స్ఫర్లు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు పై అధికారుల వలన యిబ్బందులు ఏర్పడుట, అకాలభోజనములు, అనవసర ప్రయాణములు చేయవలసివచ్చుట, నరములకు సంబంధించిన ఇబ్బంది కలుగుట, ఆర్ధికంగా కష్టములు కలుగుట, ఊహించని ఖర్చులు ఎదురగుట, అప్పులు చేయుట వలన ఒక్కొక్క సమయాన అప్పుల వారితో మాటలు పడవలసివచ్చుట, ఆరోగ్య భంగములు, మానసిక ప్రశాంతతను కోల్పోవుట, శతృవుల వలన ఇబ్బందులులేర్పడుట, పిత్రార్జిత ఆస్తిని కోల్పోవుట, స్థిరాస్థి విషయములో ఇబ్బందులు కలుగుట, మధ్యవర్తిత్వముల వలన ఇబ్బందులు వచ్చుట, ఇతరుల వలన మోస పోవుట, సంతానం ద్వారా అనుకూలత ఏర్పడుట, కార్మిక వర్గం వారికి అధికారులతో మాట పట్టింపులు వచ్చుట, కూలి పనులు, చేతిపని చేయు వారికి ఆరోగ్యభంగములు కలుగుట, వ్యవసాయదారులకు మొదటి పంటలో నష్టము వాటిల్లుట, రెండవ పంట లాభించుట, రొయ్యలు, చేపలు, చెరువుల వారికి అనుకోని నష్టములు కలుగుట, దిగుబడి తగ్గుట, రాజకీయ నాయకులకు ప్రజలలో వ్యతిరేకత ఏర్పడుట, అధికారులకు, నాయకులకు తగిన గుర్తింపు లేకపోవుట, ధనము మంచినీళ్ళలా ఖర్చుఅగుట, విద్యార్థులకు పరిక్షలలో సామాన్యమైన మార్కులు వచ్చుట, ఎంట్రన్స్ పరిక్షలలో ఇబ్బందులు కలుగుట, నిరుద్యోగులకు ఆశించిన ఫలితములు రాకపోవుట, వైవాహిక ప్రయత్నములు కష్టతరముగా సాగుట జరుగును.

Virgo

ఆదాయము - 2
వ్యయము - 11
రాజ్యపూజ్యం - 4
అవమానం - 7

కన్య రాశి

ఉత్తర 2,3,4, హస్త 1,2,3,4, చిత్ర 1,2 పాదాలు, టో,పా, ష, పి, పూ,షం, క్షే, ణా, ఠా. అనే అక్షరమలు పేర్లు కలవారు.

ఈ సంవత్సరం కుటుంబములో వ్యతిరేకత, వ్యాపారములయందు నష్టములు, జాయింటు వ్యాపారములు చేయువారు మనస్పర్ధలతో, కలహములతో విడిపోవుట, ఉమ్మడికుటుబములో చిన్న సమస్యలలో వివాదాలు పెరిగి విడిపోవుట, అనేక దుస్సంఘటనలు జరుగుట, వాహన పరమైన ఇబ్బందులు వచ్చుట, న్యాస్థానములకు వెళ్లవలసి వచ్చుట, భార్య భర్తల మధ్య అవగాహన లోపించి ప్రతి చిన్న విషయానికి వాదోపవాదములకు దారి తీయుట, కళత్ర వర్గం వారితో విరోధాలు కలుగుట, కుటుంబంలో శస్త్ర చికిత్సలు, ఆదాయమునకు మించిన ఖర్చులచే అప్పులు చేయవలసివచ్చుట, ప్రభుత్వ ఉద్యోగస్తులకు పై అధికారుల వలన యిబ్బందులు ఎదుర్కొనుట, అనుకూలము లేని ప్రదేశములకు బదిలీలు అగుట, నిరుద్యోగులకు నిరాశే మిగులుట, కళాకారులకు మరియు సినిమా, టి.వి. పరిశ్రమల వారికి అవకాశములు మధ్యమముగా ఉండుట, గతములో రావలసిన ధనము లభించుట, చిన్న చిన్న వ్యాపార వర్గముల వారికి లాభములు మధ్యముగా ఉండుట, రక్షణ శాఖ, పోలీసు మరియ మిలటరీ శాఖల వారికి గుర్తింపులు వచ్చుట, వ్యవసాయ దారులకు పంటలు బాగుగా పండినప్పటికీ ఆశించినంతగా లాభములు పొందలేకపోవుట, చేపలు,రొయ్యలు చెరువులలో పనులు చేయు వారికి నష్టసూచనలు, రాజకీయ వర్గం వారికి స్వపక్ష వ్యతిరేఖతలు ఏర్పడుట, విద్యార్థులకు అశ్రద్ధ వలన జ్ఞాపకశక్తి లోపించి పరీక్షలలో మార్కులు తగ్గుట, విద్యార్థులు కష్టము చేత మంచి ర్యాంకులు లభించుట, వైవాహిక విషయములలో ఆటంకములు కలిగిననూ అనుకూలత ఏర్పడుట జరుగును.

Libra — తుల రాశి

ఆదాయము - 14
వ్యయము - 11
రాజ్యపూజ్యం - 7
అవమానం - 3

చిత్ర 3,4, స్వాతి 1,2,3,4, విశాఖ 1,2,3 పాదాలు, పే,పో, ప్ర,రా,రీ,శ్రీ,బ్ర,రూ,రే,రో, ద్రో,ద్రౌ,త,తీ,తూ,తే. అనే అక్షరములు పేర్లు కలవారు.

ఈ సంవత్సరం అన్ని రంగముల వ్యాపారముల వారికి అభివృద్ధి కన్పించుట, సాంఘికంగా మానసికంగా ఆర్థికంగా బలపడుట, ఆదాయం సంతృప్తిగా నుండుట, మిగులు బడ్జెట్ లో ఉండుట, స్థిరాస్థిని కొనుగోలుచేయుట, నూతన వాహనాది విలాస వస్తువులు తీసుకొనుట, మిత్రుల సహాయ సహకారములు లభించుట, సోదర వర్గం వారు కలిసి ఉండుట, భూగృహ వసతులు పెరుగుట, గృహయోగం కలుగుట, గృహంలో శుభ కార్యములు జరుగుట, అప్రయత్న ధన లాభములు, కోర్టు వ్యవహారములయందు లాభించుట, ప్రభుత్వ పరంగా కావలసిన పనులు త్వరితముగా పూర్తియగుట, వ్యాపార వర్గీయులకు ఏ వ్యాపారం చేసినా రాణింపు ఉండుట, గతంలో చేసిన ఋణములు తీరిపోవుట, ఫైనాన్స్, వెండి, బంగారం షేర్ మార్కెట్ రంగములోని వారికి రాణింపు ఉండుట, ప్రభుత్వ లావాదేవీలు అనుకూలంగా ఉండుట, ప్రభుత్వ ఉద్యోగస్తులకు రావలసిన ప్రమోషన్స్ వచ్చుట, కార్మికులకు బోనసులు లభించుట, జీతాలు పెరుగుట, పర్మినెంట్ అగుట, వ్యవసాయదారులకు దిగుబడి అధికంగా వచ్చుటచే లాభములు బాగా వచ్చుట, చేపలు,రొయ్యలు, చెఱువులలో చేయు వారు మంచి దిగుబడితో అధిక లాభములు పొందుట, రాజకీయనాయకులు అనుకూలముగా ఉండుట, ప్రజల మన్ననలకై ధనము వ్యయము చేయవలసి వచ్చుట, హామీలు తీర్చుట, విద్యార్థులకు పరీక్షలందు మంచి మార్కులు వచ్చుట, ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులగుట, క్రీడాకారులు విజయము సాధించుట, కళాకారులకు అవకాశములు మెరుగు పడుట, తగినటువంటి గుర్తింపులు వచ్చుట జరుగును.

Scorpio — వృశ్చిక రాశి

ఆదాయము - 5
వ్యయము - 5
రాజ్యపూజ్యం - 3
అవమానం - 3

విశాఖ 4, అనూరాధ 1,2,3,4, జ్యేష్ఠ 1,2,3,4 పాదాలు, తో, నా, నీ, నూ, నే, నో, యా, యీ, యూ. అనే అక్షరములు పేర్లు కలవారు.

ఈ సంవత్సరం మిశ్రమముగా కలదు, గృహ నిర్మాణాది పనులు కలిసి వచ్చుట, విలువైన వస్తువులు కొనుగోలుచేయుట, ఆర్థికంగా, కీర్తి పరంగా నిలదొక్కుకోగలుగుట, శుభకార్యముల మూలకముగా ధన వ్యయం చేయుట, నిర్మాణాది పముల ప్రయత్నములు ప్రారంభమగుట, ఆదాయం కంటే ఖర్చులు పెరుగుట, స్థిరాస్థిని వృద్ధిని చేయుట, నూతన వాహనములు తీసుకొనుట, అప్రయత్న ధన లాభములు, భార్యభర్తలకు మధ్య అన్యోన్యత తగ్గుట, కుటుంబపరంగా సమయము కేటాయించలేకపోవుట వలన ఇబ్బందులు వచ్చుట, పెద్దల సహకారముతో అనుకూలతలు ఏర్పడుట, ప్రభుత్వపరంగా ఇన్కంటాక్స్ దాడులు జరుగుట, తీర్థ యాత్రలు చేయుట, బంధు మిత్రులతో విహారములకు వెళ్లుట, నూనె, ఇనుము, స్టీల్, ఇసుక, కంకర, బొగ్గు నలుపు సంబంధించిన వ్యాపారస్థులు సరుకులు నిల్వ చేయుటచే లాభములు పొందగలుగుట, ప్రభుత్వ ఉద్యోగస్తులకు మరియు బ్యాంకులో వారికి అనుకూలములు ఏర్పడుట, స్థిరాస్థి వృద్ధిచేయుట, వ్యవసాయదారులకు దిగుబడి పెరిగి లాభములు కలుగుట, ప్రత్తి, వరి, చెఱకు, ధాన్యములు పండించు రైతులకు లాభములుకలుగుట, రాజకీయ వర్గం వారికి గుర్తింపు కలిగిన పదవులు లభించుట, ప్రజలలో గౌరవమర్యాదలు పెరుగుట, విద్యార్థులకు అనుకూల వాతావరణములేర్పడుట, పరీక్షలలో ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులగుట, ఎంట్రన్స్ పరీక్షలందు మంచి ర్యాంకులు పొందుట, క్రీడాకారులకు తగిన గుర్తింపులు వచ్చుట, నిరుద్యోగులకు ఉద్యోగఅవకాశములు కలుగుట, వైవాహిక శుభప్రయత్నములు సఫలమగుట జరుగును.

Saggitarius — ధనస్సు రాశి

ఆదాయము - 8
వ్యయము - 11
రాజ్యపూజ్యం - 6
అవమానం - 3

మూల 1,2,3,4, పూర్వాషాఢ 1,2,3,4, ఉత్తరాషాఢ 1 పాదం, యె,యే,యో,బా,బి,బూ,ధా,భా,భై,డా,బే. అనే అక్షరమలు పేర్లు కలవారు.



ఈ సంవత్సరం మిశ్రమ ఫలితములు ఉన్నవి, ధనము చేతిలో నిలబడుట కష్టమగుట, ఆదాయం బాగున్నప్పటికి ఖర్చులు పెరుగుట, ఎంత ధనం వచ్చినా అంతా ఖర్చగుచుండుట, అవసరాలకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా ఉండుట, నూతన వ్యవహారాలు గృహ సంబంధమైన పనులు కలిసివచ్చుట, శస్త్ర చికిత్స అవసరమగుట, వాహన పరమైన ప్రమాద సూచన, కుటుంబ సఖ్యత స్త్రీ సుఖములు కలుగుట, పితృ వర్గీయుల వలన ఇబ్బందులు, సోదరుల వలన నష్టములు కలుగుట, పెండింగ్ పనులు పూర్తియగుట, కోర్టు వ్యవహారములలో అనుకూలంగా తీర్పు వచ్చుట, అద్దె ఇళ్లు మార్పులు చేయుట, వ్యాపారస్థులకు లాభములు కలిగిననూ ధనము చేతిలో నిలబడుట కష్టమగుట, విపరీతంగా ఖర్చులు ఉండుట, బంగారం, వెండి మొదలగు వ్యాపారస్థులకు లాభ నష్టములు కలుగుట, చిన్న వ్యాపారస్థులకు ఆశించినంతగా లాభములు లేకపోవుట, ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు లేకపోవుట, ప్రైవేటు వారికి స్థానచలనము కలుగుట, కార్మికులకు యాజమాన్యం వ్యతిరేకతలు, ఉద్యోగభంగములు కలుగుట, వ్యవసాయ దారులకు రెండు పంటలు బాగుగా పండుట, గత సంవత్సరము కంటే ఆదాయం పెరుగుట, ఋణములు తీర్చుట, చేపలు,రొయ్యలు, చెఱువుల వారికి మంచి దిగుబడి రేటు వచ్చుట, రాజకీయ నాయకులకు అధిష్టానవర్గంవారి మెప్పు కలుగుట, ఆధిక్యతను నిలబెట్టుకొనుట, విద్యార్థులకు పరీక్షలలో మంచి ర్యాంకులు పొందు యోగం కలుగుట, క్రీడాకారులు అనుకూలత లేకపోవుట, కళాకారులకు స్థిరత్వం లభించుట జరుగును.

Capricorn — మకర రాశి

ఆదాయము - 11
వ్యయము - 5
రాజ్యపూజ్యం - 2
అవమానం - 6

ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం 1,2,3,4, ధనిష్ట 1,2 పాదాలు, భో,జా,జి,జూ,జే, జో,ఖ,గా,గీ. అనే అక్షరమలు పేర్లు కలవారు.

ఈ సంవత్సరం ఏదిమాట్లాడినా వివాదముల వలే మాటపట్టింపులు వచ్చుట, గ్రహానుగ్రహముతో ఎంతటి క్లిష్టమయిన పని అయినా చివరికి పూర్తి చేయగలుగుట, ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఆత్మ ధైర్యంతో ఎదుర్కొని నిలబడుట, శుభకార్యక్రమాదులకై ఆదాయం మంచినీళ్ళ లాగా ఖర్చులు చేయుట, గృహములో శుభకార్యాలు చేయుట, కుటుంబములో ఆరోగ్య భంగములు కలుగుట, వ్యాపారాలు, చేతి వృత్తుల వారికి లాభనష్టాలు సమానముగా యుండుట, నూనె, ఇనుము, స్టీల్, ఫర్నీచర్ వ్యాపారస్థులకు అనుకూలత ఏర్పడుట, ఆశించినంత మేరకు లాభములు రాక ఋణములు చేయవలసి వచ్చును. ప్రభుత్వ ఉద్యోగస్థులకు ప్రభుత్వ పరంగా ఇబ్బందులు కలుగుట, ఉద్యోగస్థులకు స్థానచలనము కలుగుట, అధికార వేధింపులతో పెరుగుట, వ్యవసాయదారులకు పంటలు బాగుగా పండుట, ప్రభుత్వ సంబంధ సహకారములు వెంటనే లభించుట వలన అనుకూలత కలుగుట, చేపలు,రొయ్యలు, చెఱువుల దిగుబడి అనుకున్నంత రాకపోవుట, రాజకీయ వర్గంవారికి మిశ్రమ ఫలితాలు కలుగుట, పదవులు వచ్చినట్లే వచ్చి చేజారిపోవుట, యువ రాజకీయ నాయకులకు నిరాశే మిగులుట, ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెరుగుట, విద్యార్థులకు ఆశించినంత మేరకు విజయం లభించకపోవుట, ఎంట్రన్స్ పరీక్షలు వ్రాయువారు పరీక్షలు బాగానే వ్రాసినా అనుకూలత లేకపోవుట, సినిమా, టీ.వి. పరిశ్రమల వారు ఆశించినంత మేర రాణించలేకపోవుట, అవకాశములు చేజారిపోవుట, దైవానుగ్రహముతో బంధుమిత్రుల సహకారములతో ప్రయత్నములు సఫలీకృతమగుట జరుగును.

Aquarius

ఆదాయము - 11
వ్యయము - 5
రాజ్యపూజ్యం - 5
అవమానం - 6

కుంభ రాశి

ధనిష్ట 3,4, శతభిష 1,2,3,4, పూర్వాభాద్ర 1,2,3, పాదాలు, గూ,గే,గో,గౌ,సా,సీ, సు,సే,సో,దా. అనే అక్షరములు పేర్లు కలవారు.

ఈ సంవత్సరం ఆర్థిక పరంగా అనుకూలత ఉన్ననూ ఖర్చులు అధికమగుట, గౌరవమర్యాదలు పెరుగుట, గృహములో శుభ కార్యములు జరుగుట, స్థిరాస్థిని కొనుగోలు చేయుట, ఖరీదైన వాహనములను,విలువైన సామాగ్రిని కొనుగోలుచేయుట, సంఘములో గౌరవమర్యాదలు పెరుగుట, ప్రముఖులతో పరిచయములు కలుగుట, సంవత్సరార్ధమున భార్యాభర్తల మధ్య అవగాహన అప్పుడప్పుడు లోపించుట, బంగారం, వెండి, ఫ్యాన్సీ కిరాణా మరియు ధాన్యము మొదలగు వ్యాపారస్థులకు లాభించుట, ఇనుము, సిమెంట్, ఆయిల్స్, కాంట్రాక్టర్లకు మరియూ అధిక సిబ్బందికల వ్యాపారస్థులకు కొంత మేర నష్టములు కలుగుట, గవర్నమెంటు తనిఖీల వలన ఇబ్బందులు వచ్చుట, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సంవత్సరం మధ్యలో దూర ప్రాంతములకు బదిలీలు జరుగుట, ఉన్నతాధికారుల వలన ఇబ్బందులు, సస్పెండ్ అగుట, కార్మికులకు అనుకూలంగా ఉండుట, వ్యవసాయదారులకు మొదటి పంట లాభించినా రెండవ పంటలలో నష్టపోవుట, చేపలు,రొయ్యలు, చెఱువుల వారికి రేటు ఉన్ననూ దిగుబడి రాక ధనం మిగలక ఆదాయం ఖర్చులకు సరిపోవుట, రాజకీయంగా పదవి ఉన్న వారు ఉన్నతస్థితికి వెళ్లుట, ప్రజలసహకారం, స్వపక్షం వారి సహకారం లభించుట, విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణులగుట, ఎంట్రన్స్ పరీక్షలు వ్రాయువారు మంచి ర్యాంకులు పొందుట, క్రీడాకారులు కష్టముచేత పథకాలు పొందుట, కళాకారులకు, సినిమా, టీ.వీ పరిశ్రమ వర్గంవారికి ప్రభుత్వ సంబంధ గుర్తింపులు, సన్మానములు వచ్చినట్టే వచ్చి తృటిలో తప్పిపోవుట జరుగును.

Pisces

ఆదాయము - 8
వ్యయము - 11
రాజ్యపూజ్యం - 1
అవమానం - 2

మీన రాశి

పూర్వాభాద్ర4, ఉత్తరాభాద్ర 1,2,3,4, రేవతి 1,2,3,4 పాదాలు, ది,దూ,శ్యం,శ,శ్యా,ఝా,థ, దే,దో,చా,చి. అనే అక్షరములు పేర్లు కలవారు.

ఈ సంవత్సరం కుటుంబలో చిక్కులు, ఆరోగ్య భంగములు కలుగుట, ఆదాయమునకు మించిన ఖర్చులు ఉండుట, సంవత్సరం మధ్యలో అధిక ఖర్చులు, ఋణములు పెరుగుట, బంధు మిత్రాదులతో విరోధములు కలుగుట, మాట పట్టింపులు వచ్చుట, శత్రువుల వలన అనేక యిబ్బందులు కలుగుట, న్యాయపరమైన అనుకూలతలు ఏర్పడుట, భార్యాభర్తల మధ్య అవగాహన అప్పుడప్పుడు లోపించుట, బంగారం, వెండి, ఫ్యాన్సీ కిరాణా మరియు ధాన్యము మొదలగు వ్యాపారస్థులకు లాభించుట, ఇనుము, సిమెంట్, ఆయిల్స్, కాంట్రాక్టర్లకు మరియూ అధిక సిబ్బందికల వ్యాపారస్థులకు కొంత మేర నష్టములు కలుగుట, గవర్నమెంటు తనిఖీల వలన ఇబ్బందులు వచ్చుట, లావాదేవీల యందు ధన నష్టం కలుగుట, ప్రభుత్వ ఉద్యోగస్తులకు సంవత్సరం మధ్యలో దూర ప్రాంతములకు బదిలీలు జరుగుట, ఉన్నతాధికారుల వలన ఇబ్బందులు, సస్పెండ్ అగుట, కార్మికులకు అనుకూలముగా ఉండుట, వ్యవసాయ దారులకు మొదటి పంట లాభించినా రెండవ పంటలలో నష్టపోవుట, చేపలు,రొయ్యలు, చెఱువుల వారికి రేటు ఉన్ననూ దిగుబడి రాక ధనం మిగలక ఆదాయం ఖర్చులకు సరిపోవుట, రాజకీయంగా పదవి ఉన్న వారు ఉన్నతస్థితికి వెళ్లుట, ప్రజలసహకారం, స్వపక్షం వారి సహకారం లభించుట, విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణులగుట, ఎంట్రన్స్ పరీక్షలు వ్రాయువారు మంచి ర్యాంకులు పొందుట, క్రీడాకారులు కష్టముచేత పథకాలు పొందుట, కళాకారులకు, సినిమా, టీ.వీ పరిశ్రమ వర్గంవారికి ప్రభుత్వ సంబంధ గుర్తింపులు రాకపోవుట జరుగును.

దశాంతర్దశా చక్రము

అంతర్దశ	రవి దశ 6 సం॥లు		చంద్ర దశ 10 సం॥లు		కుజ దశ 7 సం॥లు	
	కాలము	మొత్తం కాలం	కాలము	మొత్తం కాలం	కాలము	మొత్తం కాలం
	సం–నెల–రోజు	సం–నెల–రోజు	సం–నెల–రోజు	సం–నెల–రోజు	సం–నెల–రోజు	సం–నెల–రోజు
సూర్య	0–3–18	0–3–18	--	--	---	---
చంద్ర	0–6–0	0–9–18	0–10–0	0–10–0	---	---
కుజ	0–4–6	1–1–24	0–7–0	1–5–0	0–4–27	0–4–27
రాహు	0–10–24	2–0–18	1–6–0	2–11–0	1–0–18	1–5–15
గురు	0–9–18	2–10–6	1–4–0	4–3–0	0–11–6	2–4–21
శని	0–11–12	3–9–18	1–7–0	5–10–0	1–1–9	3–6–0
బుధ	0–10–6	4–7–24	1–5–0	7–3–0	0–11–27	4–5–27
కేతు	0–4–6	5–0–0	0–7–0	7–10–0	0–4–27	4–10–24
శుక్ర	1–0–0	6–0–0	1–8–0	9–6–0	1–2–0	6–0–24
రవి	---	---	0–6–0	10–0–0	0–4–6	6–5–0
చంద్ర	---	---	---	---	0–7–0	7–0–0

అంతర్దశ	రాహు దశ 18 సం॥లు		గురు దశ 16 సం॥లు		శని దశ 19 సం॥లు	
	కాలము	మొత్తం కాలం	కాలము	మొత్తం కాలం	కాలము	మొత్తం కాలం
	సం–నెల–రోజు	సం–నెల–రోజు	సం–నెల–రోజు	సం–నెల–రోజు	సం–నెల–రోజు	సం–నెల–రోజు
రాహు	2–8–12	2–8–12	---	---	---	---
గురు	2–4–24	5–1–6	2–1–18	2–1–18	---	---
శని	2–10–6	7–11–12	2–6–12	4–8–0	3–0–3	3–0–3
బుధ	2–6–18	10–6–0	2–3–6	6–11–6	2–8–9	5–8–12
కేతు	1–0–18	11–6–18	0–11–6	7–10–12	1–1–9	6–9–21
శుక్ర	3–0–0	14–6–18	2–8–0	10–6–12	3–2–0	9–11–21
రవి	0–10–24	15–5–12	0–9–18	11–4–0	0–11–12	10–11–3
చంద్ర	1–6–0	16–11–12	1–4–0	12–8–0	1–7–0	12–6–3
కుజ	1–0–18	18–0–0	0–11–6	13–7–6	1–1–9	13–7–12
రాహు	---	---	2–4–24	16–0–0	2–10–6	16–5–18
గురు	---	---	---	---	2–6–12	19–0–0

అంతర్దశ	బుధ దశ 17 సం॥లు		కేతు దశ 7 సం॥లు		శుక్ర దశ 20 సం॥లు	
	కాలము	మొత్తం కాలం	కాలము	మొత్తం కాలం	కాలము	మొత్తం కాలం
	సం–నెల–రోజు	సం–నెల–రోజు	సం–నెల–రోజు	సం–నెల–రోజు	సం–నెల–రోజు	సం–నెల–రోజు
బుధ	2–4–27	2–4–27	---	---	---	---
కేతు	0–11–27	3–4–24	0–4–27	0–4–27	---	---
శుక్ర	2–10–0	6–2–24	1–2–0	1–6–27	3–4–0	3–4–0
రవి	0–10–6	7–1–0	0–4–6	1–11–3	1–0–0	4–4–0
చంద్ర	1–5–0	8–6–0	0–7–0	2–6–3	1–8–0	6–0–0
కుజ	0–11–27	9–5–27	0–4–27	2–11–0	1–2–0	7–2–0
రాహు	2–6–18	12–0–15	1–0–18	3–11–18	3–0–0	10–2–0
గురు	2–3–6	14–3–21	0–11–6	4–10–24	2–8–0	12–10–0
శని	2–8–9	17–0–0	1–1–9	6–0–3	3–2–0	16–0–0
బుధ	---	---	0–11–27	7–0–0	2–10–0	18–10–0
కేతు	---	---	---	---	1–2–0	20–0–0

వధూవర గుణమేళన చక్రము 18 గుణములకు తగ్గిన పనికిరాదు

	వరుడు	మేషం			వృషభం			మిథునం			కర్కాటకం			సింహ			కన్యా			తుల			వృశ్చికం			ధనస్సు			మకరం			కుంభం			మీనం		
	వధువు	అశ్వి	భర	కృత్తి1	కృత్తి3	రోహి	మృగ2	మృగ2	ఆర్ద్రా	పున3	పున1	పుష్య	ఆశ్లే	మఖ	పుబ్బ	ఉత్త1	ఉత్త3	హస్త	చిత్త2	చిత్త2	స్వాతి	విశా3	విశా1	అనూ	జ్యేష్ఠ	మూల	పూషా	ఉషా1	ఉషా3	శ్రవ	ధని2	ధని2	శత	పూభా3	పూభా1	ఉభా	రేవ
మేషం	అశ్వి	28	33	28	18	23	23	26	18	19	23	32	27	26	30	20	09	10	13	22	28	24	27	35	22	13	26	23	18	21	13	13	09	10	22	31	33
	భర	33	28	28	19	25	16	27	27	26	31	25	26	25	23	30	19	21	04	13	31	23	26	26	28	20	19	24	19	22	03	03	14	17	30	25	35
	కృత్తి1	26	29	28	18	10	16	18	19	18	23	27	23	21	23	23	13	15	18	27	15	15	22	27	33	23	16	10	05	06	18	16	19	10	23	27	20
వృషభం	కృత్తి3	25	26	23	28	19	25	16	16	16	20	23	19	17	19	19	25	26	29	21	10	13	20	25	31	26	19	12	09	17	22	21	23	15	12	15	07
	రోహి	33	33	17	19	28	35	25	25	22	26	29	14	12	26	25	30	32	25	17	16	11	15	32	26	22	28	17	15	18	19	17	20	23	20	21	15
	మృగ2	32	24	24	26	34	28	16	22	21	25	19	21	20	16	23	28	30	16	09	22	17	24	23	26	20	18	22	19	25	10	09	19	21	18	10	21
మిథునం	మృగ2	21	22	13	25	32	24	28	32	31	18	11	13	24	21	26	30	31	17	18	32	26	13	11	14	23	19	24	26	31	16	10	21	22	18	10	21
	ఆర్ద్రా	13	21	13	23	33	32	33	28	24	11	20	15	24	30	22	23	26	25	25	34	26	12	19	05	18	30	27	29	31	23	18	12	16	10	21	21
	పున3	12	19	13	25	29	30	31	25	28	12	20	17	24	28	20	22	25	25	25	33	25	12	20	07	15	28	26	27	31	22	17	12	13	08	18	19
కర్కాటకం	పున1	16	23	17	14	17	17	23	17	18	28	33	30	18	22	14	15	18	20	19	25	18	28	33	20	09	22	19	25	28	20	18	12	14	13	24	25
	పుష్య	24	16	20	16	20	11	18	25	26	33	28	29	20	16	25	26	28	12	11	28	19	26	25	28	17	12	22	25	27	13	11	22	23	28	18	27
	ఆశ్లే	18	18	15	11	06	14	20	21	23	30	29	28	16	18	19	20	22	26	26	24	16	23	29	34	23	18	08	13	16	26	24	27	18	18	20	12
సింహం	మఖ	19	19	15	09	04	11	15	15	14	25	28	24	28	30	27	16	17	22	25	18	17	24	27	35	31	26	16	06	08	21	26	27	20	27	28	20
	పుబ్బ	25	17	17	11	18	19	13	22	10	31	25	26	30	28	33	22	22	08	11	25	19	27	23	26	25	23	30	24	21	07	12	21	26	33	26	34
	ఉత్త1	15	22	17	11	17	15	19	14	22	23	34	27	27	33	28	14	15	12	15	26	15	23	34	20	15	31	29	09	21	12	17	11	15	22	35	33
కన్య	ఉత్త3	18	27	20	18	23	22	22	17	15	10	21	14	24	30	22	28	26	23	15	26	15	17	27	13	14	28	27	27	30	21	15	09	13	16	28	26
	హస్త	18	27	23	20	24	23	24	17	17	12	22	16	26	30	22	25	28	27	19	28	18	20	28	15	17	29	27	29	31	24	19	10	14	16	29	29
	చిత్త2	20	12	24	22	18	10	10	18	16	11	05	19	30	16	20	23	26	28	17	18	25	27	11	25	27	13	21	22	23	19	13	23	15	18	10	19

	వరుడు	మేషం			వృషభం			మిథునం			కర్కాటకం			సింహ			కన్యా			తుల			వృశ్చికం			ధనస్సు			మకరం			కుంభం			మీనం		
	వధువు	అశ్వి	భర	కృత్తి1	కృత్తి3	రోహి	మృగ2	మృగ2	ఆర్ద్ర	పున3	పున1	పుష్య	ఆశ్లే	మఖ	పుబ్బ	ఉత్త1	ఉత్త3	హస్త	చిత్త2	చిత్త2	స్వాతి	విశా3	విశా1	అను	జ్యేష్ఠ	మూల	పూషా	ఉషా1	ఉషా3	శ్రవ	ధని2	ధని2	శత	పూభా	పూభా1	ఉభా	రేవ
తుల	చిత్త2	22	14	27	29	25	17	10	19	17	11	04	18	19	05	10	24	26	25	28	26	33	22	07	21	27	13	21	23	24	21	22	32	24	11	03	12
	స్వాతి	29	31	16	28	22	30	25	26	25	19	22	07	06	19	19	33	36	26	26	28	19	07	28	17	24	29	19	22	24	24	26	26	31	17	21	14
	విశా3	22	22	19	21	17	24	18	19	18	12	12	10	11	13	09	23	26	32	33	18	28	14	16	22	25	19	13	17	18	30	29	30	22	13	13	14
వృశ్చికం	విశా1	18	18	14	18	18	24	24	21	20	16	18	16	14	16	12	09	11	19	28	13	20	28	26	32	22	16	07	12	12	25	23	24	17	24	25	18
	అనూ	27	17	20	25	30	22	17	24	31	26	18	22	18	14	22	18	20	04	14	29	22	27	28	31	17	15	22	26	28	13	11	23	23	31	26	34
	జ్యేష్ఠ	13	19	23	30	25	24	16	11	12	12	20	27	23	17	10	05	06	17	17	23	27	32	28	28	14	18	17	21	22	26	24	20	10	18	29	28
ధనస్సు	మూల	19	27	30	18	14	13	21	17	13	15	24	31	23	17	09	06	08	19	19	16	19	29	22	22	28	18	26	14	16	20	29	23	15	16	26	26
	పూషా	34	26	23	11	20	11	19	29	28	31	21	26	18	16	23	20	22	05	05	21	13	24	24	26	28	28	34	25	24	07	16	26	30	31	24	33
	ఉషా1	31	31	17	04	09	15	24	26	26	28	31	16	08	22	21	19	20	13	13	12	05	15	31	25	27	34	28	13	14	19	22	24	28	29	24	28
మకరం	ఉషా3	27	27	13	17	22	28	18	21	20	27	29	14	13	27	26	21	23	15	15	15	07	06	21	15	22	30	21	28	26	25	15	17	21	28	31	32
	శ్రవ	30	29	12	17	24	32	22	22	23	29	28	18	16	28	27	22	24	17	17	16	09	07	23	18	25	31	21	25	28	28	18	20	22	30	31	25
	ధని2	20	11	25	29	26	16	16	15	13	20	13	27	28	14	19	14	16	12	12	16	20	19	06	20	28	15	21	25	27	28	15	22	17	25	16	23
కుంభం	ధని2	20	11	24	29	25	16	16	25	23	11	04	18	26	12	17	23	25	21	15	19	23	17	04	18	23	10	16	23	25	23	28	32	27	16	07	13
	శత	16	22	27	31	27	26	27	19	18	05	15	21	27	21	11	17	17	31	24	19	25	18	16	14	17	20	18	25	27	30	32	28	18	07	16	17
	పూభా	17	25	18	23	32	31	31	24	21	09	18	12	18	26	15	21	23	23	17	25	17	11	18	14	09	24	22	29	31	25	27	18	28	14	21	20
మీనం	పూభా1	15	22	15	18	26	25	23	16	15	21	31	25	18	24	13	15	15	17	17	24	17	17	26	11	08	22	21	21	23	17	22	13	20	28	32	31
	ఉభా	24	17	19	21	27	17	16	27	25	32	26	27	19	17	26	27	27	09	10	28	17	18	20	22	18	16	23	23	24	08	13	22	27	32	28	34
	రేవ	25	26	12	15	20	27	26	26	25	32	34	20	12	24	23	24	28	19	19	20	11	11	27	22	19	24	14	14	16	16	21	24	25	30	33	28

వధూవరులది ఒకే నక్షత్రమైనపుడు, వధూనామము ముందుండుట అశుభం, వరనామము ముందున్నను ఒకే నామమైన శుభం.

శుభకార్యక్రమములకు యోగ్యమైన తిథివార లగ్న నక్షత్రాదులను తెలియజేయు చక్రము

శుభకార్యములు	తిథులు	నక్షత్రములు	వారములు	లగ్నములు	విశేషములు
శంకుస్థాపన గృహారంభం	2-3-5-7 10-13	అశ్వి, రో, మృగ, పున, పుష్య, ఉప.హ, చిత్త, అనూ, ఉషా, శ్ర, ధని, శ, ఉ.భా., రే	బు-గు-శు	వృష, మిధు, కన్య, ధను, కుం, మీనం	చతుర్ధ, ఆష్టమ శుద్ధి
గృహ ప్రవేశం	2-3-5-7 10-13	రో, మృ, ఉప, అనూ, ఉషా, ధని, శత, ఉ.భా., రే	బు-గు-శు	వృష, మిధు, కన్య, ధను, కుం, మీనం	చతుర్ధ, అష్టమశుద్ధి, వృషభ కలశ శుద్ధి
నిషేకము	2-3-5-7 10-13	అశ్వి, రో, ఉప, హ, ధని, మఖ, మూ, ఉ.భా., శ్ర, శత	బు-గు-శు సో	వృష, మిధు, కన్య, తుల, ధను, కుం, మీనం,	లగ్న శుద్ధి, మాఘాది పంచకం శుభం
గర్భాదానం	2-3-5-7 10-13	రో, మృ, పున, పుష్య.ఉప, హ, చి, స్వా., అనూ, మూ, ఉషా,శ్రవ,ధని, శత, ఉ.భా., రే	బు-గు-శు సో	మే, వృష, కట, కన్య, తుల, ధను, మీన	1-8 శుద్ధి, పంచవ్రత దినములు కానివి.
పుంసవనం సీమంతం	2-3-5-7 10-13	అశ్వి, రో, మృగ, పున, ఉప, హ, చి, స్వా, అనూ, మూ, ఉషా, శ్రవ, శత, ఉభా., రే	బు-గు-శు సో	వృశ్చి, సిం, మీన, ఇతర పుం లగ్నములు	8-9 శుద్ధి 4-6-8 మాసములు
జాతకర్మ నామకరణం	2-3-5-7 10-11-13	అశ్వి, రో అనూ, పు, ఉప, హ, చి, స్వా ఉ.భా., శ్ర, ధని, శత	బు-గు-శు సో	వృష, మిధు, కట, కన్య తుల, ధను, మీనం	అష్టమ శుద్ధి పక్షచ్ఛిద్ర రహితం 1-3-5 మాసములు
డోలారోహణం	2-3-5-7 10-13	అశ్వి, రో, మృ, పుష్య, ఉప, హ, చి, స్వా అనూ, ఉషా, ఉభా, రేవ	బు-గు-శు సో	వృష, మిధు, కన్య, కట, ధను, మీనం	1-3-5 మాసములు అష్టమ శుద్ధి
అన్న ప్రాశనం	2-3-5-7 10-13	అశ్వి, రో, మృ, పున, పు, ఉప, హ, చి, స్వా,అనూ,ఉషా,శ్రవ,ధని, శత, ఉభా, రే	బు-గు-శు సో	వృష, మిధు, ధను, మీన, కన్య	10 శుద్ధి పురుషులకు సరి మాసం, స్త్రీలకు బేసి మాసం
కర్ణవేధ	2-3-5-7 10-13	అశ్వి, మృగ, పున, పు, ఉప, హ, చి, ఉషా, శ్రవధని, ఉభా, అనూ, రే	బు-గు-శు సో	వృష, మిధు, కట, కన్య, ధను, మీనం	అష్టమశుద్ధి 6-7-8 మాసములు శుభం

కేశఖండన	2–3–5–7 10–13	అశ్వి, మృగ, పున, పు, హ, స్వా, శ్ర, ధని, శత, రే	బు–గు–శు సో	వృష, మిధు, కన్య, కట, తుల, ధను, మీనం	ఉత్తరాయణ ప్రథమ యానము
అక్షరాభ్యాసం	2–3–5–7 10–13	అశ్వి, పున, పు, హ, చి, స్వా, అనూ ఆర్ద్రా, శ్ర, రే	బు–గు–శు ఆ–సో	మేష, కట, తుల, మక	అష్టమ శుద్ధి అనధ్యాయ రహితం
ఉపనయనము	2–3–5–7–10 కృష్ణ లో 2–7–3	అశ్వి, మృ, పున, ఉప, హ, చి, స్వాతి అనూ, ఉషా, శ్ర, ధని, శత, ఉభా, రే	బు–గు ఆ–సో	వృష, మిధు, కట, తుల, ధనుస్సు, మీనం	అష్టమశుద్ధి కేంద్రపాపగ్రహ రహితం
వివాహం	2–3–5–7 10–13	రో, మృ,మఖ, ఉప, హ, స్వా, అనూ, మూ, ఉషా, ఉ.భా., రే	సో–శు–బు–గు ఆ–శ	వృష, మిధు, కట తుల, కన్య, ధను, మీన	7 శుద్ధి కేంద్రపాపగ్రహ రహితం మాఘాది పంచకం
నూతన వస్త్రధారణ	2–3–5–7 10–13	అశ్వి,రో,మృ,పుష్య,ఉప,హ,చి, స్వా, వి, అనూ, మూ, ఉషా, శ్ర, ధ, శత, ఉభా, రే	సో–బు–గు శు	వృష, మిధు, కట, కన్య తుల, ధను, మీన	3–8 శుద్ధి
కూపారంభం బోర్ వేయుటకు	2–3–5–7–10 13	రో, పు, మృ, ఉప, అనూ, జ్యే, ఉషా, మూ, శ్ర, ధని, శత, ఉభా, కృత్తి, పుబ్బ, పూషా, విశా	సో–బు–గు–శు	కట, మకర, మీన, శుభం కుం, వృ,	3 శుద్ధి లగ్నమందు చంద్ర గురు శుక్రులు
ప్రయాణం	2–3–5–7 10-13	రో, మృ, ఉప, హ, అనూ, మూ, శ్రవ, ధని, రే	సో–గు–శు	మేష, వృష, మీనం, కటక, తుల, ధను	వార శూలలు పనికిరావు
దేవతా ప్రతిష్ఠ	2–3–5–7 8–10–12–13	అశ్వి, రో, పున, పు,ఉత్తరాత్రయం,చి, స్వా, అనూ, శ్ర,ధని, శత, రే, (దేవ నక్షత్రం)	ఆ–సో–బు గు–శు	వృష, సిం, మిధు, కన్యా, ధను, కుంభ, మీనం	సౌమ్య దేవతలకు ఉత్తరాయణం ఉగ్ర దేవతలకు దక్షిణాయణం
వాణిజ్యం	2–3–5–10	అశ్వి, రో, మృ, పుష్య, హ, చి, స్వా, అనూ, ఉషా, శత, రే	ఆ–బు–గు శు	కట, వృష, మిధు, కన్య, తు, ధను, మీనం	ఏకాదశ శుద్ధి శుభులకు కేంద్రస్థితి

శ్లో॥ గ్రహమైత్రం ద్విజాతీనాం ! క్షత్రియాణాం గణస్తథా !
కన్యాదూరంతు వైశ్యానాం ! శూద్రానాం యోనిరేవచ !!

అను ప్రమాణము చే బ్రాహ్మణులకు గ్రహమైత్రి, క్షత్రియులకు గణపొంతన,వైశ్యులకు స్త్రీ దీర్ఘ పొంతన,శూద్రులకు యోని పొంతన పరిశీలించ వలయును.

గ్రహమైత్రి పొంతన నిర్ణయం

గ్రహములు	రవి	చంద్రుడు	కుజుడు	బుధుడు	గురుడు	శుక్రుడు	శని
మిత్రులు	చం,కు,గు.	ర,బు.	ర,చం,గు.	ర,శు.	ర,చం,కు.	బు,శ.	బు,శు.
సములు	బు.	కు,గు,శు,శ.	శు,శ.	కు,గు,శ.	శ.	కు,గు.	గు.
శతృవులు	శు,శ.	లేరు.	బు.	చం.	బు,శు.	ర,చం.	ర,చం,కు.

పై చక్రము నైసర్గికమగు శతృత్వమును,మిత్రత్వమును,సమత్వమును తెలియజేయునది.

విశేష యోగమున శతృత్వ మిత్రత్వ నిర్ణయం :-

1. రాశిచక్రమునందు గ్రహమునకు 2-3-4-10-11-12 స్థానములయందుగల గ్రహములు తాత్కాలిక మిత్రులగుదురు.
2. రాశిచక్రమునందు గ్రహమునకు 1-5-6-7-8-9 స్థానములయందుగల గ్రహములు తాత్కాలిక శతృవులగుదురు.
3. నైసర్గిక మిత్రులు తాత్కాలిక మిత్రులైన అధిమిత్రులగుదురు.
4. నైసర్గిక శత్రువులు తాత్కాలిక శత్రువులైన అధిశత్రువులగుదురు.
5. నైసర్గిక మిత్రులు తాత్కాలిక శత్రువులైన లేదా నైసర్గిక శత్రువులు తాత్కాలిక మిత్రులైన సములగుదురు.
6. నైసర్గిక సములు తాత్కాలిక శత్రువులైన శత్రువులే అగుదురు.
7. నైసర్గిక సములు తాత్కాలిక మిత్రులైన మిత్రులే అగుదురు.

వధూవరుల జన్మ రాశ్యధిపతులు/అంశ రాశ్యధిపతులు మిత్రులైన లేదా ఏక రాశ్యధిపతు లైననూ శుభప్రదము. రాశ్యధిపతులు శత్రువులైన పరస్పరం కలహం కలవారగుదురు.

గణ పొంతన నిర్ణయం :-

శ్లో ॥ స్వగణంచోత్తమం ప్రీతి మధ్యమం దైవమానుషం ! అధమం దేవదైత్యానాం!
మృత్యోర్మానుష రాక్షసమ్ !! స్త్రీ రాక్షసం నకర్తవ్యం ! కర్తవ్యం పురుష రాక్షసమ్ !!

వధూవరుల నక్షత్ర గణములు ఏక గణములైన ఉత్తమం,దేవ మనుష్య గణములైన మధ్యమం,దేవ రాక్షస గణములైన అధమం,మానుష రాక్షస గణములైన మరణప్రదం.

పనికి వచ్చు రాక్షస గణములు :- ఆశ్రేష, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, మూల, శతతార ఈ నక్షత్రములలో స్త్రీ రాక్షసమైనను దోషంలేదు. ఏకాధిపత్యమైనను,రాశి,నాడి,యోని, గ్రహమైత్రి మొదలయినవి శుభప్రదములైనపుడు స్త్రీ రాక్షసమైనను దోషము లేదు.

స్త్రీ దీర్ఘ పొంతన నిర్ణయం :-

శ్లో॥ వధూనక్షత్రమారభ్య వరభంచోర్ధ్వ సంస్థితం ! వరభం శుభదంప్రోక్తమితి దైవవిదాంవరైః !!

వధూ నక్షత్రము నుండి వర నక్షత్రం వరకూ లెక్కించగా 1నుండి9 లోపల వచ్చిన కలహప్రదం, 10నుండి18 లోపల వచ్చిన మధ్యమ ఫలం, 19నుండి27 లోపల వచ్చిన పరిపూర్ణ శుభదాయకం. మరియూ వర నక్షత్రమునుండి వధూ నక్షత్రము వరకూ లెక్కించగా 13 నక్షత్రములపైన వచ్చిన పూర్తి సుఖదాయకం. వధూ నక్షత్రము నుండి వర నక్షత్రం వరకూ లెక్కించి 9చే భాగించగా 1 మృత్యువు. 2 ప్రేమ. 3 ఆపద, 4 సుఖం, 5 పీడ, 6 పశులాభం, 7 రోగప్రాప్తి, 8 ప్రజావృద్ధి, 9 శతృవృద్ధి.

యోని పొంతన నిర్ణయం :- కుక్క-లేడి, పాము-ముంగీస, సింహం- ఏనుగు, కోతి-మేక, గుఱ్ఱము-బఱ్ఱె, ఆవు-పులి, పిల్లి-ఎలుక ఇవి పరస్పర వైరములుగా గుర్తించ వలెను. పైన ఉదహరించిన విధంగా పరస్పర వైర నక్షత్ర సంబంధం కల్గిన వధూవరులు నిత్యం తగువులతో జీవింతురు.

నాడీ పొంతన నిర్ణయం :-"భిన్ననాడి శుభావహమ్" భిన్న నాడి అయినచో శుభప్రదం.
ఆదినాడి దోష పరిహార నక్షత్రములు :- ఉ॥ఫ॥, శతతార, పూ॥భా॥, పునర్వసు, ఆర్ద్ర, మూల, అశ్విని ఈ నక్షత్రములలో వధూవరుల నక్షత్రములుండిన నాడీ దోషం లేదు.
మధ్యైకనాడి దోష పరిహార నక్షత్రములు :- పూ॥షా॥, అనూరాధ, ధనిష్ఠ, పుష్యమి, చిత్త, పూ॥ఫ॥, మృగశిర ఈ నక్షత్రములలో వధూవరులుండిన నాడీ దోషము లేదు.
పార్శ్వనాడి దోష పరిహార నక్షత్రములు :- కృత్తిక, ఆశ్రేష, రోహిణి, మఘ, విశాఖ, శ్రవణం ఈ నక్షత్రములలో వధూవరులుండిన నాడీ దోషము లేదు.
ఏక నక్షత్రమైన దోషము లేని నక్షత్రములు :- విశా, ఆర్ద్రా, శ్రవణ, రోహి, పుష్య రేవతి, ఉ.భా. మఘ. ఈ నక్షత్రములలో వధూవరులకు ఏకనక్షత్ర దోషము లేదు.
ఏకపాదమైన దోషము లేని నక్షత్రములు :- కృత్తిక, పున, ఆశ్లే, పూఫ, చిత్త, స్వాతి, విశా, అనూ, ఉషా, శ్రవ, రేవ ఈ నక్షత్రములలో వధూవరులకు ఏకపాద దోషం లేదు.

రాశి పొంతన నిర్ణయం :- స్త్రీ రాశి నుండి పురుష రాశి వరకు లెక్కించవలయును.
2-12 మృత్యువు, 12-2 ఆయువు, 3-11 సౌఖ్యము, 11-3 దుఃఖము, 4-10 ప్రీతి, 10-4 హాని, 5-9 శుభం, 9-5 దరిద్రం, 6-8 లాభం (పాఠాంతరే కలహం), 8-6 పుత్ర లాభం, 7-7 శుభం, ఈ విధముగా రాశి కూటములు తెలియవలెను.

పనికి వచ్చు ద్విర్వాదశములు (2-12):- మీన-మేష. వృష-మిథు. కట-సిం. కన్యా-తుల. వృశ్చి-దను. మక-కుంభం. వీటిలో మొదటిది వధువు రాశి అయుననూ శుభప్రదము.
పనికి వచ్చు ఏకాదశ త్రికములు (11-3) :- వృష-కర్క. ధను-కుంభ. మక-మీనం. వీటిలో మొదటిది వధువు రాశి అయుననూ శుభప్రదము.
పనికి వచ్చు దశ చతుర్థకాలు (10-4) :- కటకం-మేష. వృష-కుంభ. కన్యా-మిథునం. మకరం-తుల. వృశ్చికం-సింహం. మీనం-ధనస్సు. వీటిలో మొదటిది వధువు రాశి అయుననూ శుభప్రదము.
పనికి వచ్చు నవ పంచకములు (9-5) :- కన్యా-వృష. కుంభ-తుల. వృశ్చి-కట. సింహ-మేష. కర్కా-మీనం. వీటిలో మొదటిది వధువు రాశి అయుననూ శుభప్రదము.
పనికి వచ్చు షష్టాకములు (6-8) :- వృష-తుల. వృశ్చి-మేష. కట-ధను. కన్యా-కుంభ. మీన-సింహ. మక-మిధు. వీటిలో మొదటిది వధువు రాశి అయుననూ శుభప్రదము.

శ్లో ॥ ద్విర్ద్వాదశేవా నవ పంచమేవా ! షష్టాష్టకే రాక్షస కన్యకాయా : !
ఏకాధిపత్యం ఉభయోస్సఖిత్వం ! పాణిగ్రహే మంగళ మాతనోతు !!

ద్విర్ద్వాదశములైనను, నవపంచకములైనను, షష్టాష్టకములైనను, స్త్రీ రాక్షసమైనను, ఏకాధిపత్యమైనచో పై కూటములు దోషములు కావు. **(వసిష్ఠ సంహిత, విద్యామాధవీయం)**

త్రిజ్యేష్ట వివరము

జ్యేష్ఠే మాసి కరగ్రహో నశుభకృజ్జ్యేష్ఠాంగనా పుత్రయోః । జ్యేష్ఠేమాస్యపి జాతయోశ్చయదివా జ్యేష్ఠోడు సంభూతయోః ।
దంపత్యోర్యది యోన కేన విధినా జ్యేష్ఠాత్రయం చాస్తిచే । త్రిజ్జ్యేష్ఠాహ్వయదోషదోహి సతతం నాపాద్యగర్భద్వయే ॥
అద్యగర్భ ప్రసూతాయాః కన్యకాయా పరస్యచ । జ్యేష్ఠమాసే నకుర్వీత కదాచిదపి మంగళమ్ ॥ **॥కాలామృతం॥**
ప్రథమగర్భంలో జన్మించిన వరుడు, ప్రథమగర్భంలో జన్మించిన వధువునకు జ్యేష్ఠమాసము యందు వివాహము చేయుటను లేదా వధూవరులలో ఒకరు ప్రథమగర్భ జనితులు, మరొకరు జ్యేష్ఠానక్షత్ర జాతకులైనపుడు జ్యేష్ఠమాసము యందు వివాహము చేయుటను త్రిజ్యేష్ట అందురు. ఇటువంటి సమయమున జ్యేష్ఠమాసముయందు కాక వేరొక మాసమందు వివాహము చేసిన త్రిజ్యేష్ఠ దోషముండదు. దీనియందు జ్యేష్ఠం ఒక్కటి శుభప్రదం. రెండు జ్యేష్ఠములు మధ్యమము. మూడు జ్యేష్ఠములు హాని కలుగును. ఒకరు జ్యేష్ఠులై ఇంకొకరు ద్వితీయ గర్భ సంజాతులైన దోషము లేదు.

కుజదోషం వివరణ

ధన వ్యయెచ పాతాళె జామిత్రె చాష్టమె కుజె ! స్త్రీణాం భర్తృ వినాశ స్యాత్పుంసాం భార్యా వినశ్యతి !!

వధూవరుల జన్మజాతకములయందు లగ్నాదిగా 2,4,7,8,12, స్థానములలో కుజుడు ఉన్నయెడల కుజదోషము అనబడును. ఈ దోషము వరుని జాతకమునందు వుంటె భార్యా వియోగం, వధువు జాతకమునందు వుంటె భర్తృ వియోగం, వధూవరుల ఇద్దరి జాతకములయందు కుజదోషం వున్నట్లయితే పూర్తి శుభప్రదం.

కన్యా మిథున యోర్వాపి తులా వృషభయోరపి । సంపూర్ణ దోష కారీ స్యాత్రిపాద్దోషం శనేర్గృహే ॥
దోషమర్ధం గురుక్షేత్రే స్వక్షేత్రే పాద దోషకృత్ । కుజః కటక లగ్నస్య సింహస్య చ న దోషకృత్ ॥
ద్వితీయే భౌమ దోషస్తు యుగ్మ కన్యకయోర్వినా । ద్వాదశే భౌమ దోషస్తు వృష తౌళిక యోర్వినా ॥
చతుర్థే భౌమ దోషస్తు మేషవృశ్చిక యోర్వినా । సప్తమే భౌమ దోషస్తు నక్ర కర్కట యోర్వినా ॥
అష్టమే భౌమ దోషస్తు ధనుర్మీన ద్వయోర్వినా ॥ కుంభే సింహే న దోషస్స్యాత్ ప్రత్యక్షం దేవ కేరళే
గురుమంగళ సంయోగే భౌమదోషో నవిద్యతే । చంద్రమంగళ సంయోగే భౌమదోషో నవిద్యతే ॥

కన్యా, మిథున తులా, వృషభ లగ్న జాతకులకు కుజదోషము కలిగెనేని పరిపూర్ణముగా బాధించును. మకర కుంభ లగ్న జాతకులకు కుజదోషము కలిగెనేని ముప్పాత్రిక పాళ్ళు బాధ కలిగించును. ధనుర్మీన లగ్నజాతకులకు కుజదోషము కలిగెనేని అర్థభాగము బాధ కలిగించును. మేష వృశ్చిక లగ్న జాతకులకు కుజదోషము కలిగెనేని పావు భాగము బాధ కలిగించును.

మిథున కన్యా లగ్న జాతకులకు ద్వితీయ భౌమదోషము వుండదు. వృషభ తులా లగ్న జాతకులకు ద్వాదశ భౌమదోషము వుండదు. మేష వృశ్చిక లగ్నజాతకులకు చతుర్థ భౌమదోషము వుండదు. మకర కర్కాటక లగ్న జాతకులకు సప్తమ భౌమదోషము వుండదు. ధనుర్మీన లగ్నజాతకులకు అష్టమ భౌమదోషము వుండదు. కుంభలగ్నజాతకులకు సింహ లగ్నజాతకులకు ఏ స్థానమందు కుజుడు వున్ననూ కుజ దోషము వుండదు.

కుజుడు గురునితో చేరినప్పుడు లేదా, చంద్రునితో చేరినప్పుడు కుజ దోషము వర్తించదు. కావున పండితులు జాతకములను పరిశీలించునప్పుడు పై ఆధారములను కూడా గమనించి ఫలిత నిర్ధారణ చేయగలరు. **(వసిష్ఠ సంహిత, నారదసంహిత, దేవకేరళం.)**

కర్తరి విశాఖలలో చేయకూడనివి :- చెట్టు నరుకుట, నూతన వస్త్రధారణం, గర్భదానం, కఱ్ఱతో చేయు పనులు, ఓడిబియ్యం, మట్టెలు, పుట్టు వెంట్రుకలు, స్తంభం, కడప, వ్యవసాయారంభం, గృహారంభం, కొత్త ధాన్యం భుజించుట, ఆరామ తటాక కూపములు తవ్వుట, కొత్త బండినెక్కుట చేయకూడదు.

కర్తరి లో చేయదగినివి-మౌంజీబంధే వివాహేచ ప్రవేశే యజ్ఞకర్మణి ! భరణీ కృత్తికా చైవ న దోషో మండపాదిషు ఉపనయనం, వివాహం, గృహప్రవేశం, యజ్ఞం, మండపాదులు గట్టుట చేయవచ్చును.

మౌఢ్యమిలో చేయగూడని పనులు :- గర్భదానం, ఓడిబియ్యం, మట్టెలు, పుట్టువెంట్రుకలు, స్తంభం, కడప, వ్యవసాయారంభం, గృహారంభం, కొత్త ధాన్యం భుజించుట, ఆరామ తటాక కూపములు తవ్వుట, కొత్త బండినెక్కుట, ఉపనయనం, వివాహం, గృహారంభం, గృహప్రవేశం, ప్రతిష్ఠలు మొదలగు శుభకార్యక్రమములు చేయకూడదు.

మౌఢ్యమిలో చేయదగినవి :- దేవతాపూజ, ప్రాయశ్చిత్తము, నక్షత్ర శాంతులు, దోష శాంతులు, మాస ప్రయుక్త పుంసవనాది కార్యక్రమాలు చేయుటకు మౌఢ్యదోషము లేదు.

వర్జ్యంలో చేయదగినవి :- స్నానము, దానము, జపము, నిత్యకర్మలు, దేవతాపూజ, ప్రాయశ్చిత్తము, భుజించుట, మల, మూత్ర విసర్జన చేయుటకు వర్జ్యదోషము లేదు.

జన్మనక్షత్రమందు చేయుదగినవి :- నిషేకము, చౌలము, త్యాగము, అన్నప్రాశనము, వ్యవసాయము, ఉపనయనము, అక్షరాభ్యాసము, పట్టాభిషేకము చేయవచ్చును. స్త్రీలకు వివాహం శ్రేష్ఠం.

జన్మ నక్షత్రమందు చేయగూడనవి :- గర్భాదానం,వివాహం,పుంసవనం,సీమంతం, ప్రయాణం, ఔషధ సేవ, క్షౌరం చేయకూడదు.

నామ నక్షత్ర అవసరము :- ఊరచ్చుబాటు,గ్రామార్వణము,గృహ పథకమునకు, యుద్ధమునకు, జ్వరమునకు వ్యవహారమునకు,దూత కార్యము చేయుటకు దానం చేయునప్పుడు మంత్రమునందు, దేవతాపూజలందు,భూమి కొన్నప్పుడు జన్మనామము ఉన్ననూ పేరు మాత్రమే ప్రధానము కాని జన్మనక్షత్రము కాదు.

జన్మ నక్షత్ర అవసరము :- గృహ నిర్మాణ, గృహ ప్రవేశ, పట్టబంధ, రాజ్యాభిషేక, వ్యవసాయ ఆరంభ, ఉపనయన, అన్నప్రాశనం, ఆభరణములు ధరించుటకు, వివాహమునకు జన్మనామము చూచుకోవలెను.

విషకన్యా దోష విషయం :- మూలా నక్షత్రం 1-2-3 పాదములందు పుట్టిన కన్య మామను ఆశ్లేష 1వ పాదము విడచి తక్కిన మూడు పాదములందు జన్మించినది అత్తను జ్యేష్ట 4వ పాదము కలిగిన యువతి బావను, విశాఖ 2వ పాదమున జన్మించిన స్త్రీ మరిదిని హరించును పై నక్షత్రములయందు మిగిలిన పాదములయందు దోషములేదు. ఈదోషము వివాహమప్పుడేనని గ్రహించ వలయును. ఈ అంశము స్త్రీలవరకే వర్తించును.

వివాహ కన్యకు బదులు పేరు పెట్టుటకు విధి

వివాహ సమయమునందు పురోహితుడు జలముతో కూడిన కొత్త కలశమున మర్రి, మామిడి, జువ్వి, నేరేడు, రావి చెట్ల యొక్క బెరడు, తెల్లని ఆవగింజలు, గరిక, రావి చిగుళ్ళతో అలంకరించిన ఆ కలశోదకముచే కన్యకను ప్రోక్షించి ఒక ముత్తైదువుచే కొత్త పేరుతో పిలిపించవలెయును.

వివాహానంతరము చేయగూడని పనులు :- కర్ణవేధ, ఉపనయనము, ఉద్యాపనలు, తీర్థ యాత్రలు, పుట్టు వెంట్రుకలు, గంగాస్నానము, క్షౌరం, గయాశ్రాద్ధం, పిండ ప్రదానములు, ఆరు నెలలలోగా మళ్ళీ వివాహాది శుభకార్యములు చేయకూడదు.

ఏకోదర వివాహ విషయం :- ఒక తల్లి పిల్లలకు ఒకే సమయమున ఒకే సంస్కారము చేయకూడదు. ఆరు మాసముల తర్వాతగాని, ఒక సంవత్సర భేదమునగాని చేయ వచ్చు. అన్నదమ్ములకు అక్క చెల్లెండ్లను ఇవ్వకూడదు. అట్లు చేసిన ఒకరు నష్టపోదురు. ముహూర్త భేదమైనను, స్థల బేధమైనను ఇద్దరు కూతుళ్ళకు చేయవచ్చును. కూతురుని ఇచ్చినవారి ఇంటి నుండి తన కూమారునకు కన్యను తేకూడదు.బదులు వివాహం చేయకూడదు. మొదలు ఇచ్చిన పుత్రిక జీవించియుం డగా తిరిగి ఆతనికే ఇంకో పుత్రికను ఇవ్వకూడదు. జ్యేష్ట పుత్రపుత్రికాదులను విడిచి చిన్నవానికి చేయకూడదు. పుత్రుని వివాహం తర్వాత పుత్రిక వివాహం చేయకూడదు. పుత్రిక వివాహానంతరము పుత్రునకు కేశఖండనము, ఉపనయనము చేయకూడదు. ముందు కేశఖండనము చేసిన తర్వాత పుత్రిక వివాహం చేయవలెను. ఒక సంవత్సరం కన్నా ముందుగాని లేక ఒకే వేదికపై గాని 3 శుభ కార్యక్రమములు ఒకేసారి చేయకూడదు.

తండ్రి మొదలగువారు మరణించిన పిమ్మట వివాహమునకు తగిన కాలము :- తండ్రి చనిపోయిన యెడల ఒక సంవత్సరము, తల్లి మరణించిన ఆరు మాసములు, భార్య గతించిన మూడు మాసములు, సహోదరులుగాని, పుత్రులుగాని మృతి చెందిన ఒకటిన్నర మాసము, ఇతర జ్ఞాతులు మరణించిన ఒక మాసము విడిచిపెట్టి తరువాత వివాహము చేసుకోవలెను.ఈ విధముగా విడిచిపెట్టుటకు వీలుగాని పరిస్థితి ఏర్పడిన పండితులను కలిసి **వినాయకశాన్తి** చేసి, తిలయుక్త సువర్ణాన్ని దానము చేసి శుభకార్యము చేయవచ్చును. పెండ్లినాడు మొదలు నాలుగు రోజల లోపు తద్దినము కాని, అమావాస్య కాని వచ్చిన ఆకన్యకు దుఃఖము సంభవించును. ఒకవేళ భర్తకు హాని కలుగుట కాని లేక సంతాన హీనురాలగుటగానీ జరుగునని శాస్త్రవచనం.

వివాహమైన సంవత్సరమున వధువు అత్తవారింట, పుట్టినింట వుండు మాసముల వలన కలుగు దోష విషయము :- వివాహం అయిన సంవత్సరములో కొత్త కోడలు అత్తవారింట ఆషాఢ మాసమునందు ఉన్న యెడల అత్తకు కీడు, ఇట్లే క్షయమాసమందు ఉన్న యెడల తనకు జ్యేష్ఠమాసమందు బావకు, పుష్యమాసమునందు మామకు, అధికమాసము నందు భర్తకు హాని సంభవించును. చైత్రమాసమున పుట్టింట ఉన్నయెడల తండ్రికి కీడు కలుగును.

వివాహ విషయమై వైశ్యుల గోత్ర సందేహ నివృత్తి

శుభప్రదమైనవి

1. వరుని **2** వ గోత్రం వధువు **1** వ గోత్రం అయినప్పుడు **మరదలు** వరుస **వివాహమునకు పనికివచ్చును.**
2. వరుని **1** వ గోత్రం వధువు **2** వ గోత్రం అయినప్పుడు **కోడలు** వరుస **వివాహమునకు పనికివచ్చును.**
3. వరుని **3** వ గోత్రం వధువు **2** వ గోత్రం అయినప్పుడు **మేనత్త** వరుస **వివాహమునకు పనికివచ్చును.**
4. వరుని **1వ** గోత్రం వధువు **3వ** గోత్రం అయినప్పుడు **మనుమరాలు** వరుస **వివాహమునకు పనికివచ్చును**

అశుభప్రదమైనవి

1. వరుని **3** వ గోత్రం వధువు **1** వ గోత్రం అయినప్పుడు **తల్లి** వరుస **వివాహము** పనికిరాదు.
2. వరుని **1** వ గోత్రం వధువు **1** వ గోత్రం అయినప్పుడు **చెల్లెలు** వరుస **వివాహము పనికిరాదు.**
3. వరుని **2** వ గోత్రం వధువు **2** వ గోత్రం అయినప్పుడు **చెల్లెలు** వరుస **వివాహము పనికిరాదు.**
4. వరుని **2వ** గోత్రం వధువు **3వ** గోత్రం అయినప్పుడు **పుత్రిక** వరుస **వివాహము పనికిరాదు.**
5. వరుని **3వ** గోత్రం వధువు **3వ** గోత్రం అయినప్పుడు **చెల్లెలు** వరుస **వివాహము పనికిరాదు.**

శుభ కార్యక్రమములకు శుభసమయములు

వివాహము :- మాఘ, ఫాల్గుణ, వైశాఖ, జ్యేష్ఠ మాసములు శ్రేష్ఠం, మార్గశిర, కార్తీక మాసములు మధ్యమం, చైత్ర, ఆషాఢ, శ్రావణ, భాద్రపద, ఆశ్వీయుజ మాసములు అధమములు, శుక్ల పక్షములో విదియ,తదియ,పంచమి,సప్తమి, నవమి, దశమి,త్రయోదశి, చతుర్దశి, పౌర్ణమి తిథులు, బహుళ పక్షములో పాడ్యమి, విదియ, పంచమి, సప్తమి, నవమి, దశమి తిథులు ఆది, బుధ, గురు, శుక్ర, శనివారములు, అశ్విని,రోహిణి,మృగశిర,మఖ,ఉత్తర, హస్త,స్వాతి,అనూ, మూల,ఉ॥షాఢ, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములు, మేష, వృషభ, మిథున, కర్కాటక, సింహ,తుల,కన్య,ధను, మీన లగ్నములు మంచివి. సప్తమ (7)వ స్థానములో ఏగ్రహము లేకుండా ఉండవలెను. మీనరాశిలో సూర్యుడు ఉండగా చైత్రమాసం వచ్చిన ఆ మాసమునందు ముహూర్తం పెట్టరాదు. అష్టమశుద్ధి చూడవలయును. కుమార్తె వివాహానంతరం కుమారుని వివాహం చేయవలెను. కుమారునకు ముందు ఉపనయనం చేసి తర్వాత కుమార్తెకు వివాహం చేయవచ్చును. ఏకోదరులకు 6 నెలలు లోపున వివాహం చేయరాదు. కాని ఫాల్గుణ మాసమందు ఒకరికి, మీనేతర చైత్రమాసమందు ఒకరికి వివాహం చెయ్యవచ్చును. ఒకే ఇంటికి అన్నదమ్ములకు అక్కచెల్లెండ్రనిచ్చి వివాహం చేయరాదు. ఇద్దరు సోదరులకు ఒకే లగ్నములో ఒకే ఇంటిలో వివాహముగాని, ఉపనయనముగాని చేయరాదు. ఒకే లగ్నమందు కుమార్తెకు, కుమారునకు వివాహం చేయరాదు. ఒకే ఇంటియందు (ఒకే ఆవరణలో) మూడు వివాహములు చేయరాదు.

పునర్వివాహము :- భార్య పోయినవారు మరల వివాహము చేసు కొనదలచిన యెడల చనిపోయిన భార్యయొక్క సంతానం జీవించియున్న బేసి మాసం-బేసి సం॥రములయందు, సంతానము లేనియెడల సరిమాసము, సరి సంవత్సరములయందు వివాహం చేసుకొనవలెను.

నిశ్చయ తాంబూలములకు :- ఉభయ పక్షముల యందు విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, శుక్ల పక్షమున ఏకాదశి, త్రయోదశి, పౌర్ణమి తిథులయందు, అశ్వని, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, అనూ, శ్రవ, ధని, శతభిష నక్షత్రములయందు, ఆది, బుధ, గురు, శుక్ర, శనివారములయందు, లగ్నమునకు 5-9 స్థానముల యందు పాపగ్రహములు లేకుండగను నిశ్చయ తాంబూలములు తీసుకొనుటకు శుభప్రదము.

పెండ్లి కుమారుని, పెండ్లి కుమార్తెను చేయుటకు :- మంచి తిథులతో కలిసిన ఆది, బుధ, గురు, శనివారములు, పునర్వసు, పుష్య, అశ్వ, అనూ, హస్త, చిత్త, స్వాతి, శ్రవ, ధనిష్ఠ ఈ నక్షత్రములు మంచివి. మంగళవారం పెండ్లికుమారుని పెండ్లికూతురుని చేయరాదు. పసుపు కొమ్ములను కొట్టరాదు. సోమ, శుక్రవారములు మధ్యమము.

పెండ్లిపీట :- పెండ్లిపీట 6 అంగుళముల ఎత్తు, 8 అంగుళముల వెడల్పు, 37 అంగుళముల పొడవు ఉండునట్లు చేయించవలెను.

గర్భాధానము :- విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు, సోమ, బుధ, గురు, శుక్రవారములు, రోహిణి, మృగ, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూ, ఉ॥షాఢ, శ్రవ, ధని, శత, ఉ॥భాద్ర నక్షత్రములు, వృష, కర్కాటక, కన్య, తుల, ధను, మీనలగ్నములు, లగ్నశుద్ధి, అష్టమశుద్ధి యుండవలెను. పంచపర్వములు, వ్రత దినములు, శ్రాద్ధ దినములు, సంధ్యా సమయం పనికిరావు. గురు, చంద్ర, శుక్రబలములు ఉండవలయును. ఇరువురిలో ఏ ఒక్కరికి నైధనతార కాకూడదు. వివాహము అయిన 16 రోజుల లోపున ముహూర్తములు చూడనవసరములేదు.

సత్యన్నారాయణ వ్రతము చేసుకొన్న రోజున రాత్రి గర్భాధానము చెయరాదు.
గర్భాధానము అయిన తర్వాత మరుసటి రోజున సత్యన్నారాయణ వ్రతము చేసుకొనవచ్చును.

నిషేకము :- విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిథులు, సోమ, బుధ, గురు, శుక్రవారములు, అశ్వ, రోహిణి, ఉత్తర, హస్త, స్వాతి, అనూ, ఉ॥షాఢ, శ్రవ, శత, ఉ॥భాద్ర నక్షత్రములు, వృషభ, మిథున, కర్కా, కన్య, తుల,ధను, మీన, లగ్న ములు, లగ్నశుద్ధి తప్పనిసరి. సంధ్యా, పర్వ, వ్రత, శ్రాద్ధ దినములు, పగటి వేళలు పనికిరావు. వయోవతియైన స్త్రీ రజస్వల కాలస్యముగా నున్నచో భర్తతో కలుపుటను నిషేకమందురు.

వివాహానికి మృతాశౌచ శంక :- వివాహ విషయములో తండ్రి మరణించిన యెడల 1 సం॥రం, తల్లి మరణించిన 6 మాసములు, భార్య మరణించిన 3 మాసములు, పుత్రులుగాని, సోదరులుగాని మరణించిన ఒకటిన్నర మాసములు, ఇతర జ్ఞాతులు మరణించిన ఒక మాసం విడిచిపెట్టి వినాయక శాన్తి చేసి వివాహం చేసుకొనవచ్చును.

నవ వధూ ప్రవేశము :- వివాహము జరిగిన 6వ రోజున మొదలు 16 రోజులు లోపున గృహప్రవేశము చేయు వారు తిథి వారాది నక్షత్రములను పాటించక గృహప్రవేశము చెయ్యవచ్చును. ముహూర్తములు చూడనవసరములేదు. తరువాత అయినచో విషమ వర్ష, మాసాదులు చూసుకోవలయును.

విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, తిథులు, బుధ, గురు, శుక్రవారములు, అశ్వ, రోహిణి, మృగ, పుష్య, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, అనూ, శ్రవణం, మఖ, మూల, పున, జ్యేష్ఠ, ధని, రేవతి నక్షత్రములు, వృషభ, మిధు, కర్కా సింహ, వృశ్చిక, ధను, కుంభ, మీన లగ్నములు, ద్వాదశ శుద్ధి తప్పనిసరిగా చూడవలయును.

కొత్త పెండ్లికూతురు పెండ్లియైన మొదటి సం॥రములో అత్తవారింట జ్యేష్ఠ మాసములోయున్న బావగారికి, పుష్య, ఆషాఢ మాసములో మామగారికి, అధిక మాసములో అత్త వారింట యున్న భర్తకు, క్షయమాసములో తనకు కీడు సంభవించును.

నవ వధువు పుట్టింట ఉండదగనివి :-పెండ్లియైన మొదటి చైత్రమాసములో పుట్టింట యుండరాదు. ఉన్న తండ్రికి లేదా కుటుంబ యజమానికి హాని కలుగును.

గాజులు పెట్టుటకు :- 5 వ నెలలో గానీ 7 నెలలో గానీ (బేసి నెలలలో) పెట్టవలెను.

పుంసవన, సీమంతములు :- విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి, పౌర్ణమి తిథులు, బుధ, గురు, శుక్ర వారములు, రోహిణి, హస్త, చిత్త, స్వాతి, పుష్య, ఉత్తరాత్రయం, పునర్వసు, అనూ, శ్రవ, ధని, శత, రేవతి నక్షత్రములు, మేష, మిధున, తుల, ధను, కుంభ లగ్నములు శుభం. **పుంసవనమునకు** 3వ మాసం, **సీమంతమునకు** 4-6-8 మాసములు మంచివి.

పురిటి విషయములు

గర్భవతియైన స్త్రీని పురిటికి తీసుకొని వచ్చుటకు :- తిథి-వార- నక్షత్రములు మంచివి చూసి 7వ మాసమునందుగాని, 9వ మాసం రాగానే పుట్టింటికి తీసుకొని రావలెను.

మొదటి రెండు పురుళ్లు పుట్టింట్లోను, మూడవ పురుడు అత్తవారింటిలోను పోయవలెను.

బాలింతరాలికిపథ్యము :- విదియ, తదియ, పంచమి, సప్తమి, నవమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, పౌర్ణమి తిథులు, బుధ, గురు, శుక్రవారములు, పున, పుష్య, ధని, మృగ, హస్త, చిత్త, స్వాతి, రోహి, శ్రవ, శత, ఉత్త, ఉ॥షాఢ,ఉ॥భాద్ర, అనూ,రేవతి నక్షత్రములందు శుభం. దశమ స్థానమందు గ్రహములు లేకుండా ఉండవలయును.

బాలింతరాలికి స్నానమునకు :- పురుడు అయిన 11వ రోజుననే చేయించవలెను, ఒకవేళ అట్లు కుదరని ఎడల ఆది, సోమ, మంగళ, గురువారములు, హస్త, మృగ, అనూ, రోహి, రేవతి, అశ్వ, ఉత్తర, ఉ॥షాఢ, ఉ॥భాద్ర, స్వాతి నక్షత్రములు శుభం.

బాలింతరాలు నీళ్ళు తోడుటకు :- పునర్వసు, పుష్యమి, హస్త, మృగ, మూల, అనూ,శ్రవణ నక్షత్రములు, సోమ, బుధ, గురువారములు, విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులయందు, 21-23-25-27-29 రోజులలో బాలింతరాలచే జలపూజ చేయించి నూతిలో చాద వేయించి నీరు తోడించవలెను.

స్త్రీలు ఆభరణములు ధరించుటకు :- అశ్వ, ధని, రేవ, హస్త, చిత్త, స్వాతి, విశా, అనూ నక్షత్రములందు స్త్రీలు వెండి-బంగారు రత్నాభరణములు, నూతన వస్త్రములు ధరించిన మంచిది.

ధరించకూడని నక్షత్రములు :- రోహి, ఉత్తరాత్రయం, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, పునర్వసు, పుష్యమి, నక్షత్రముల యందు, మంగళ వారమునందు సౌభాగ్యవతియగు స్త్రీ నూతన వస్తు వస్త్రములు ధరించకూడదు.

స్త్రీలు కొత్తకాటుక వాడుటకు :- అశ్విని, చిత్త, స్వాతి, విశా, అనూ, ధని , రేవతి ఈ నక్షత్రములయందు, శుక్ర, శని, ఆదివారముల యందు స్త్రీలు కొత్తకాటుకను వాడుటకు శ్రేష్టము.

బిడ్డల విషయమై శుభాశుభములు

శిశువును ఉయ్యాలలో వేయుటకు :- శిశువును జననాదిగా 11వ రోజునగాని, 21వ రోజునగాని 29వ రోజునగాని, 1,3,5 నెలలలో,వర్జ్యం, దుర్ముహూర్తం లేకుండా ముహూర్త నిర్ణయముచేసి శిశువు యొక్క తల్లిగాని, పెద్దముత్తైదువుగాని శిశువు యొక్క శిరస్సు తూర్పు దిక్కుగా ఉండునట్లుగా చూచి బిడ్డను ఉయ్యాలలో పరుండబెట్టవలెను. విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు, సోమ, బుధ, గురు, శుక్రవారములు, అశ్వని, రోహిణి, మృగ, పున, పుష్య, హస్త ,చిత్త, అనూ, ఉత్తరాత్రయం, రేవతి నక్షత్రములు, వృష, మిధున, కర్కా, కన్య, తుల, ధను, మీన లగ్నములు శుభం, అష్టమశుద్ధి తప్పనిసరిగా చూడవలెను.

శిశువునకు మొలత్రాడ కట్టుటకు:-అశ్వ, రోహి, మృగ, పుష్య, ఉత్తర, హస్త, అనూ, మూల, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములు, మంగళవారం పురిటి శుద్ధి రోజున మంచిది. వెండి లేక బంగారు మొలత్రాడు 5వ మాసమందు కట్టవలెను. మొలత్రాడు నకు నల్లపూసలు, రాగికాణి, శిశువుయొక్క పురిటి సమయ మందు తీసిన బొడ్డుగాని కట్టిన గాలి దోషములు, దృష్టిదోషములు తొలగును.

బిడ్డను ఇల్లు కదుపుటకు :- విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి, పౌర్ణిమ తిథులు, అశ్వ, రోహి, పున, పుష్య, మృగ, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, అనూ, శ్రవ, ధనిష్ఠ, శత, రేవతి నక్షత్రములు, మేష, వృషభ, కర్కా, తుల, ధను, మీన లగ్నములు,సోమ, బుధ, గురు, శుక్రవారములు మంచివి. శిశువుపుట్టిన 3వ మాసములో ఇంటినుండి బయలుదేరి మొదట దేవాలయమునకు తీసుకొని వెళ్ళి ఆపైన మేనమామ ఇంటికి తీసుకొని వెళ్ళవలెను.

శిశువుతో అత్తవారింటికి వెళ్ళుటకు :- పైన తెలిపిన వారములు తిథులు, నక్షత్రములయందు, శిశువుకు,తల్లికి తారాబలం-ఆనందాదియోగం చూచుకొని, 3,5,7,9,11 బేసి నెలలయందు వెళ్ళవలెను. వారశూల లేకుండా చూడవలెను. బేసి నెలలలో శూన్య మాసము, మూఢమి వచ్చినను వెళ్ళవచ్చును.
సూర్య చంద్రుల దర్శనము :- శిశువు జన్మించిన 3వ నెలలో మంచి తిథి-వార-నక్షత్రములు చూసి సూర్య చంద్రులను చూపించవలెను.
నామకరణము :- నామకరణము అనగా బిడ్డకు పేరు పెట్టుట. ఈ కార్యమును పురిటిశుద్ధి అనంతరం బాలసారె రోజున 11-21-29 రోజులలో లేదా 1,3వ నెలలో చేయవలయును. బాలసారె రోజున నామకరణము. గ్రహశాంతులు మొ॥ జరిగించుట శుభం. విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి,త్రయోదశి తిథులయందును, అశ్వ, రోహి, పున, పుష్య, ఉత్తరాత్రయం, హస్త, స్వాతి, అనూ, శ్రవ,ధని, శతభిష నక్షత్రములు, వృషభ, మిథున, కర్కా, కన్య, తుల, ధను, మీనలగ్నములు, అష్టమశుద్ధి, పక్షచ్ఛిద్రముకాని దినములు చూడవలయును.
శిశువును భూమిపై కూర్చుండబెట్టుటకు :- అశ్వని, మృగ, పుష్య, జ్యేష్ట నక్షత్రములు మంచివి. కుంచెడు ధాన్యం రాశిగా పోసి దానిపైన నూతన వస్త్రము వేసి, 5వ నెలలో శిశువును దానిపై కూర్చుండబెట్టవలెను. పెద్దలచే ఆశీర్వాదము చేయించవలెను.
అన్నప్రాశన :- పురుషులకు సరిమాసం, స్త్రీలకు బేసిమాసం చూడవలయును. లగ్నశుద్ధి, దశమశుద్ధి చూడవలయును. మగపిల్లవానికి 6,8,10,12, సరి మాసములలో చెయ్యవలెను. ఆడపిల్లకు 7,9,11 బేసి మాసములలో చెయ్యవలెను. విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి త్రయోదశి తిథులు, సోమ, బుధ, గురు, శుక్రవారములు, అశ్వని, రోహిణి, మృగ, పున, పుష్య, ఉత్త, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, ఉ॥షాఢ, శ్రవ, ధని, శత, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములు; వృషభ, మిథున,కర్కా, కన్య, ధను, మీన లగ్నములు శుభం.
కేశఖండనము (పుట్టు వెంట్రుకలు) :- విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు,సోమ,బుధ, గురు,శుక్రవారములు; అశ్వని, మృగ, పున, పుష్య, హస్త, చిత్త, స్వాతి, శ్రవ, ధని,శత, రేవతి నక్షత్రములు; వృషభ, మిథున, కర్కా, కన్య, తుల, ధను, మీనలగ్నములు; ఉత్తరాయణమునందు, 1,3,5 సంవత్స రములలో చేయవలెను. అష్టమశుద్ధి చూసి **పురుషులకు సరిమాసం, స్త్రీలకు బేసిమాసం చూడవలయును.** పుణ్యక్షేత్రములలో కూడ జరిపించవచ్చును.
శిశువు యొక్క తల్లి 5 మాసములుదాటి గర్భవతియైన యెడల పుట్టు వెంట్రుకలు తీయించరాదు. 5 సం॥లు దాటిన (పిల్ల) పిల్లవానికి తల్లి గర్భవతి యైననూ కేశఖండన చేయవచ్చును.
చెవులు కుట్టుటకు :- విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు, సోమ, బుధ, గురు, శుక్రవారములు, అశ్వని, మృగ, పున, పుష్య, ఉత్తర, హస్త, చిత్త, అనూ, ఉ॥షాఢ, శ్రవ, ధని, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములు వృషభ, మిథు, కర్కాటక, కన్య, ధను, మీనలగ్నములు, 6,7,8 మాసములందు జరిగించవలెను. అష్టమశుద్ధి, గురుబలం ఉండవలెను.
కన్యలకు ముక్కు కుట్టుటకు :- అశ్వ, మృగ, పున, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, శ్రణ, ధని, శతభిష, రేవతి నక్షత్రములయందు, శుక్ల పక్షమునందు ముక్కు కుట్టవలెను.
అక్షరాభ్యాసం :- విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిథులు, సోమ, బుధ, గురు, శుక్ర వారములు, అశ్వని, పున, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, అనూ, శ్రవ, రేవతి, నక్షత్రములు, మేష, కర్కా, తుల, మకర లగ్నములు; అష్టమ శుద్ధి కావలెను. ఉత్తరాయణములోను, 5వ సం॥రమున జరిగించవలయును. గురు, శుక్ర మూఢములలో చేయకూడదు.
ఉపనయనము :- 2,3,5,7,10 కృష్ణపక్షమున 2,3 తిథులు; బుధగురు, శుక్రవారములు, అశ్వ, రోహి, మృగ, పున, పుష్య,ఉత్త,హస్త, అనూ స్వాతి, ఉ॥షాఢ, శ్రవ, ధని, శత, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములు, వృషభ, మిథున, కర్కాటక, కన్య, ధను, మీనలగ్నములు, అష్టమశుద్ధి చూడవలయును. అనధ్యయనం కూడదు. మీనచైత్రం దీనికి శుభప్రదము. గ్రహబలం, తల్లిదండ్రులకు తారాబలం చూడవలెను. కేంద్రమున పాపులుండకూడదు. ఉత్తరాయణమందు చెయ్యవలెను.
దత్తత స్వీకారము :- 2,3,5,7,10 శుద్ధ ఏకాదశి, త్రయోదశి తిథులు, రోహి, పున, పుష్య, ఉత్తర, ఉ॥షాఢ, ఉ॥భాద్ర, హస్త, స్వాతి, అనూ, శ్రవణం, ధనిష్ట, శత, రేవతి, నక్షత్రములు, బుధ, గురు, శుక్రవారములందు జరిగించ వచ్చును. లగ్నమందు శుభగ్రహములుండుట, శుభగ్రహదృష్టి మంచిది.

విద్యా విషయమై శుభ సమయములు

విద్యాభ్యాసము :- అశ్వని, మృగశిర, పున, పుష్య, ఆర్ద్ర, ఆశ్లే, హస్త, చిత్త, స్వాతి, మూల, శ్రవ, రేవతి నక్షత్రములు; మేష, కర్కా,తుల,మకర, మీన లగ్నములు; విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, తిథులు; ఆది, సోమ, బుధ, గురు, శుక్ర వారములు మంచివి. అష్టమ శుద్ధి, అనధ్యయనములు లేకుండా పగటి కాలమున చేయవలెను.

మంత్రోపదేశమునకు :- విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు; సోమ, బుధ, గురు, శుక్రవారములు; అశ్వ, రోహి, పున, పుష్య, ఉత్తర, మృగ, స్వాతి, అనూ, శ్రవణ, రేవతి నక్షత్రములు; వృషభ, మిధున, కర్కా, కన్య, తుల, ధను, మీనలగ్నములు మంచివి.

ధర్మశాస్త్ర పురాణములకు :- అశ్వని, మృగ, శ్రవణం, ధనిష్ఠ, శత, హస్త, చిత్త, స్వాతి,విశా,అనూ,పుష్య, రేవతి నక్షత్రములయందు ధర్మశాస్త్ర పురాణములు ప్రారం భించుటకు మంచిది.

వేదవిద్యారంభమునకు :- అశ్వని, ఆర్ద్ర, పున, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, అనూ, మూల, పూర్వాషాఢ, శ్రవణం, ఉత్తరాత్రయం, రోహిణి, రేవతి, నక్షత్రములు మంచివి. పాడ్యమి, చవితి, అష్టమి, నవమి, చతుర్దశి, పూర్ణిమ తిథులు పనికిరావు. సప్తమి, త్రయోదశి మధ్యమములు. తక్కిన తిథులు, ద్విస్వభావ రాశులు మంచివి. లగ్నమునకు ఎనిమిదింట ఏ గ్రహము యుండరాదు.

కంప్యూటర్, గణితారంభములకు :- శత, పూ॥భాద్ర, అనూరాధ, ఆరుద్ర, రోహి, హస్త, పుష్య, రేవతి; బుధ, గురువారములు చాలా మంచివి.

సంగీత,నృత్యములకు,లలితకళలకు:- సోమ,బుధ,గురు,శుక్రవారములు, ఉత్తర, ఉ॥షాఢ, ఉ॥భాద్ర, అనూ, పుష్య, జ్యేష్ఠ.శతభిషం,ఆరుద్ర,ధనిష్ఠ,రేవతి నక్షత్రములు శుభం.

వ్యాకరణవిద్యకు :- రోహిణి,మృగ,ఆరుద్ర,పున,పుష్య, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూ, అశ్వని నక్షత్రములయందు; సోమ, బుధ, గురు, శుక్రవారములయందు మంచిది.

శస్త్ర చికిత్సకు :- శుక్లపక్షమందు శస్త్రచికిత్స చేయుట మంచిది.పౌర్ణమి యందు పనికిరాదు. మంగళ, శనివారములు; చవితి, నవమి, శుద్ధ చతుర్దశి తిథులయందు; ఆరుద్ర, జ్యేష్ఠ, ఆశ్లేష, మూల, నక్షత్రములయందు మంచిది. అష్టమ శుద్ధిగల లగ్నమందు కుజుడు బలవంతుడై ఉండగా చికిత్స చేయించ వలెను. చంద్రుడు జన్మరాశియందున్నప్పుడు పాపగ్రహాక్రాంత యున్న ప్పుడు చంద్రస్థిత నక్షత్రమునకు పాపగ్రహాక్రాంత యున్నప్పుడు ప్రారంభించకూడదు.

వ్యాపార విషయమై శుభ సమయములు

వెండి, బంగారు దుకాణములకు :- విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిథులయందును; అశ్వ,రోహి, పున, పుష్య, హస్త, చిత్త, స్వాతి, ఉత్తరాత్రయం, అనూ, శ్రవ, ధని, రేవతి, నక్షత్రములు, సోమ, బుధ, గురు, శుక్రవారములు శుభదాయకమైనవి.

ఇనుము, స్టీలు వ్యాపారములకు :- బుధ, శనివారములు; విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిథులు; అశ్వ, రోహిణి, మృగ, పుష్య, అనూ, స్వాతి, ఉ॥భాద్ర నక్షత్రములు మంచివి.

ఫ్యాన్సీ షాపులు :- విదియ, తదియ పంచమి, సప్తమి, దశమి తిథులు; సోమ, బుధ, గురు, శుక్రవారములు; రోహి, మృగ, పుష్య, హస్త, చిత్త, శ్రవణ, ధనిష్ఠ నక్షత్రములు లాభదాయకమైనవి.

బట్టల షాపులు :- అశ్వ, రోహి, పున, ఉత్త, హస్త, చిత్ర, స్వాతి,అనూ, ఉ॥షాఢ, శ్రవ, ధని, శత, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములు; విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిథులు; సోమ, బుధ, గురు, శుక్రవారములు శుభం.

గాజు మరియు ఎలక్ట్రికల్ షాపులు :- రోహి, మృగ, పుష్య, హస్త, అనూ, శ్రవ, ధని, ఉ॥భాద్ర నక్షత్రములు, సోమ, మంగళవారములు; 2,3,5,7,10; పూర్ణిమ తిథులు మంచివి.

పేపరు, పుస్తకములు, స్టేషనరీ దుకాణములు :- సోమ, బుధ, గురు, శుక్రవారములు; 2,3,5,7,10 తిథులు; రోహి, మృగ, హస్త, స్వాతి, అనూ, ఉ॥షాఢ, శ్రవ, శత, పూ॥భాద్ర, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములు శుభం.

కిరణా దుకాణములు :- రోహి, మృగశిర, ఉత్తర హస్త, చిత్త, స్వాతి, అనూ, ఉ॥షాఢ, శ్రవ, ధని, శత, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములు; సోమ, బుధ, గురు, శుక్రవారములు మంచివి.

ఫర్నీచర్ షాపులకు :- సోమ, బుధ, గురు, శుక్రవారములు; 2,3,5,7,10 తిథులు; రోహి, మృగ, పుష్య, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూ, ఉ॥షాఢ, శ్రవ, శత, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములు యోగ్యమైనవి.

రైసు మిల్లులు ప్రారంభించుటకు :- సోమ, బుధ, గురు, శుక్రవార ములు; 2,3,5,7,10,11 తిథులు, అశ్వని,రోహిణి, మృగ, పున, పుష్య, ఉత్తరాత్రయ, చిత్త, స్వాతి, అనూ, శ్రవ, రేవతి నక్షత్రములు మంచివి. స్థిర లగ్నం, చతుర్ధ, అష్టమ శుద్ధి.

ఫిలిం డిస్ట్రిబ్యూషన్ వ్యాపారమునకు :- అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర స్వాతి, అనూరాధ, ఉ॥భాద్ర, రేవతి, నక్షత్రములు; సోమ,బుధ, గురు, శుక్రవారములయందు; 2,3,5,7,10,11,13,15 తిథులయందు చెయ్యవలెను. శుక్రుడు బలముగా యుండవలెను. సప్తమశుద్ధి కలిగియుండవలెను.

గృహసంబంధమైన శుభాశుభములు

బంగారు, వెండి పాత్రలయందు భుజించుటకు :- అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, ఉ.షా, ఉ.భా, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, శతభిషం, రేవతినక్షత్రములు; బుధ, గురు, శుక్ర వారములయందు అమృతయోగ ఘడియలలోను సువర్ణ, రజిత పాత్రలయందు భోజనము చేయుటకు మంచిది.

కొత్త వాహనములకు :- రోహిణి, పునర్వసు, పుష్యమి, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, జ్యేష్ఠ, శ్రవణం, రేవతి నక్షత్రముల యందు; సోమ, బుధ, గురు, శుక్ర వారముల యందు; వృషభ, మిథున, కర్కాటక, కన్య, తుల, ధనస్సు, మీన లగ్నముల యందు ఉపయోగించవలెను. అష్టమశుద్ధిగల లగ్నము అయి ఉండవలెను. పగటి భాగము నందు ముహూర్తము నిర్ణయించవలెను. రాత్రియందు కూడదు.

గ్యాస్ స్టౌ,ఫ్రిజ్, మిక్సీ, గ్రైండర్ మొ॥నవి వాడుటకు :- మంగళ, బుధ, గురు, శుక్రవారముల యందు; విదియ, తదియ, పంచమి, సప్తమి,దశమి,ఏకాదశి, త్రయోదశితిథులు;వర్జ్యం–దుర్ముహూర్తములులేకుండా కుజహోరలోవాడినయెడల చాలాకాలం వరకు రిపేర్లు రావు.

ఇండ్లస్థలములు కొనుటకు అమ్ముటకు :- 1,2,3,5,7,10,11 తిథులు మృగ, పున, ఆశ్రే, మఖ, పూర్వాత్రయం, విశా, అనూ, మూల, రేవతీ తారలు మంచివి. గురు, శుక్రవారములు కొనుటకు, బుధ, గురువారములు అమ్ముటకు మంచివి.

వ్యవసాయ సంబంధమైన శుభాశుభములు

ఏరువాకకు, దుక్కిదున్నుటకు :- అశ్వని, రోహి, మృగ, పునర్వసు, పుష్య, మఖ, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, మూల, ఉ॥షాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిష, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములందును; ఆది, మంగళ, గురువారము లందును; వృషభ, మిథున, కన్య, ధను, వృశ్చిక, మీన లగ్నములయందు వ్యవసాయం, హలకర్మకు మంచిది. మేషలగ్నమున పశునాశనము, కర్కాటకమున వర్షం వలన నాశనము, సింహమున విషజంతుభయం, తులయందు ప్రాణహాని, మకరమున సస్యనాశనం, కుంభమున చోరభీతి కల్గును.

విత్తనములు చల్లుటకు :- అశ్వ, హస్త, పుష్య, చిత్త, రేవతి, మృగ, అనూ, రోహి, ఉత్తరాత్రయం, స్వాతి, మూల, మఖ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం ఈ 17 నక్షత్రములలో విత్తనములు జల్లిన ఫలించును. ఇంకా వన్నెగల విత్తనములు ఆ రంగుగల గ్రహవారములందు అన్నివిధములైన విత్తనములు జల్లిన శుభం చేకూరును. బుధ, గురు, శుక్రవారములలో శుభము. పైన చెప్పిన ఏరువాక లగ్నములలో మంచిది. పంట బాగా పండును.

వరి ఆకు ఊడ్చుటకు :- అశ్వ, రోహి, మృగ, పుష్య, మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూ, మూల, ధని, రేవతి నక్షత్రములు; సోమ, బుధ, గురు, శుక్రవారములు; రిక్తతిథులు; చవితి, నవమి, చతుర్దశి తిథులు మొలకపైరు ఊడ్చుటకు శుభం.

క్రొత్తధాన్యం పొలము నుండి తెచ్చుటకు :- చిత్త, రేవతి, మృగ, అనూరాధ, పుష్య, హస్త ఈ 6 నక్షత్రములు; సోమ,గురు,శుక్రవారములుమంచివి.

ధాన్యం దంచుటకు :- మఖ, పుబ్బ, అనూ, జ్యేష్ఠ, మూల, రేవతి నక్షత్రములతో కూడిన సింహ లగ్నమునందు మంచిది

కొత్త ధాన్యాన్నమును భుజించుటకు :- అశ్వ, రోహి, మృగ, పున, పుష్య, మఖ, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూ, మూల, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, రేవతి నక్షత్రములు; విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులు; మేష, వృశ్చిక, మీన లగ్నములందు అష్టమ చంద్రుడు లేకుండా శని, గురువారములయందు మంచిది.

పశు, మత్స్య పరిశ్రమ సంబంధమైన శుభాశుభములు

పశువులను క్రొత్తగా తెచ్చుటకు :- భరణి, కృత్తిక, ఆరుద్ర, అనూ, మూల, మఖ,స్వాతి,పున,చిత్త,మృగశిర ఈ 10 నక్షత్రములు; మంగళ, శని ఆదివారములలో కొనుటకు మంచిది.

పశువులను కట్టుటకు, పశువులశాల వేయుటకు :- మృగశిర, పూ॥భాద్ర, మూల,అశ్వని, పుష్యమి, హస్త ఈ 6నక్షత్రములలో పశువులను నూతనముగా కట్టిన పశువృద్ధి అవును. విదియ, తదియ, పంచమి,సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులు; సోమ, బుధ, గురు, శుక్రవారములలో పశువులశాల వేయుట మంచిది.

రొయ్య విత్తనం (సీడ్) చేప పిల్లలు చెరువులలో వేయుటకు :- అశ్వని, భరణి, రోహిణి, మృగశిర, పునర్వసు, ఆశ్లేష, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, శ్రవణ, రేవతి నక్షత్రములు; 2,3,5,7,9,10,11,12,15 తిథులు మంచివి.

పొలములో చేపల చెరువులు త్రవ్వించుటకు :- రోహిణి, పుష్యమి, మఖ, హస్త, అనూరాధ, పూర్వాషాఢ, శతభిషం, ఉత్తరాత్రయం, రేవతి నక్షత్రములు, శుభ తిథులు, బుధ, గురు, శుక్ర వారములు, శుభ మాసములు మంచివి.

జననకాల నక్షత్రముల సూక్ష్మ ఫలములు

1. **అశ్విని నక్షత్రం :** అనుకూలవంతుడు, శౌర్యవంతుడు, అందగాడు,సమర్థుడు, క్రౌర్యము గలవాడు గొప్ప శరీరము గలవాడై యుండును.
2. **భరణీ నక్షత్రం :** విద్యావంతుడు, ఆరోగ్యవంతుడు, మనస్థైర్యము గలవాడు విషయ గ్రహణము గలవాడు, యదార్ధముగా భాషించు వాడును, ఖచ్చితమైన నిర్ణయము గైకొనువాడగును.
3. **కృత్తిక నక్షత్రం :** న్యాయశాస్త్ర మెరుంగువాడును, భోజన ప్రియుడు, అధికారము చలాయించువాడు అత్మాభిమానము గలవాడగును.
4. **రోహిణి నక్షత్రం :** మంచి రూపము గలవాడు, స్థిర అలోచన గలవాడు, అభిమానవంతుడు, సుఖ జీవనం గడుపువాడును, మంచి ప్రవర్తన గలవాడును, తేజోవంతుడు, సంభోగ ప్రియుడును స్త్రీ జన్మించిన సంతానము గలదియు సౌందర్యవంతురాలు కీర్తి ప్రతిష్టలు గలది పూర్ణాయువు గలదై యుండును.
5. **మృగశిర నక్షత్రం :** ధనార్జనలో పైచేయిగలవాడు, శత్రువులను జయించు వాడును, చురుకైన ప్రవర్తన గలవాడు,కోపాధికము గలవాడును, స్త్రీ పుట్టిన రూపవతి సంతోషము గలదియు మంచి మర్యాదలు గలదియు, ధర్మపు నడక గలదియు పుత్ర సంతానము గలదియగును.
6. **ఆర్ద్రా నక్షత్రం :** శూరవంతుడు, సాహస కార్యములు చేయువాడు, క్రయవిక్రయముల లో అరితేరినవాడు కృతఘ్నుడు క్రౌర స్వభావం గలవాడు చీకూచింత లేనివాడగును, స్త్రీ జన్మించిన సతతం కలహించుకొనునది దుష్కార్యములు చేయునదగును.
7. **పునర్వసు నక్షత్రం :** రూపలావణ్యయుక్తుడును పరస్త్రీ కార్యములు చేయువాడు, ఆలోచించి కార్యములు సాధించువాడు, కొద్దితో తృప్తిపడువాడు,స్త్రీ పుట్టిన శాంత స్వభావముగలది తమవారితో ప్రేమాధికముగలది,సహనముగలది,ధార్మిక కార్యములు చేయునదియగును.
8. **పుష్యమీ నక్షత్రం :** కామోద్రేకములు గలవాడు స్థిర బుద్ధి గలవాడు శుభ్రముగా ఉండువాడు, మంచి చదువు గలవాడును, స్త్రీ పుట్టిన రూపవతియై ధార్మిక ప్రవర్తనలో దేవబ్రాహ్మణులను తృప్తి పరుచునదియగును.
9. **ఆశ్లేష నక్షత్రం :** సుఖ సౌఖ్యములు అనుభవించువాడు.క్రూర స్వభావము గలవాడు వ్యసనములు గలవాడును స్త్రీ జన్మించినఅధికముగా మాట్లాడునదియు క్రూర స్వభావం గలది కలహమందాసక్తి గలది యగును.
10. **మఘ నక్షత్రం :** నలుగురిలో క్రూరుడనిపించుకొనును. బలిసిన చెక్కిళ్ళుగ లవాడు, కోపాధికము గలవాడు,వాదనలో దక్షుడు స్త్రీ పుట్టిన గౌరవ ప్రతిష్టలు కలదియు దేవతా గురుభక్తి గలదగును.
11. **పూర్వ ఫల్గుణి నక్షత్రం :** ధనికుడు, ధార్మిక స్వభావి, కార్యాకార్య విచారము గలవాడు నృత్య శాస్త్రాభిమాని. స్త్రీ పుట్టిన నలుగురితో పేరు గడించునది,సంతానం గలది, ధనవంతురాలు,శతృవులను జయించునది అగును.
12. **ఉత్తర ఫల్గుణి నక్షత్రం :** శత్రువులను జయించువాడును,సుఖసౌఖ్యాదులు అనుభవించువాడును,ధనవంతుడు స్త్రీ పుట్టిన ప్రేమగలదియు,యధార్థముగా మాట్లాడునది,ఇంటి పనులలో నేర్పరియైయుండును.
13. **హస్తా నక్షత్రం :** విద్యావంతుడు,ధనవంతుడు,పరులకు మేలు చేయువాడు, సౌఖ్యవంతుడు, ధైర్యసాహసం గలవాడు, స్త్రీ పుట్టిన శీల, గుణ, సౌందర్యవతి, గౌరవ ప్రతిష్టలు గలదై యుండును.
14. **చిత్తా నక్షత్రం :** వస్త్రధారణలో అభిలాషగలవాడును, ప్రయాణములతో సమాయాన్ని హెచ్చుగా వెచ్చించువాడు,ధనవంతుడు, భోగభాగ్యములను అనుభవించువాడు, స్త్రీ పుట్టిన రూపవతి,ఆభరణములుధరించునది,సౌఖ్యములను అనుభవించునదియగును.
15. **స్వాతి నక్షత్రం :** ధర్మప్రవర్తన గలవాడు,వ్యవహారములలో పైచేయు గలవాడు,విద్యావంతుడు, ధైర్య సాహసములు గలవాడు,స్త్రీ పుట్టిన కీర్తి ప్రతిష్టలు గడించునది,మంచినడవడిక గలదై యుండును.
16. **విశాఖ నక్షత్రం :** సూక్ష్మంగా విచారించువాడును, ఓర్వలేని తనం గలవాడు, ఇంద్రియ నిగ్రహం గలవాడును, దయాదాక్షిణ్యము గలవాడును, స్త్రీ పుట్టిన మనోహర శరీరము గలది, బంధువులయందు ప్రేమగలది, తీర్థయాత్రలయందు అభిలాష గలదై యుండును.
17. **అనూరాధ నక్షత్రం :** శూరత్వము గలవాడు, విదేశములలో యుండువాడు, రాజకీయ కార్యములందాసక్తి చూపువాడు, రూపవంతుడు, స్త్రీ పుట్టిన ఉపకారము చేయునది, తగిన స్నేహితులు గలది, సౌందర్యవంతురాలుగా వుండును.
18. **జ్యేష్టా నక్షత్రం :** పురుషుడు పుట్టిన ధనవంతుడు,శ్రమలనోర్చువాడు, అసత్యమందు జంకువాడు,స్త్రీ జన్మించిన అధికప్రేమగలదియు,కోపాధికం గలదై యుండును.

19. మూలా నక్షత్రం : ధనవంతుడు, ఆత్మాభిమానం గలవాడు, సౌఖ్యవంతుడు, ధర్మ శాస్త్ర ప్రవర్తన గలవాడు, బంధువుల నాదరించువాడు, స్త్రీ పుట్టిన విద్యా ధనం గలదియు, స్వల్ప సౌఖ్యము గలదై యుండును.

20. పూర్వాషాఢ నక్షత్రం : వినయ విధేయతలు గలవాడు, ప్రసన్నవదనుడు, త్యాగగుణము గలవాడు, అభిమానవంతుడు, స్త్రీ జన్మించిన ఆదరాభిమానము గలదియు, విశాలమైన నేత్రములు గలదై యుండును.

21. ఉత్తరాషాఢ నక్షత్రం : ధార్మికుడు, విశ్వాస యోగ్యుడు, సంతానము గలవాడు, సౌందర్యవంతుడు, మంచి భార్య గలవాడు, స్త్రీ పుట్టిన అనురాగ పూరిత మనస్సు గలదియు, భోగభాగ్యములను అనుభవించునదై యుండును.

22. శ్రవణా నక్షత్రం : పాండిత్యము గలవాడు,ఉదార స్వభావం గలవాడు,వాదనలో సమర్థుడు విజయం పొందువాడు.స్త్రీ జన్మించిన ధర్మ ప్రవర్తన గలదై యుండును. దానదర్మములు చేయునదై యుండును.

23. ధనిష్ఠా నక్షత్రం : దురలవాట్లు గలవాడు, క్రూర స్వభావం గలవాడు, అపవాదులు చేయువాడు స్త్రీ జన్మించిన ఇతిహాసములందు ఆసక్తి గలది, తోటి స్త్రీలు నాదరించునది ధర్మ ప్రవర్తన గలదై యుండును.

24. శతభిషా నక్షత్రం : కపటము గలవాడు, దుష్టుడు, సుందరాస్యుడు, భార్యయందు ప్రేమాధిక్యము గలవాడు, స్త్రీ పుట్టిన దేవతా గురుభక్తి గలదియు ఇంటి పనులలో నేర్పరియై యుండును.

25. పూర్వాభాద్ర నక్షత్రం : దురలవాట్లు గలవాడు, పరస్త్రీలయందాసక్తి గలవాడు, తరచుగా అవకతవకలు గలవాడు, స్త్రీ పుట్టిన ధనవంతురాలును,దైవభక్తి గలది, సత్సంతానము గలదియు, వినయ విధేయత ప్రవర్తన గలదై యుండును.

26. ఉత్తరాభాద్ర నక్షత్రం : స్త్రీసంతానంగలవాడు,ధార్మిక కార్యము చేయువాడు, శత్రువులను జయించువాడు, స్త్రీ పుట్టిన గౌరవ ప్రతిష్టలు గలది ఓర్పుగలదై యుండును.

27. రేవతి నక్షత్రం : ధనవంతుడు, నలుగురిలో పేరు సంపాదించువాడును, సౌందర్యవంతుడును, స్త్రీ పుట్టిన శారీరక పుష్టి గలదై, ఆచారవంతురాలై యుండును.

బాలారిష్ట దోషములు :– జనన కాల లగ్నమునకు చంద్రుడు ఎనమిదిన, కుజుడు ఏడున, రాహువు తొమ్మిదిన, శని లగ్నమున, గురుడు మూడున, సూర్యుడు ఐదున, శుక్రుడు ఆరున, బుధుడు నాల్గున, కేతువు రెండున ఉన్న యెడల బాలారిష్ట దోషము సంభవించును. శిశువు జన్మించిన లగ్నమునకు 1, 5, 6, 7, 8, 12 రాశుల యందు పాపగ్రహములు కూడియుండిన లేక పాపగ్రహములచే చూడబడినను క్షీణ చంద్రుడు 12వ రాశియందును లేదా 1, 8వ రాశులయందు పాపగ్రహములు ఉండిన బాలారిష్ట దోషములు కలుగును.

బాలారిష్ట దోష నివృత్తి : – జనన కాలానికి ఏ గ్రహమైతే బాలారిష్టము చెంది యున్నదో దాని సంవత్సర పరిమాణాన్ని రోజులలోకి మార్చుకొని జనన సమయాదిగా కలుపగా ఎన్ని రోజులు వచ్చునో అప్పటి వరకు ఆ దోషము ఉండును. కావున ఆ సమయములోపల దైవజ్ఞుని దగ్గరికి వెళ్ళి ఆ గ్రహ సంబంధ ధాన్యమును, వర్ణ వస్త్రమును, లోహమును దానమివ్వవలయును.

జన్మ సమయ తిథ్యాది దోష గండములు :– అమావాస్య, పాఢ్యమిలయొక్క దశమి, ఏకాదశమిలయొక్క పూర్ణిమ,పాడ్యమిల సంధి యందు **3ఘడియల** కాలము దోషము. దాని వలన శిశువునకు బాలారిష్టము. బహుళ చతుర్థశి తిథియందు శిశువు జన్మించిన యెడల ఆ తిథిప్రమాణమును ఆరు భాగములు చేయవలెను. ఆ భాగములో మొదటి భాగమున జన్మించిన శుభము, రెండున తండ్రికి, మూడున అన్నకు, నాల్గున మేనమామలకు, ఐదున వంశమంతటికి, ఆరవ భాగమున శిశువునకు హాని, ధనహాని కలుగును. కావున శాస్త్రోక్త విధిగా తప్పక శాంతిని చేయవలయును.

జ్యేష్ట నక్షత్రం విశేష వివరణ

ఈనక్షత్రమందు జననమైన ప్రబలమైన హోమశాన్త్యాదులు చేయవలయును. నక్షత్ర ఆద్యన్త ఘడియలను పదిభాగములు చేయగా 1వభాగం తల్లితల్లికి, 2వభాగం తల్లితండ్రికి, 3వభాగం మేనమామలకు, 4వభాగం తల్లికి, 5వభాగం శిశువునకు, 6వభాగం పశుసంపద(వ్యాపారము,ధనం)కు, 7వభాగం ఉభయ వంశముల వారికి, 8వభాగం వంశనాశనం, 9వభాగం శ్వశురునకు, 10వభాగం అందరికి హాని కల్గును. మంగళవారం తో కూడిన జ్యేష్టయందు జననమైన జ్యేష్ట సోదరునకు హాని.

మూల నక్షత్రం విశేష వివరణ

ఈనక్షత్రమందు జననమైన ప్రబలమైన హోమశాన్త్యాదులు చేయవలయును. నక్షత్ర ఆద్యన్త ఘడియలను 12భాగములు చేయగా 1వభాగం తండ్రికి, 2వభాగం తల్లికి, 3వభాగం సోదరులకు, 4వభాగం తోబుట్టువులకు, 5వభాగం మేనమామలకు, 6వభాగం మేనత్తకు, 7వభాగం పినతల్లి,పెద్దతల్లికి, 8వభాగం మామలకు, 9వభాగం శిశువునకు, 10వభాగం అందరికి హాని 11వభాగం ధనమునకు, 12వభాగం అభివృద్ధికి హాని కల్గును.

రజస్వల విషయములు

శుక్ల, కృష్ణపక్షములలో 1, 4, 6, 9, 12, 14, 15, 30 ఆది, మంగ, శనివారములు భర, కృత్తి, ఆర్ద్రా, పున, ఆశ్లే, మఖ, పుబ్బ, జ్యేష్ఠ, పూషా, పూ.భాలయందును. వర్జ్య దుర్ముహూర్తముల యందును, ప్రథమ రజస్వల అయిన శాస్త్రయుక్తముగా శాంతి చేసిన శుభములు కలుగును. కృత్తి 4, మఖ, ఆర్ద్ర 5, జ్యేష్ఠ, పున, ఆశ్లే, పుబ్బ, పూషా 1, 2 భరణి 2, మాసములు పతి సంయోగము పనికి రాదు. ప్రాతఃకాలమున సౌభాగ్యవతి పూర్వాహ్ణం తీర్థయాత్రలు చేయునది మధ్యాహ్నం ధనవతియు, సాయంకాలం జారిణయు, సంధ్యలయందు దుశ్చేష్టరాలు, పూర్వరాత్రియందు దీర్ఘాయువు గలది, అర్థరాత్రి యందు విధవయు, ఉషః కాలంయందు సౌభాగ్యహీనురాలగును. భర్త జన్మనక్షత్రమందైనను విధవయగును.

మేషము, సింహము, వృశ్చిక, మకర, కుంభ లగ్నములయందు గాక మిగిలిన లగ్నముల యందు రజస్వల అయిన శుభప్రదము. నీలి వస్త్రము, రక్త వస్త్రము, చిత్ర వస్త్రము, జీర్ణ వస్త్రము, వస్త్రము లేకుండుట గాక మిగిలిన వస్త్రముల యందు రజస్వల అయిన శుభప్రదము. ఇతరుల గృహముల యందు, ఇతర గ్రామముల యందు, మార్గమందుగాక స్వగృహమందే అయిన శుభప్రదము.

ప్రారంభ దిన నిర్ణయము : స్త్రీలు రజస్వల అయినప్పుడు, ప్రసవించినపుడు, మైల కలిగినపుడు రాత్రి ప్రమాణమును మూడు భాగములు చేసి అందు మొదటి రెండు భాగములలో అయిన పూర్వ దినము, చివరి మూడవ భాగమున అయిన మరుసటి దినముగా లెక్కించవలయును.

సర్వార్థ సాధనా చక్రము (సర్వ కార్యక్రమములకు శుభప్రదము)

ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
అశ్విని	శ్రవణం	అశ్విని	–	అశ్విని	అశ్విని	శ్రవణం
పుష్యమి	పుష్యమి	ఆశ్రేష	–	పుష్యమి	–	–
ఉత్తర	రోహిణి	–	రోహిణి	–	–	రోహిణి
హస్త	–	–	హస్త	రేవతి	రేవతి	–
మూల	మృగశిర	–	మృగశిర	పునర్వసు	పునర్వసు	–
ఉ॥షా॥	–	కృత్తిక	కృత్తిక	–	–	స్వాతి
ఉ॥భా॥	–	ఉ॥భా॥	అనూరాధ	అనూరాధ	అనూరాధ	–

పరామర్శకు :- ద్విపాద, త్రిపాద నక్షత్రములు; ధనిష్ఠా పంచకములు, ఆది, మంగళ, శుక్రవారములయందు పరామర్శ చేయరాదు. సంవత్సర మధ్యలో ఎప్పుడు చూచుటకు వెళ్ళినా బేసి మాసము (1,3,5,7,9,11) లలో చూడవలెను.

సకేశస్త్రీని పరామర్శ చేయుటకు :- వర్జ్య, దుర్ముహూర్తములు. పంచ పర్వములు, మంగళవారం శుక్రవారం వీటిని తప్పించి సకేశిగాఉన్న విధవా స్త్రీని,భోజనము చేసిన తర్వాత వెళ్ళి పరామర్శించవలెను.

సంగమము చేయకూడనవి :- పగటి భాగము సంధ్యా కాలము, పర్వదినములు, తండ్రి లేక తల్లి తద్దినము పెట్టినరోజున, జాతాశౌచము, మృతాశౌచదినములు; పురుడు, మైల, దుష్ట నక్షత్రముల యందు భార్యతో గర్భాదానము చేయరాదు.

ఏక నక్షత్ర జనన శాంతి వివరణ

శ్లో॥ ఏకస్మిన్నేవ నక్షత్రే భ్రాత్రోర్వా పిత్రృ పుత్రయోః । ప్రసూతిశ్చ తయోర్మృత్యుః భవేదేకస్య నిశ్చయః
శ్లో॥ భ్రాత్రోఃభ్రాతృభగిన్యో రిత్యర్థః । పిత్రోః నక్షత్రే పుత్రదుహిత్రోః యతిప్రసూతి రిత్యర్థః ॥

భావం :– తండ్రిజన్మనక్షత్రమందు గాని సోదరుడి లేదా సోదరీ జన్మనక్షత్రమందు గాని పితామహుని జన్మనక్షత్రమందు గాని మాతామహుని జన్మనక్షత్రమందు గాని శిశువు జననమైన యెడల ఎవరి నక్షత్రములో జననమైనాడో వారికి మృత్యుగండము. కావున వారు ఆ శిశువు ప్రతిబింబమును తైలములో చూడవలయును. మరియు గోయమళ జనన శాంతి చేసుకోవలయును. **(ఆధారం : జ్యోతిర్నిబంధం)**

మృత విషయమై దుష్ట తిథి- వార నక్షత్రములు

1-4-6-8-12-13-14-30 ఈ తిథుల యందును, ఆది, మంగళ, శుక్రవారముల యందు కృత్తిక, రోహిణి, మృగ, పున, మఘ, ఉప, చిత్త, విశా, ధని, శత, పూభా, ఉభా, రేవతి ఈ నక్షత్రముల యందు మృతి సంభవించిన గృహమునకు దోషము.

కేవలం తిథి వల్ల దోషం లేదు. తిథి, వారం వల్ల, స్వల్ప దోషము తిథి నక్షత్రం వల్ల అర్ధ దోషము, వారనక్షత్రము త్రిపాదదోషము. తిథి వార నక్షత్రముల వలన సంపూర్ణదోషము కలుగును.

నక్షత్రం	వర్జ్య సమయం	నక్షత్రం	వర్జ్య సమయం	నక్షత్రం	వర్జ్య సమయం
భరణి	6 నెలలు	మఖ	6 నెలలు	శతతార	6 నెలలు
కృత్తిక	4 నెలలు	చిత్త	3 నెలలు	పూ॥భా॥	6 నెలలు
రోహిణి	6 నెలలు	విశాఖ	4 నెలలు	ఉ॥భా॥	6 నెలలు
మృగశిర	3 నెలలు	ఉ॥షా॥	4 నెలలు	రేవతి	6 నెలలు
పునర్వసు	4 నెలలు	ధనిష్ఠ	6 నెలలు		

పక్ష శ్రాద్ధము వివరము

రవికన్యలో ప్రవేశించిగానే యముడు సకల జీవులను భూలోకంలోనికి పంపును. వారు తమ వంశస్థులుగాని, బంధుమిత్రులుగాని, ధర్మాచరణపరులుగాని తమకు శ్రాద్ధాదులాచరింతురేమోనను ఆశతో సంచరించిన కర్మ చేయబడిన సమస్త జీవులు ఉల్పాపాత భూకంపాది భీభత్సమృతులు అనాథలు శ్రాద్ధఫలం పొంది వారు ఆచరించిన వారికి సమస్త సుఖములు కలుగునట్లు ఆశీర్వదింతురు. మరియు సప్త గోత్రముల వారి 101 వంశీయులు కూడా తరింతురు. తండ్రి తిథియందు లేక తల్లి తిథియందు లేదా ద్వాదశీ అమావాస్యయందుగాని పక్షాశ్రాద్ధ, పక్షశ్రాద్ధము ఆచరించవలెను. కాని మాతాపిత్రాదుల తిథిని ఏ పరిస్థితులలో కూడా విడవకూడదు. పక్షములోనే తిథి సంభవించిన తిథి ఆచరించి మరుసటి దినమున పక్షము ఆచరించవలెను. సితృతిథి శ్రేష్టము, మాతృతిథి మధ్యమం మిగతా ప్రతినెల తిథియందు కూడా బ్రాహ్మణ భోజనం పెట్టవలెను గాని శుభకార్యములు చేయరాదు.

వాయసాది దోష విషయములు

ఇంటిలోనికి కాకిగాని, గ్రద్దగాని, ద్వారము గుండా వెళ్ళినచో ఒక మాసము, కుక్క చేత తరుమబడి ఇంటిలోనికి వచ్చిన ఇంటిలో ఉండువారికి అందరికి దోషము. ద్వారం గుండా వచ్చి వేరే ద్వారం గుండా వెళ్ళినచో ఆరు మాసములు గృహ మధ్యమందు దక్షిణ భాగం ఈశాన్య, ఆగ్నేయ, నైరుతియందు పుట్టలు గాని మొండి చేతులు గాని తేనె తెట్టలుగాని మొలచినను ఇంటిలోనికి ఉడుముగాని, పైడి కట్టె, పంతరాగం, పెద్దపిట్ట క్రూర పక్షులుగాని ప్రవేశించిన మృత్యు దోషము కలుగును. కావున అట్టి ఇంటిని ఆరు మాసములు విడిచిపెట్టి అనంతరము **ఉదకశాంతి, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము చేసినచో అట్టి దోషము పరిహారమై శుభములు కలుగును.**

కాకి గాని, గ్రద్దగాని, గుడ్లగూబగాని పైడికట్టె, పంతరాగం, పెద్ద పిట్ట మొదలగు క్రూర పక్షులు తాకినా, కాక మైధునం చూచినా, మోదుగ కట్టెలతో **"యత ఇన్ద్రభయామహే"** అను మంత్రమనుచు (1008) గాని (108) గాని చెరుహోమం చేయవలయును. మరియు(101) మందికి (11) మందికిగానీ బ్రాహ్మణులకు భోజనము పెట్టిన కీడు తొలగును. తేనె పట్టులు, గుడ్లగూబ పుట్టలు, ఉప్పలి హస్తములు గృహానికి ఈశాన్య, మధ్య, ఆగ్నేయ, వాయువ్య దిశలయందు గృహావరణములో ఎక్కడ వచ్చినను ప్రాణహాని కలుగును. దోష నివృత్తి కోసం మూడు మాసములు గృహమును విడిచిపెట్టి శాస్త్రోక్తముగా శాంతి నిర్వహించవలెను.

ఆగ్నేయ దిశమున గుడ్లగూబ వాలినచో శిశు నాశనము, వాయువ్యమున వాలిన కళత్రనాశనము, ఈశాన్యమున వాలిన శరీర నాశనము, మొదటి జామున ఇంటిమీదకు ఎక్కిన కష్టము, రెండవ జామున నష్టము, మూడవ జామున దుఃఖము, నాల్గవ జామున, శుభము.

మృత సమయము నందు ఆశౌచ సమయ నిర్ణయ చక్రము

మృతిచెందిన వారు (బాంధవ్యము)	పు. ఆశౌచ సమ.	స్త్రీల.ఆశౌచ సమ.
1. తల్లి	10 రోజులు	3 రోజులు
2. తండ్రి	10 రోజులు	3 రోజులు
3. తండ్రి యొక్క తండ్రి (తాత)	10 రోజులు	$1\frac{1}{2}$ రోజు
4. తండ్రి యొక్క తల్లి (నానమ్మ)	10 రోజులు	$1\frac{1}{2}$ రోజు
5. చిన్నాన, పెద్దనాన్న (పితృవ్యులు)	10 రోజులు	స్నానం
6. పితృవ్యుల భార్యలు	10 రోజులు	స్నానం
7. తండ్రి యొక్క మేనత్త	$1\frac{1}{2}$ రోజు	స్నానం
8. తండ్రి యొక్క మేనత్త కుమారులు	$1\frac{1}{2}$ రోజు	స్నానం
9. తండ్రి యొక్క పిన తల్లులు, పెద్ద తల్లులు (నానమ్మ తోబుట్టులు)	$1\frac{1}{2}$ రోజు	–
10. నానమ్మ తోబుట్టువుల కుమారులు	$1\frac{1}{2}$ రోజు	–
11. తండ్రి యొక్క మేనమామ	$1\frac{1}{2}$ రోజు	–
12. తండ్రి యొక్క మేనమామ కుమారులు	$1\frac{1}{2}$ రోజు	–
13. తల్లి యొక్క తండ్రి తోబుట్టువులు (తల్లి మేనత్త)	$1\frac{1}{2}$ రోజు	–
14. తల్లి యొక్క మేనత్త కుమారులు	$1\frac{1}{2}$ రోజు	–
15. తల్లి యొక్క మేనమామ	$1\frac{1}{2}$ రోజు	–
16. తల్లి యొక్క మేనమామ కుమారులు	$1\frac{1}{2}$ రోజు	–
17. తల్లి యొక్క తోబుట్టువులు (పిన్నమ్మలు, పెద్దమ్మలు)	$1\frac{1}{2}$ రోజు	$1\frac{1}{2}$ రోజు
18. తల్లి యొక్క తోబుట్టువుల కుమారులు	$1\frac{1}{2}$ రోజు	స్నానం
19. తండ్రి యొక్క తోబుట్టువులు (మేనత్తలు)	$1\frac{1}{2}$ రోజు	స్నానం
20. మేనత్త	$1\frac{1}{2}$ రోజు	స్నానం
21. మేనత్త కుమారులు	$1\frac{1}{2}$ రోజు	–
22. మేనమామ	$1\frac{1}{2}$ రోజు	$1\frac{1}{2}$ రోజు
23. మేనమామ కుమారులు	$1\frac{1}{2}$ రోజు	$1\frac{1}{2}$ రోజు
24. సవితి మేనమామ	$1\frac{1}{2}$ రోజు	1 రోజు
25. అనుపనీత మేనమామ	$1\frac{1}{2}$ రోజు	$1\frac{1}{2}$ రోజు
26. సొంత మేనమామ బార్య	$1\frac{1}{2}$ రోజు	$1\frac{1}{2}$ రోజు
27. ఉపనీత మేనల్లుడు	3 రోజులు	–
28. సాపత్ని మేనల్లుడు	3 రోజులు	–
29. అనుపనీత మేనల్లుడు	$1\frac{1}{2}$ రోజు	–
30. మేనకోడలు	స్నానం	–
31. తల్లి యొక్క తండ్రి (మాతమహుడు)	3 రోజులు	3 రోజులు
32. తల్లి యొక్క తల్లి (మాతామహీ)	3 రోజులు	3 రోజులు
33. అనుపనీత దౌహిత్రుడు	$1\frac{1}{2}$ రోజు	$1\frac{1}{2}$ రోజు
34. ఉపనీత దౌహిత్రుడు	3 రోజులు	3 రోజులు
35. దౌహిత్రి	స్నానం	స్నానం
36. పిల్లనిచ్చిన అత్తమామలు (శ్వశురం)	$1\frac{1}{2}$ రోజు	–

మృతిచెందిన వారు (బాంధవ్యము)	పురుషులకు ఆశౌచ సమయం	స్త్రీలకు ఆశౌచ సమయం
37. స్వంత అల్లుడు	1 రోజు	1 రోజు
38. ఉపనీత భార్య సోదరుడు	1 రోజు	–
39. భార్య మృతి అనంతరం శ్యాలక మృతి జరిగిన	స్నానం	–
40. అనుపనీత భార్య సోదరుడు	స్నానం	–
41. భార్య యొక్క సోదరి	స్నానం	–
42. తమ్ముని బిడ్డ (వివాహిత)	స్నానం	–
43. నామకరణాత్పూర్వం మగ శిశువు మృతి	తండ్రి 3 రోజులు సపిండులకు స్నానం	తల్లికి 3 రోజులు
44. నామకరణాత్పూర్వం ఆడ శిశువు మృతి	తండ్రికి 1 రోజు సపిండులకు స్నానం	తల్లికి 1 రోజు
45. అనుపనీత సోదరుడు	3 రోజులు	పెళ్లయిన అక్కా చెల్లెలకు స్నానం
46. మూడు సంవత్సరముల నుండి యుక్తవయస్కురాలైన అవివాహిత మృతి	తండ్రికి 3 రో. సపిండులకు 1రోజు	తల్లికి 3 రోజులు
47. కన్యాదాన వాగ్దానానంతరం అవివాహిత మృతి	తండ్రికి 3 రో॥లు కాబోయే భర్తకు3 రో.	తల్లికి 3 రోజులు
48. వివాహిత కన్య పితృగృహమందు మృతము చెందినచో	తండ్రికి 3రో. సోదరులకు 3రో. సపిండులకు స్నానం	తల్లికి 3 రోజులు
49. వివాహిత కన్య భర్తృ గృహమందు మృతము చెందినచో	తండ్రికి $1\frac{1}{2}$ రో. సోదరులకు$1\frac{1}{2}$ రో.	తల్లికి $1\frac{1}{2}$ రో. సోదరీమణులకు 1 రో.
50. దత్తత పుత్రుడు	జనకపిత 3 రో॥	జనకమాత 3రో.
51. జనక పితమృతి	3 రోజులు	3 రోజులు
52. జనకమాత మృతి	3 రోజులు	3 రోజులు
53. పెండ్లికాని చిన్నమ్మల, పెద్దమ్మల మృతి	$1\frac{1}{2}$ రోజు	1 రోజు
54. పెళ్లయిన సొంత అక్కాచెల్లెల్లు	$1\frac{1}{2}$ రోజు	$1\frac{1}{2}$ రోజు
55. సొంత అక్కాచెల్లెళ్ల భర్త (బావ)	$1\frac{1}{2}$ రోజు	–
56. ఉపనీత సోదరుడు	10 రోజులు	3 రోజులు
57. సహాధ్యాయి	1 రోజు	స్నానం
58. మిత్రుడు	1 రోజు	స్నానం
59. రాజు (పరిపాలకుడు)	నక్షత్ర దర్శనం	స్నానం
60. ఇంటి పురోహితుడు	1 రోజు	స్నానం
61. శిష్యుడు	1 రోజు	స్నానం
62. గురువు	$1\frac{1}{2}$ రోజు	స్నానం

63. పెంపుడు జంతువుదాని దేహం గృహమందు ఉన్నంత వరకు ఆశౌచం

ధర్మసిన్ధు, నిర్ణయసిన్ధు ప్రకారం ఈ వివరములు ఇవ్వడం జరిగినది.

మహాలయ పిండ ప్రదాన వివరణ చక్రం

ధర్మ పిండాః			ధర్మ పిండాః		ధర్మ పిండాః	
	31. స్వామినః			32. గురుః	33. రిక్థిన్	
28. శ్వశుర	30. శ్యాలక	29. శ్వశ్రూ			23. పితృభగినీ	
			24. మాతృభగినీ	26. భావుక	22. భాగినేయక	20. భగినీ
				25. జామాతా	21. దౌహిత్రః	19. దుహితా
10. మాతుః ప్రపితామహ		13. మాతుః ప్రపితామహి	3. ప్రపితామహ	17. పితృవ్య		6. ప్రపితామహి
9. మాతుః పితామహ			2. పితామహ	16. భ్రాతృ		5. పితామహి
	18. మాతుల	12. మాతుః పితామహీ	1. పితృ	15. సుత	27. స్నుషా	4. మాతృ
8. మాతామహ		11. మాతామహి			7. సాపత్నీ మాతృః	
			14. ఆత్మ పత్నీ			

గురు గ్రహ సంచారమును అనుసరించి పుష్కరములేర్పడు నదులు

1.	మేష గురుడు	గంగానది	7.	తులా గురుడు	కావేరి నది
2.	వృషభ గురుడు	నర్మదా నది	8.	వృశ్చిక గురుడు	భీమ నది
3.	మిథున గురుడు	సరస్వతి నది	9.	ధను గురుడు	బ్రహ్మపుత్ర నది
4.	కర్కాటక గురుడు	యమున నది	10.	మకర గురుడు	తుంగభద్ర నది
5.	సింహ గురుడు	గోదావరి నది	11.	కుంభ గురుడు	సింధూ నది
6.	కన్యా గురుడు	కృష్ణా నది	12.	మీన గురుడు	ప్రణీతా నది

పుష్కరకాలంలో పన్నెండు (12) రోజులు చేయవలసిన దానములు

1వ రోజు భూ ధాన్య రజిత అన్నదానములు	**7వ రోజు** గృహ, శయ్యా దానములు
2వ రోజు గో మణి లవణ వస్త్రదానములు	**8వ రోజు** పుష్ప, పీఠ దానములు
3వ రోజు గో గుడ శాక, ఫల దానములు	**9వ రోజు** సాలగ్రామ, కన్యాదానములు
4వ రోజు తైల క్షీర ఘృత దానములు	**10వ రోజు** పుష్ప,ముక్త, సువర్ణదానములు
5వ రోజు ధాన్య వృషభ దానములు	**11వ రోజు** పుస్తక, తాంబూలదానములు
6వ రోజు చందన ఔషధ దానములు	**12వ రోజు** షోడశ దానములు

బల్లిపడుట వలన కలుగు ఫలితములు

తలమీద లక్ష్మీకరము.
నడి నెత్తిమీద రోగము.
కుడినెత్తిలో సోదరునకు భయము.
నెత్తి వెనుక తమ్మునకు భయము.
బ్రహ్మరంధ్రమునకు ముందు మేనమామకు చేటు.
బ్రహ్మరంధ్రమునందు మృత్యు భయము.
ముఖమునందు ధనలాభము
ముంగురములమీద హాని
కేశాంతమందు వ్యసనము,మరణము
జుట్టు మీద కష్టము
జడమీద పతికి మృత్యువు
ముచ్చిలిగుంటలో భారము మోయుట
పాదమందు కళ్యాణము
గంధస్థలమందు (పురుషులకు) బంధువులు వత్తురు
(స్త్రీలకు అశుభం, చెవి దగ్గర, చెంప మీద స్త్రీలకు శుభం)
తల ముసుగుల మీద స్త్రీలకు మిక్కిలి కీడు,వైధవ్య సూచన
చెవి మీద – దుర్వార్త వినుట
కనుబొమ్మల మీద – ధనలాభము
కను బొమ్మల మధ్య – కలహ సూచకము
కుడికన్ను పరాజయము
ఎడమకన్ను అవమానము
ముక్కు మీద కార్యహాని
ముక్కు కొనయందు పరాజయము
ముక్కు ప్రక్కన మిత్రలాభము
మీసం మీద అధిక లాభము
పై పెదవియందు భూలాభము
క్రింది పెదవియందు అన్న లాభము
నాలుకయందు విద్యాలాభము
గడ్డం మీద అపమృత్యువు
దంతముల మీద భూమి నష్టము
గడ్డం వెంట్రుకల మీద కారాగృహ ప్రాప్తి
వెనుక మెడయందు మరణభయం
ముందు తట్టు కంఠమందు బుద్ధి నాశనము
గొంతు యముకమీద ఉభయ సంకటములు
రొమ్మున జయము

గుండెమీద అధైర్యము
పై కడుపున పుత్రలాభము
బొడ్డున భయము
కడుపు ప్రక్కన ఆరోగ్యము
భుజములయందు సహాయము తీసుకొనుట
రెక్కల యందు – యత్నకార్యభంగము
అరచేతియందు – ద్రవ్యలాభము
మోచేతియందు – సహాయ నాశనము
మణిబంధమున – గర్వభంగము
గోళ్ళయందు – జంతు భయము
చంకయందు – ప్రేత భయము
వెన్నున శత్రు భయము
వెన్నెముకయందు పిశాచ భయము
నడుము వెనుక – వస్త్ర లాభం
పిరుదున – శయ్యా లాభము
తొడ వెనుక – విషభయము
తొడమీద – సుఖము (స్త్రీకి – వ్యభిచారము)
తొడ మొదట – బరువు తగ్గుట
శిష్నమందు – సంతానము
శిష్నాగ్రహమున – దాంపత్య భంగము
శిష్న రోమములయందు – దేశ భ్రమణము
వృషణములయందు– చోరత్వము
గుదముయందు – ఆయుద భయం
మోకాలియందు – వాహన లాభము
మోకాలి సంధియందు – వాహన భ్రష్టత్వము
మోకిల క్రింద – వాతరోగము,వైద్య మూలక ధన వ్యయము
పిక్కలయందు – కార్యానుకూలము
మోకాలి క్రింద ఎముక మీద – వ్యాపార లాభము
పాదము ఎముక మీద – కార్యహాని
పాద సంధియందు – రోగము
పాదముల వెనుక – కారాగృహ ప్రవేశము
వ్రేళ్ళయందు – రోగము
అరికాళ్ళయందు – రాజ్య లాభము కలుగును.

శరీరం అదురుట వలన కలుగు ఫలితములు

కుడిప్రక్క – మేలు, ఎడమప్రక్క–మధ్యఫలము, నడినెత్తిన–మృష్టాన్నము, నొసలు–మేలు, కుడిచెంప–రాజభయం, ఎడమచేయి–ఉద్యోగం, స్త్రీలకు కుడికన్ను – కీడు, ఎడమకన్ను – శుభము, పురుషులకు ఎడమకన్న – కీడు, కుడికన్ను – మేలు, రెండు కన్నులు అదిరిన–మేలు, ముక్కు–రోగము, పై పెదవి–కలహము, క్రింది పెదవి–భోజన సౌఖ్యము, గడ్డము–లాభము, కుడి చెక్కిలి–ధనము, ఎడమ చెక్కిలి–దొంగల భయము, కుడి భుజము–సంభోగము, ఎడమ భుజము–కీడు, రొమ్ము–ధనము, చేతులు–వాహన లాభము, అరచేయి–సంతానము, కుడి తొడ–రాజభయం, మోకాళ్ళు–జాడ్యము, మీగాళ్ళు–ధనలాభము, అరికాళ్ళు–సౌఖ్యము, పిక్కలు–ఆభరణ ప్రాప్తి.

ప్రయాణ సంబంధ విషయములు

అన్ని దిక్కులకు ఉత్తమ తిధులు : శుక్లపక్ష మందు-బహుళపక్షమందు విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి మరియు శుక్లపక్ష త్రయోదశి, మంచివి. **మంచి నక్షత్రములు :** అశ్వ, మృగ, పున, పుష్య, హస్త, అనూ, మూల, శ్రవ, ధని, రేవతి. **మధ్యమ నక్షత్రములు :** రోహిణి, ఉత్తర, ఉ॥షాఢ, ఉ॥భాద్ర, శతభిషం. మిగిలిన నక్షత్రములు ప్రయాణమునకు దోషం.

ప్రయాణ విషయమై తిధి, నక్షత్ర, వారశూలలు - కూడనవి

1. తూర్పునకు : 1,9 తిధులు; శని, సోమవారములు; జ్యేష్ఠ, ధనిష్ఠ నక్షత్రములు; తుల, కుంభలగ్నములు పనికిరావు.

2. ఆగ్నేయమునకు : 3,11 తిధులు; గురు, శనివారములు కూడదు. మకర లగ్నం పనికిరాదు.

3. దక్షిణమునకు : 5, 13 తిధులు; గురువారం; శ్రవణం, అశ్వని నక్షత్రములు; మీన, వృశ్చిక లగ్నములు మంచివికావు.

4. నైఋతికి : 4,12 తిధులు; సోమ, శుక్రవారములు; కర్కాటకలగ్నముకూడదు.

5. పడమరకు : 6,14 తిధులు; ఆది, శుక్రవారములు; పుష్యమి, రోహిణి నక్షత్రములు; ధనస్సు, సింహలగ్నములు మంచివికావు.

6. వాయవ్యమునకు : 7,15 తిధులు; ఆది, మంగళవారములు; మేష లగ్నము పనికిరావు.

7. ఉత్తరం : 2,10 తిధులు; మంగళ, బుధవారములు; హస్త, పుబ్బ నక్షత్రములు, వృషభ, కన్యాలగ్నములు మంచివికావు.

8. ఈశాన్యం : 8,30 తిధులు, బుధవారం, మిధునలగ్నము పనికిరావు.

నవమీ ఆదివారం, ఏకాదశీ సోమవారం, పంచమీ మంగళవారం, తదియా బుధవారం, షష్ఠీ గురువారం, అష్టమీ శుక్రవారం, ద్వాదశీ శనివారం ఇవి దగ్ధయోగ ములు గాన ఆ రోజులలో ప్రయాణము చేయరాదు. కష్టనష్టములు, చిక్కులు కలుగును.

ప్రయాణమునకు చుక్కెదురు దోషము

చుక్కెదురు పోకూడదని శాస్త్రవచనం. శుక్ర నక్షత్రాన్నే చుక్క అని వాడుకలో పిలుస్తుంటారు. ఈ శుక్రనక్షత్రం కొన్ని మాసములు తూర్పు దిక్కునందు, మరికొన్ని మాసములు పశ్చిమదిశయందు నుండగలదు. పంచాంగమును బట్టి చుక్కగల దిక్కు తెలుసుకొని చుక్క తూర్పున యున్న ప్పుడు తూర్పు ఈశాన్య-ఉత్తర-వాయువ్య దిక్కులకు, పశ్చిమదిశయందు న్నప్పుడు పడమర-నైఋతి-దక్షిణ-ఆగ్నేయ దిక్కులకు ప్రయాణమై పోకూడదు. (గమ్యస్థానమున్న దిశయే ప్రధానం) ముఖ్యంగా చుక్కెదురు దోషం గర్భిణీ స్త్రీలకు, బాలింతరాళ్ళకు, శిశువులకు, సంవత్సరంలోపల తల్లి శిశువులకు, యాత్రికులకు (తీర్థయాత్ర చేయువారు) వర్తించగలదు. దైనందిన జీవితంలో చేయవలసిన ప్రయాణములకు ఈ దోషం వర్తించదు. మరియు ఒకే గ్రామమునందు చుక్కెదురు దోషముండదు. వివాహం నిమి త్తంగా వెళ్ళువారికి, యోగులకు, జ్ఞానులకు, రోగార్తులకు ఆకలి కల్గి అన్నా ర్తులై వెళ్ళువారికి, యాచకులకు, దేశోపద్రవములు సంభవించినప్పుడు, రాజభయపీడితులకు, శత్రుపరాజితులై ప్రాణభీతితో వెళ్ళువారికి, ఈ అభిముఖ శుక్రదోషం ఉండదు, మరియు భరద్వాజ, అత్రి, అంగీరస, కాశ్యప, భృగు వశిష్ఠ, గర్గ, గౌతములను ఋషి గోత్రములు గలవారికి చుక్కెదురు దోషం లేదు. వివాహమైన పిమ్మట 16 దినములు లోపల భర్తతో సహా భర్త గృహమును ప్రవేశించుటకు ప్రయాణమగు నూతన వధువునకు, పితృగృహమందే రజస్వలయైన కన్యకు ఈ చుక్కెదురు దోషం లేదని కొన్ని గ్రంథములు దెల్పుచున్నవి.

అష్టసిద్ధాంత సార శుభాశుభ నిత్యకాల ఫలములు

గం॥ని॥	గం॥ని॥	ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
6-00	6-24	కార్యసిద్ధి	కార్యవిఘ్నం	ధనలాభం	నష్టం	కార్యసిద్ధి	కార్యజయం	భయం
6-24	6-48	లాభం	కార్యసిద్ధి	సుఖం	కార్యనష్టం	క్షేమలాభం	శత్రుభయం	భయం
6-48	7-12	భయం	క్షేమలాభం	భయనష్టం	కార్యసిద్ధి	శత్రువృద్ధి	ధనలాభం	కలహం
7-12	7-36	నష్టం	ధనలాభం	విషబాధ	కార్యలాభం	సుఖం	మిత్రత్వం	ధనలాభం
7-36	8-00	బంధనం	భూలాభం	శుభం	ఆపద	శుభం	కలహం	కార్యసిద్ధి
8-00	8-24	దుఃఖము	దుఃఖము	మిత్రలాభం	భయం	కార్యహాని	కార్యసిద్ధి	వాహనలాభం
8-24	8-48	అభీష్టసిద్ధి	జయం	కార్యసిద్ధి	శుభాశుభం	సుఖం	హానిభయం	కార్యసిద్ధి
8-48	9-12	లాభం	జయం	సర్వబాధ	ఉపద్రవం	జయం	ధైర్యం	అభీష్టసిద్ధి
9-12	9-36	ధనప్రాప్తి	అభీష్టసిద్ధి	శస్త్రపీడ	క్లేశం	వివాదం	కనకలాభం	కార్యహాని
9-36	10-00	క్షేమం	సుఖం	శత్రుబాధ	భయం	కార్యజయం	అర్ధలాభం	ప్రాణహాని
10-00	10-24	కార్యసిద్ధి	అభీష్టసిద్ధి	శుభం	కార్యసిద్ధి	శుభం	సుఖసౌఖ్యం	శుభం
10-24	10-48	సుఖం	కార్యలాభం	కార్యనష్టం	కార్యసిద్ధి	క్షేమలాభం	గౌరవం	నష్టం
10-48	11-12	జయం	శత్రుపీడ	శుభాశుభం	ధనలాభం	జయం	వినోదం	ఉపద్రవం
11-12	11-36	కార్యసిద్ధి	రోగపీడ	జంతుభయం	కార్యసిద్ధి	రోగనాశనం	అభీష్టసిద్ధి	కార్యజయం
11-36	12-00	దుఃఖము	శత్రుజయం	అగ్నిభయం	లాభం	కార్యహాని	బంధనం	శుభం
12-00	12-24	అభీష్టసిద్ధి	అభీష్టసిద్ధి	రోగనష్టం	సౌఖ్యలాభం	హాని	సుఖం	ధనలాభం
12-24	12-48	కార్యనష్టం	ధనలాభం	సర్వశుభం	సంతోషం	హాని	సుఖం	ధనలాభం
12-48	1-12	కార్యసిద్ధి	జయం	కార్యసిద్ధి	క్షేమం	జయం	కార్యశుభం	భయం
1-12	1-36	ఇష్టసిద్ధి	ఆరోగ్యం	కార్యహాని	శాంతి	బంధనం	రోగబాధ	కార్యసిద్ధి
1-36	2-00	ఫలనాశనం	కార్యసిద్ధి	సిద్ధి	ఆపద	శుభాశుభం	దుఃఖము	జయం
2-00	2-24	ద్రవ్యనష్టం	సుఖము	కార్యభంగం	కార్యసిద్ధి	కలహం	కార్యజయం	విద్యాప్రాప్తి
2-24	2-48	కలహం	కార్యనాశం	కార్యహాని	సౌఖ్యశుభం	కార్యజయం	శుభం	వ్యయం
2-48	3-12	సన్మానం	కార్యసిద్ధి	దుఃఖము	సౌఖ్యం	జయం	అనారోగ్యం	రోగం
3-12	3-36	శత్రువృద్ధి	కార్యజయం	కార్యసిద్ధి	విజయం	కార్యభంగం	దుఃఖం	జయం
3-36	4-00	కలహం	శుభంసిద్ధి	ధనక్షయం	అభీష్టసిద్ధి	కార్యనాశనం	బంధనం	భయం
4-00	4-24	రోగం	జయం	శుభం	శుభం	క్షేమలాభం	శత్రుభయం	శత్రుభయం
4-24	4-48	అభీష్టసిద్ధి	కార్యనష్టం	క్షేమం	క్షేమం	శుభం	జయం	శత్రుజయం
4-28	5-12	జయం	ఉద్యోగలాభం	సిద్ధిక్లేశం	సిద్ధిక్లేశం	వివాదం	జయం	శాంతి
5-12	5-36	ప్రయాణనష్టం	శుభం	శుభం	శుభం	మనోభీతి	దుఃఖము	సుఖం
5-36	6-00	ధనలాభం	రోగపీడ	శుభం	వాహనబాధ	జయం	కార్యసిద్ధి	సన్మానం

నోట్ :- పైన తెలిపిన ఆయా వారములందు సూర్యోదయమునుండి ప్రతి 24 నిమిషములలో తమకు నచ్చినటువంటి కాలములో మధ్యకాలమును నిత్యావసరమైన పనులకు వినియోగించుకొనవచ్చును. ప్రయాణములకు కూడా వర్జ్యములు, తార చూచివాడుకోవలెను. **ముఖ్యగమనిక :-** పై పట్టిక సూర్యోదయము 6 గంటలకు అని వ్రాయబడినది. పంచాంగరీత్యా సూర్యోదయం కలిపి చూడవలెను. అదేవిధంగా, రాత్రి కాలములో సూర్యాస్తమయ మాదిగా కలుపుకొని వాడుకొనవలెను.

అపశకున శాంతి

ఏ పనినిగాని చేయబూనినపుడు అపశకునమైన యెడల ఆ కార్యమును విడిచి పాదప్రక్షాళన చేసుకొని భగవంతుని ధ్యానించి మరల ప్రయత్నించిన ఆ కార్యము నిర్విఘ్నముగ నెరవేరును.

ప్రయాణమునకు
ఆనందాది యోగ వివరణ

ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని	యోగం	ఫలం
అశ్వి	మృగ	ఆశ్లే	హస్త	అనూ	ఉషా	శత	ఆనంద	**ద్రవ్యలాభం**
భర	ఆర్ద్రా	మఖ	చిత్త	జ్యేష్ట	అభి	పూభా	కాలదండ	**కార్యవిఘ్నం**
కృత్తి	పున	పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	ఉభా	ధూమ్రాక్ష	**ధనహాని**
రోహి	పుష్య	ఉత్త	విశా	పూషా	ధని	రేవ	ప్రజాపతి	**కార్యసిద్ధి**
మృగ	ఆశ్లే	హస్త	అనూ	ఉషా	శత	అశ్వి	సౌమ్యక	**కార్యసిద్ధి**
ఆర్ద్రా	మఖ	చిత్త	జ్యేష్ట	అభి	పూభా	భర	ధ్వాంక్ష	**కార్యవిఘ్నం**
పున	పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	ఉభా	కృత్తి	ధ్వజ	**రాజ్యలాభం**
పుష్య	ఉత్త	విశా	పూషా	ధని	రేవ	రోహి	శ్రీవత్స	**లక్ష్మీలాభం**
ఆశ్లే	హస్త	అనూ	ఉషా	శత	అశ్వి	మృగ	వజ్ర	**కలహం**
మఖ	చిత్త	జ్యేష్ట	అభి	పూభా	భర	ఆర్ద్రా	ముద్గర	**మరణం**
పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	ఉభా	కృత్తి	పున	ఛత్ర	**రాజ్యలాభం**
ఉత్త	విశా	పూషా	ధని	రేవ	రోహి	పుష్య	మిత్ర	**కార్యసిద్ధి**
హస్త	అనూ	ఉషా	శత	అశ్వి	మృగ	ఆశ్లే	మానవ	**స్త్రీలాభం**
చిత్త	జ్యేష్ట	అభి	పూభా	భర	ఆర్ద్రా	మఖ	పద్మకః	**ఐశ్వర్యం**
స్వాతి	మూల	శ్రవ	ఉభా	కృత్తి	పున	పుబ్బ	అంబ	**భోజనలాభం**
విశా	పూషా	ధని	రేవ	రోహి	పుష్య	ఉత్త	ఉత్పాత	**ద్రవ్యనాశః**
అనూ	ఉషా	శత	అశ్వి	మృగ	ఆశ్లే	హస్త	మృత్యు	**ప్రాణహాని**
జ్యేష్ట	అభి	పూభా	భర	ఆర్ద్రా	మఖ	చిత్త	కాలః	**కార్యహాని**
మూల	శ్రవ	ఉభా	కృత్తి	పున	పుబ్బ	స్వాతి	సిద్ధి	**కార్యసిద్ధి**
పూషా	ధని	రేవ	రోహి	పుష్య	ఉత్త	విశా	శుభం	**శుభకార్యసిద్ధి**
ఉషా	శత	అశ్వి	మృగ	ఆశ్లే	హస్త	అనూ	అమృతం	**స్త్రీ సంతోషం**
అభి	పూభా	భర	ఆర్ద్రా	మఖ	చిత్త	జ్యేష్ట	ముసలం	**భోజనహాని**
శ్రవ	ఉభా	కృత్తి	పున	పుబ్బ	స్వాతి	మూల	గదా	**అశుభం**
ధని	రేవ	రోహి	పుష్య	ఉప	విశా	పూషా	మాతంగ	**స్వర్ణలాభం**
శత	అశ్వి	మృగ	ఆశ్లే	హస్త	అనూ	ఉషా	రాక్షస	**క్లేశం**
పూభా	భర	ఆర్ద్రా	మఖ	చిత్త	జ్యేష్ట	అభి	చర	**దుర్వార్త శ్రవణం**
ఉభా	కృత్తి	పున	పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	స్థితి	**కార్యసిద్ధి**
రేవ	రోహి	పుష్య	ఉత్త	విశా	పూషా	ధని	వర్ధమాన	**శయ్యాలాభం**

వారశూలలు :- శని, సోమ తూర్పు, గురు దక్షిణం, ఆది, శుక్ర పశ్చిమం మంగళ, బుధ ఉత్తరం వారశూలలు ఐనందున ఆ దిక్కున ప్రయాణం పనికిరాదు.

ప్రయాణమునకు పనికి వచ్చునవి :- మంగళవారం తూర్పు, సోమ, శనివారములు దక్షిణం, బుధ,గురువారంపశ్చిమం,ఆది,శుక్రవారములుఉత్తరదిక్కునకుప్రయాణంచేయుట శుభప్రదము.

సు స్వప్నములు (కలలు)

ఫలవృక్షములు, రథములు, గుఱ్ఱములు, ఏనుగులు, మేడ, పర్వత ములు, వీటిని ఎక్కుట, రాజు, రాజలాంఛనములు, బంగారం, ఎద్దు, ఆవు, పండ్లు, పూలు, గోక్షీరము, గోఘృతము, కన్యక, వేశ్య, రత్నములు, ముత్యాలు, శంఖము, దేవతా విగ్రహములు, చందనము, పుణ్యస్థలం, పాలు, పెరుగు, నెయ్యి, తేనె, భక్ష్యములు తినుట, పీతాంబరములు, ఆభరణములు ధరిం చుట, జయము పొందుట, దేవతాదర్శనం, సువాసినిలు, విమానయానము, ఉన్నతపదవి నందుట, సన్మాన సత్కారములు, పల్లకి, ఆకాశయానము, గాలిలో తేలిపోవుట, సూర్యచంద్రులు, సాధుపురుషులు, గురువులు, స్త్రీ సంగమము, తల్లి, చెల్లి, భార్య, వదిన, అత్త, సంగీత సాధనములు, నాట్యము, కల్లు, అగ్ని (మంటలు), నక్షత్రములు, ప్రవహించునదులు, ఉద్యాన వన ములు, స్వప్నమందు కనుపించుట శుభప్రదము.

దు స్వప్నములు

సముద్రమున పడుట, బురదలో కూరుకుపోవుట, ప్రవాహమున కొట్టుకు పోవుట, వాహనం నుండి పడుట, చెరసాలలోనుండుట, ఏడ్చుట, అరచుట, మృతివార్త వినుట, క్షౌరం చేయించుకొనుట, ముండ్ల పొదలో చిక్కుట, పర్వతం నుండి జారుట, తన గొంతుకు ఉరి తగిలినట్టు, తనను ఇతరులు కొట్టినట్లు, తన చేతిలోని ఫలవస్తువులను ఇతరులు లాక్కొనుట, సర్పం, దున్నపోతు, గాడిద, కాకి, పిల్లి, నక్క, ఆముదము, తిలభాండము, నువ్వులు, నల్లని ద్రవ్యములు, ఊక, బూడిద, బొగ్గులు, ఎముకలు, ఆయుధాలు, యముడు, యమదూతలు, భూత, ప్రేతపిశాచాలు, క్షుద్రవ్యక్తులు, మంత్రగాళ్ళు, వైద్యుడు, రక్షకభటులు, సంకెళ్ళు, ఇతర ఇనుప గొలుసులు, మంత్రసాని, బిచ్చగత్తె, చాకలిస్త్రీ, రోగగ్రస్తులు. రైలుబండి ఓడ, పడవ, అరణ్యము, క్రూరజంతువులు, వేట, శవములు, స్మశానం, సన్యాసి, రక్తం, పొగ, మలినవస్త్రములు ధరించినట్లు, ఆకాశం నుండి క్రింద పడుచున్నట్లు, దున్న, గాడిదలను ఎక్కినట్లు, తనకు శిక్షపడినట్లు, విధవా స్త్రీ, పసిపిల్లలు, చీకటిగుహలు, శత్రువు, కోతి మొ॥నవి దుష్టస్వప్నములు చెడును సూచించును, అశుభ ప్రదము.

ఔషధ సేవా శుభకాలము

ఆది, మంగళ, గురు, శుక్రవారములందు గల అశ్వని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, మూల, శ్రవణం, ధనిష్ట, శతభిషం, రేవతీ నక్షత్రములందు రోగికి తారాబలము గల నక్షత్రం గల దినమందు శుభగ్రహ హోరాకాలంలో ఔషధసేవనము ప్రారంభించుట శుభప్రదము.

క్షౌరమునకు శుభాశుభములు

క్షౌరము చేసుకొనుటకు 2,3,5,7,10,13 తిథులు సోమ, బుధ, గురువారములు అశ్వని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, జ్యేష్ట, శ్రవణం, ధనిష్ట, శతభిషం, రేవతీ నక్షత్రములు. భోజనాత్పూర్వము ప్రాతఃకాలము శుభప్రదము.

తూర్పులేక ఉత్తరముఖముగా కూర్చుని క్షౌరము చేయించుకొనవలెను. ముందు కుడివైపు ప్రారంభించవలెను. పుణ్యక్షేత్రము లందు వివాహ యజ్ఞాదిదీక్షా కాలములందు, రాజాజ్ఞ లందు, మృతసూతక, ప్రాయశ్చిత్తాది కార్యములందు, నిషిద్ధ తిథివారాదుల యందు కూడా దోషము లేదు.

తలంటు, నూతన మంచము నేత, క్షౌరము, నూతన వస్త్రధారణలకు ఫలములు

వారములు	తలంటు	మంచం నేత	వస్త్రధారణ	క్షౌరకర్మ
ఆదివారము	సంతానం	ధనలాభం	చిరుగుట	నెల రోజులు ఆయుక్షీణం
సోమవారము	శాంతి	సౌఖ్యం	చింతన	7 నెలలు ఆయుర్వృద్ధి
మంగళవారము	అల్పాయువు	దుఃఖం	శుభహాని	8 నెలలు ఆయుక్షీణం
బుధవారము	ధనలాభం	పీడ	ధనప్రాప్తి	5 నెలలు ఆయుర్వృద్ధి
గురువారము	ధననష్టం	సౌఖ్యం	జ్ఞానవృద్ధి	10 నెలలు ఆయుర్వృద్ధి
శుక్రవారము	సౌఖ్యహాని	రాజ్యలాభం	మిత్రప్రాప్తి	11 నెలలు ఆయుర్వృద్ధి
శనివారము	సర్వలాభం	నాశనం	మాలిన్యత	7 నెలలు ఆయుక్షీణం

వాస్తు వివరణ

